చైనా రిపబ్లిక్ దశమ వార్షికోత్సవ సంచికతో సహా 8 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరు నెం. 193

VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

చూడండి!
'రాజుగా బ్రతికిన రాముడు
క్షామముడయ్యాడని సిగ్గా?'
[illegible]
రాజశ్రీవారి "శభాష్ రాముడు"

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • 1 అక్టోబరు 1959 • గురువారం [సంచిక 173

మూలవ్యాధులకు, సమస్త చర్మవ్యాధులకు
[illegible] అయిన
[illegible] మెంటుసకు
మెసర్సు గుప్తా ఏజెన్సీస్, విజయవాడ
వారిని హోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమించినాము
[illegible]
కె. యస్. యం. అండ్ కో., భీమవరం

DEPT. OF INFORMATION [illegible]
GOVT OF ANDHRA PRADESH HYDERABAD
NEWS-PAPER RECORDS
FILE COPY

అవరోధాలను అధిగమించి సోషలిస్టు రాజ్యంగా చైనాపురోగతి

చైనా ప్రజారిపబ్లిక్ దశమ వార్షికోత్సవ సందర్భంలో పెకింగ్‌లో లీ షావ్ చీ ప్రసంగం

ఉత్సవాల్లో పాల్గొనేందుకు 54 దేశాల నుండి అతిధుల ఆగమనం

పెకింగ్, సెప్టెంబరు 29

"ఆధునికమైన పారిశ్రామిక, వ్యవసాయ వ్యవస్థలతో సంస్కృతి శాస్త్రవిజ్ఞానాలతో విలసిల్లే సోషలిస్టు దేశంగా చైనాను నిర్మించటం మన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని అతి కాలంలో శీఘ్రంగా సాధించనున్నాము. ఇదివరకు అవరోధాలన్నిటినీ మన తప్పకుండా అధిగమించగలం" అని చైనా రిపబ్లిక్ అధ్యక్షులు లీ షావ్ చీ చైనా రిపబ్లిక్ దశమ వార్షికోత్సవ సందర్భంలో నేడు జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ దశాబ్దంలో సాగిన ప్రచండ [illegible] చైనా ప్రజాప్రభుత్వం [illegible] గురించి [illegible] దేశాల [illegible] కమ్యూనిస్టు పార్టీ [illegible]

పెకింగ్ [illegible] లీ షావ్ చీ తన ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు:

"చైనా [illegible] నిర్వహించి [illegible] చైనా [illegible]

ఈ మహా ప్రస్థానంలో మన దేశం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని, పార్టీ అధ్యక్షుడు మావో సేటుంగ్ నాయకత్వాన్ని చైనా అనుసరిస్తుంది.

తన మిత్రులు ఇచ్చిన చేయూతను [illegible] చైనా ఎన్నడూ మర్చిపోదు. మా స్నేహితులకు మేము ఎన్నటికీ ఆభారులంగా [illegible]" అని లీ షావ్ చీ అన్నారు.

లీ షావ్ చీ ముందు వివిధ దేశాల నుండి వచ్చిన కమ్యూనిస్టు నాయకులు [illegible] చైనా కమ్యూనిస్టు పార్టీ సాధించిన విజయాలను [illegible] ప్రసంగించారు.

పెకింగ్‌లో కృశ్చేవ్

విమానాశ్రయంలో మావో ప్రభృతుల స్వాగతం

పెకింగ్, సెప్టెంబరు 30

ఇదివరకు కొన్నాళ్ళుగా అమెరికాలో పర్యటన జరిపి మాస్కో తిరిగి వచ్చిన సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ చైనా ప్రజారిపబ్లిక్ దశమ వార్షికోత్సవాల్లో పాల్గొనేందుకు ఈనాడు విమానంలో మాస్కో నుండి పెకింగ్ విచ్చేశారు.

పెకింగ్ విమానాశ్రయం వద్ద ఆయనకు చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత మావో సేటుంగ్, చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు లీ షావ్ చీ, చైనా ప్రధాని చౌ ఎన్ లై తదితర నాయకులు స్వాగతం యిచ్చారు.

స్వాగతం యివ్వటానికి విమానాశ్రయానికి వచ్చినవారిలో చైనా జాతీయ ఉత్సవాల్లో పాల్గొనేందుకు అంతకు ముందే వచ్చిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ [illegible] సుస్లోవ్, తదితర సోవియట్ ప్రతినిధి వర్గ సభ్యులు కూడా వున్నారు.

శ్రీ కృశ్చేవ్‌తో పాటు అదే విమానంలో సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో కూడా వచ్చారు.

ప్రపంచ శాంతి స్థాపనకు అనుకూల పరిస్థితులు

పెకింగ్‌లో కృశ్చేవ్ ప్రసంగం

పెకింగ్, సెప్టెంబరు 30

'వివిధదేశాల మధ్య స్నేహం నెలకొనేందుకు అనుకూలమైన పరిస్థితులను కల్పించడం మన ధర్మం. ఇందుకోసం ఏ మాత్రమూ ప్రయత్నంలో లోపం వుండకూడదు' అని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు పెకింగులో మాట్లాడుతూ అన్నారు.

చైనా రిపబ్లిక్ దశవార్షికోత్సవాల్లో పాల్గొనడానికి కృశ్చేవ్ నేడిక్కడికి వచ్చారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు:

'ప్రపంచశాంతి సుస్థిరంగా [illegible] పరిస్థితులు [illegible]

ప్రపంచంలో శాంతియుత సహజీవనానికి, వివిధ ప్రజల మధ్య సహకారభావ వృద్ధికి [illegible] ఇతర [illegible]

నా అమెరికా పర్యటన, అక్కడ నేను జరిపిన సంభాషణలు చాలా ఉపయోగకరంగా వున్నాయి. [illegible] అంతర్జాతీయ ఉద్రిక్తత [illegible]'

బ్రిటన్‌లో లేబర్ పార్టీ గెలుపు సూచన

లండన్, సెప్టెంబరు 30

బ్రిటన్ జనరల్ ఎన్నికల్లో లేబర్ పార్టీ గెలుపొందుతున్నట్లు రాజకీయవర్గాలలోనే కాక [illegible] వర్గాలలో కూడా విశ్వసిస్తున్నది.

కన్సర్వేటివ్ పార్టీ పత్రిక 'లండన్ టైమ్స్' సిటీ ఎడిటర్ గత సోమవారం పత్రికలో ఇలా వ్రాశారు: "పార్లమెంటు రద్దయిన [illegible] కన్సర్వేటివ్ పార్టీ గెల్వదేమోనని భయం [illegible] రాజధానిలో [illegible]

కన్సర్వేటివ్ పార్టీ అధికారానికి రాకుండా [illegible] అని కొన్ని పత్రికలు కూడా చెవరి [illegible] ప్రారంభించాయి.

'గార్డియన్' అనే పత్రికలో ఆర్థిక వ్యవహారాల సంపాదకుడు ఇలా వ్రాశారు:

"ఒక్క ఎన్నికలలో కన్సర్వేటివ్ పార్టీవారే గెలుస్తారనే నమ్మకం [illegible] కన్సర్వేటివ్ పార్టీవారు గెల్వకపోతే [illegible] సంపాదించుకోవచ్చు"

జూన్సర్ కుంభకోణం

కన్సర్వేటివ్ పార్టీ అధికారంలో [illegible] కంపెనీలకు 40 [illegible]

బెర్లిన్ సమస్య

సంప్రదింపులకు [illegible] పెంచిదికావని కృశ్చేవ్

లండన్, సెప్టెంబరు 29

బెర్లిన్ [illegible] సంప్రదింపులకు [illegible] సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ప్రకటించినట్లు [illegible]



భారత చైనాల మిత్రత్వం వర్థిల్లాలి



మైకేల్ మాక్, అధ్యక్షుడు లీ-షావ్ చీ తో అజయఘోష్

భారత - పాక్ సరిహద్దు సమస్య

కరాచీ, సెప్టెంబరు 29

భారత - పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు వివాదాలను గురించి చర్చించుటకు నిమిత్తం పాకిస్తాన్ [illegible] మంత్రి కె. ఎమ్. షేక్, భారత హోం మంత్రి శ్రీ పంత్ [illegible] సమావేశం [illegible] తెలియవచ్చింది.

అమెరికా విదేశాంగ మంత్రితో దేశాయ్ భేటీ

వాషింగ్టన్, సెప్టెంబరు 29

భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు అమెరికా విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టర్‌ను, ఉప విదేశాంగ మంత్రి డగ్లస్ డిల్లన్‌ను కలుసుకొని [illegible] సంప్రదించారు. [illegible] శ్రీ దేశాయ్ నిరాకరించారు.

దక్షిణాహార మండలం విభజన సమస్య

కేంద్రం వైఖరిపై శ్రీ సంజీవరెడ్డి వ్యాఖ్య

మద్రాసు, సెప్టెంబరు 30

దక్షిణ ఆహార మండలాన్ని మద్రాసు, ఆంధ్రలుగా కేంద్రం విడదీయటం [illegible] ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు. [illegible]

దక్షిణ ప్రాంతీయ [illegible] శ్రీ సంజీవరెడ్డి [illegible] అన్నారు.

దేశంలోని మిగిలిన ప్రాంతాలలో [illegible] శ్రీ సంజీవరెడ్డి [illegible] ధరలు తగ్గిపోయాయని అన్నారు.

కాంగ్రెసు నుండి శాసన సభ్యుని రాజీనామా

రాయపూర్, సెప్టెంబరు 30

మధ్యప్రదేశ్ శాసన సభ్యుడూ బిలాస్‌పూర్ జిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడూ అయిన డాక్టర్ [illegible] కాంగ్రెసు సభ్యత్వానికి [illegible] రాజీనామా [illegible] తన రాజీనామా లేఖలో వివరించారు.

కేంద్రానికి [illegible] నిర్మాణ సమస్యలను [illegible] తీసుకున్నారు.

నాగార్జున ప్రాజెక్టు ధనాన్ని కేటాయించడంలో కేంద్రం అలక్ష్యం: నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి నిరసన

హైదరాబాద్, సెప్టెంబరు 30

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సాలీనా కావలసిన ధనాన్ని కేటాయించ నిరాకరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అవసరమైన మొత్తాన్ని సక్రమంగా కేటాయించాలని కోరుతూ నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి ఒక తీర్మానం చేసింది.

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం దేవరకొండలో ఈ నెల 26 నుండి 28 తేదీవరకు జరిగింది. [illegible] సమితి చర్చించింది.

జిల్లా కాంగ్రెసు నాయకత్వాన [illegible] దేవరకొండ, సూర్యాపేట, హుజూర్‌నగర్ తాలూకాలలో జరిగిన [illegible] చర్చించారు. [illegible]

పంచాయితీ బోర్డు ఎన్నికల సందర్భంలో జరిగిన [illegible]

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు [illegible] కేటాయించ నిరాకరిస్తున్న కేంద్ర ప్రభుత్వ [illegible] కేటాయించాలని [illegible]

[illegible] విముఖత బలాలుదేరింది.

రాజమండ్రి మున్సిపాలిటీలో పౌరసమితి విజయం

మునిసిపల్ ఎన్నికలు

ఓట్లలెక్కింపు జరిగిన 18 స్థానాల్లో 14 సమితికి కైవసం

రాజమండ్రి, సెప్టెంబరు 30

రాజమండ్రి మునిసిపల్ ఎన్నికలలో పౌరసమితికి 14 స్థానాలు, కాంగ్రెసు నాయకత్వాన ఏర్పడిన సేవల్ మునిసిపల్ గ్రూపుకు 4 స్థానాలు లభించాయి. ఓట్లలెక్కింపు ఇంకా జరుగుతున్నది.

ఈ మునిసిపాలిటీలో మొత్తం 27 వార్డులు, 36 స్థానాలున్నాయి. ఇప్పటివరకు గెలుపొందిన పౌరసమితి అభ్యర్థులు: శ్రీయుతులు [illegible] (వి. ర.)

కడప

కడప, సెప్టెంబరు 29

కడప మునిసిపల్ ఎన్నికల్లో యీ దిగువవారు గెలుపొందారు:

(1) శ్రీ గోపాలకృష్ణ, (2) శ్రీమతి దాది సుబ్బమ్మ, (3) శ్రీ హైదర్ ఖాన్, (4) శ్రీ [illegible] రెడ్డి, (5) శ్రీమతి [illegible] (6) జమేదార్ జమాల్‌ఖాన్

ఏలూరు

ఏలూరు, సెప్టెంబరు 29

ఈ పట్టణ మునిసిపల్ కౌన్సిల్‌కు నిన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెసు ఒక పార్టీగా పోటీ చేయకపోయినా అన్ని వార్డులలో తన అభ్యర్థులను నిలబెట్టింది. ఈ దిగువవారు ఎన్నికైనారు.

శ్రీయుతులు (1) [illegible] (2) [illegible] (3) ఎస్. వెంకటసుబ్బారావు (కమ్యూనిస్టు పార్టీ బలపరచింది) (4) [illegible] (5) [illegible] (6) [illegible] (7) [illegible]

(మిగతా 8వ పేజీలో)

ఒంగోలు

ఒంగోలు, సెప్టెంబరు 30

ఒంగోలు మునిసిపల్ ఎన్నికలలో ఈ దిగువ అభ్యర్థులు గెలుపొందారు. శ్రీయుతులు [illegible]

సంగం ఆనకట్టనుండి మద్రాసుకు కృష్ణనీరు

అవసరమని ఆంధ్ర ముఖ్యమంత్రికి మద్రాసు కార్పొరేషన్ మేయర్ విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబరు 29

మద్రాసు నగరంలో [illegible] నెల్లూరు జిల్లాలోని సంగం ఆనకట్ట నుండి [illegible] అవసరమని మద్రాసు కార్పొరేషన్ మేయర్ శ్రీ [illegible] 27వ వార్షికోత్సవ సందర్భంలో [illegible] నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం [illegible]

ఆంధ్ర, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలమధ్య [illegible] ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి [illegible]

[illegible] శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ, ఆంధ్రప్రదేశ్ [illegible] మద్రాసుకు అందించవచ్చును [illegible]

గోదావరి జలాలు

[illegible] శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. [illegible] సూచించారన్నారు.

బీహారులో ఆహారోద్యమం

తాజావార్త

1222 మంది అరెస్టు

పాట్నా, సెప్టెంబరు 29

బీహారులో ధరల పెరుగుదల ప్రతిఘటనోద్యమ సత్యాగ్రహ సందర్భంలో నేటివరకు వివిధ ప్రాంతాలలో 1222 మంది వాలంటీర్లు అరెస్టు అయినట్లు నేటి రాత్రి అధికార ప్రకటన వెలువడింది.

కేంద్ర చట్టాన్ని రాష్ట్ర శాసనసభ సవరించవచ్చునా?

భోపాల్, సెప్టెంబరు 29

[illegible] చట్టాన్ని [illegible] సవరించే హక్కు రాష్ట్ర శాసనసభకు కలదని మధ్యప్రదేశ్ విధానసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ [illegible]

[illegible] భారత ట్రేడ్‌యూనియన్ సవరణ బిల్లును [illegible] శ్రీ [illegible] కేంద్ర శాసనసభ ఆమోదించిన ఒక చట్టాన్ని సవరించడానికి రాష్ట్ర శాసనసభకు హక్కు లేదని [illegible]

నేడు డిప్యూటీ స్పీకర్ [illegible] 1954లో మద్రాసు హైకోర్టు యిచ్చిన ఒక తీర్పును ఉదహరించారు.

చైనా ఉత్సవాలు ఐక్య అరబ్ రిపబ్లిక్‌చే బహిష్కరణ

కైరో, సెప్టెంబరు 30

చైనా రిపబ్లిక్ వార్షికోత్సవాలలో పాల్గొనే ఉద్దేశాన్ని ఐక్యఅరబ్ రిపబ్లిక్ విరమించుకొన్నదని [illegible] ప్రకటించారు.

[illegible] ఐక్య అరబ్ రిపబ్లిక్ [illegible] ప్రకటించారు.

[illegible] ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం [illegible]

ఐ. రా. స. లో టిబెట్‌పై చర్చ

ఐ. రా. స, సెప్టెంబరు 30

[illegible] టిబెట్ సమస్యపై [illegible] విదేశాంగ మంత్రి [illegible]

వికారినామ సంవత్సర భాద్రపద బహుళ
చతుర్దశి రా 7-38 పుబ్బ ఉ 10-7

విశాలాంధ్ర

గురువారం 1-10-1959

శుభాకాంక్షలు

చైనా ప్రజా రిపబ్లిక్ అవతరించి నేటికి పది సంవత్సరాలు నిండాయి పదకొండవ సంవత్సరంలో అడుగిడుతోంది ఈ సందర్భంలో చైనా మహాప్రజలకు, ప్రభుత్వానికి చైనా కమ్యూనిస్టు పార్టీకి, పార్టీ కేంద్రకమిటీకి, నవచైనా నాయకుడు మావో-సేటుంగ్‌కు, మా అభినందనాన్ని హృదయపూర్వక సౌభ్రాతృత్వ శుభాకాంక్షలను అందజేస్తున్నాం.

చైనా ప్రజలు విముక్తి కోసం జరిపిన జైత్రయాత్ర అనేక చిక్కులతో, కష్టాలతో కూడుకున్నది వారు చేసిన త్యాగం పడిన కష్టాలు, పవిత్ర-అమోఘ పోరాటం నేడు ప్రజారిపబ్లిక్ అవతరణకు దారితీశాయి నాటినుండి చైనా స్వేచ్ఛ, శాంతి, పునర్జీవనంవైపు సాగిపోతోంది

ప్రజలను అభివృద్ధికర పథాన కొనిపోవడంలోను, వారిని పెద్దఎత్తున సమీకరించి అభివృద్ధి నిరోధక వర్గాలను విజయవంతంగా బద్దలుకొట్టడంలోను చైనా కమ్యూనిస్టుపార్టీ, మావో నాయకత్వానగొప్ప విజ్ఞతను ప్రదర్శించాయి చైనా కమ్యూనిస్టుపార్టీ చైనా పరిస్థితులకు తగినట్లుగా మార్క్సిజం - లెనినిజాన్ని చాల చాకచక్యంతో అనువర్తింపచేయగలిగింది తద్వారా తమ ప్రజల విముక్తికేగాకుండా, ప్రపంచ కమ్యూనిస్టు, కార్మికోద్యమానికే అమూల్యమైన సేవచేసింది

చైనా రిపబ్లిక్ ఏర్పడిన పది సంవత్సరాల కాలంలోనే చైనా ప్రజలు త్వరితగతిని బ్రహ్మాండమైన విజయాలను సాధించారు ఒకనాడు "బడుగు" దేశంగా వున్న చైనా నేడు నవనవోన్మేషితంగా చరిత్రలో సాటిలేని వేగంతో పురోగమిస్తోంది

ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానం ప్రాతిపదికగా చైనా ఆర్థికంగా కూడా త్వరితగతిని అభివృద్ధి పొందుతోంది నేడు సాధించిన బ్రహ్మాండమైన విజయాలు చైనాదేశ స్వరూపాన్నే మార్చివేశాయి

ముందుగా కూలంకషమైన ప్రజాతంత్ర సంస్కరణలు ముఖ్యంగా భూసంస్కరణలు అమలుజరగడంతో పారిశ్రామిక వ్యవసాయిక, వ్యాపారాది రంగాలలో సోషలిస్టు పరివర్తన సాధ్యమైంది అది విజయవంతంగా నెరవేర్చబడింది ఇప్పుడు సోషలిస్టు నిర్మాణం త్వరితగతిని సాగిపోతోంది చైనా ప్రజల సృజనాత్మక శక్తుల స్వేచ్ఛాభివృద్ధికి చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రభుత్వాల సంపూర్ణ సహకారం లభిస్తోంది

చైనా ప్రజా రిపబ్లిక్ అవతరించిన నాటినుండి, అమెరికన్ సామ్రాజ్యవాదుల నాయకత్వానవున్న సామ్రాజ్యవాద శక్తులన్నీ దానిపై దాడికి సన్నద్ధమవుతూ వచ్చాయి ఈనాటికి కూడా ప్రజా కంటకులు, అభివృద్ధికి శత్రువులైన ఈ శక్తులే ఐరాసలో నవచైనాకు రావాల్సిన న్యాయమైన స్థానాన్ని రాకుండా అడ్డుకుంటున్నాయి అలాగే ఈరోజుకి కూడా అమెరికన్ యుద్ధోన్మాదులు తైవాన్‌లో తిష్టవేసి, దానిని చైనా దురాక్రమణకు కేంద్రంగా వినియోగించుకొంటున్నారు అన్నిరకాల కవ్వింపు చర్యలకు, బెదిరింపులకు పూనుకున్నారు కాని చైనా ప్రజారిపబ్లిక్ అజేయ శక్తిగానూ, ఆసియా శాంతి, స్వతంత్రాలకు పెట్టనికోటగానూ నిలబడి నందువల్ల సామ్రాజ్యవాద శక్తుల ఆటలు సాగలేదు వారి ఆశలు అడియాసలైనాయి

చైనా రిపబ్లిక్ మనదేశంతోను, ఆసియాలోని తదితర నూతన స్వతంత్రదేశాలతోను ఐకమత్యంతో మెలగుతూ వచ్చింది ఫలితంగా దీర్ఘకాలం సామ్రాజ్యవాద దురాక్రమణ దారుల పదఘట్టనక్రింద నలిగిన ఈ ప్రాచీన ఆసియా ఖండంలో నూతన శకారంభం అయింది ఆయా దేశాల ప్రజలు స్వాతంత్ర్యంపొంది దాన్ని సుస్థిరం చేసుకోడానికి ఆసియా సమైక్యత ప్రధాన ఆయుధంగా వుంది

భారత - చైనాల మధ్య మిత్రత్వం ఆసియా ఆఫ్రికా, తదితర ఖండాల ప్రజలను మరింత సన్నిహితం చేసింది ఉభయదేశాలు రూపొందించుకున్న పంచశీల సూత్రాలఫలితంగావచ్చిన సత్ఫలితాలకు ఈ మిత్రత్వం ఆదర్శంగా వుంది వేలకొలది సంవత్సరాలుగా వస్తున్న చారిత్రక సంప్రదాయాలపై ఆధారపడినది స్నేహం సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిపిన ఉమ్మడిపోరాటంలోనూ, కష్టించి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని, ప్రపంచశాంతిని కంటికిరెప్పలా కాపాడుకోవడంలోనూ, ఉభయుల ప్రయోజనాలు ఇమిడివున్నాయి మన ఉభయ దేశాల ప్రజల చిరకాల వాంఛితార్థమే భారత చైనాలమిత్రత్వం సామ్రాజ్యవాద దోపిడీ వర్గాలుగాని, అభివృద్ధి నిరోధకశక్తులుగాని ఈ మిత్రత్వాన్ని చెడగొట్టడం ఎంతమాత్రమూ సాధ్యంకాదు

ఈనాడు భారత - చైనాలమధ్య తలెత్తిన తాత్కాలిక విభేదాలను స్నేహపూర్వకచర్చలద్వారా, సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవచ్చు చిరకాలంగా పోరాడి సాధించుకున్న భారత-చైనా ప్రజల మిత్రత్వానికి విఘాతం కలిగించే అవకాశాన్ని సామ్రాజ్యవాదులకు వారి తాబేదార్లకు కల్పించకుండా జాగ్రత్తపడాలి ఉభయదేశాలమధ్య ఈ మిత్రత్వాన్ని రక్షించుకుని, మరింత సుస్థిరం చేసుకోవడమే అన్నిటికంటే మించిన దేశభక్తియుత చర్య ఆసియాలోను ప్రపంచంలోను శాంతికి అది తోడ్పాటు చేస్తుంది

భారతదేశాన్ని ప్రేమించే ప్రతిఒక్కరూ, అన్నిదేశాల ప్రజల శాంతి సౌభాగ్యాలను కాంక్షించే ప్రతిఒక్కరూ చైనా ప్రజలకు వారి ప్రభుత్వానికి రిపబ్లిక్ దినోత్సవం నాడు హృదయపూర్వక శుభాకాంక్షలను అందించడలో మాతోపాటు కలిసి వస్తారని ఆశిస్తున్నాం భారత-చైనాల మధ్య 'అవిచ్ఛిన్నమైన మిత్రత్వం చిరకాలం వర్ధిల్లుగాక!

చైనా ప్రజారిపబ్లిక్ కిదే మరోసారి మా జేజేలు!

("న్యూఏజ్" సెప్టెంబరు 27)

విద్యా విషయాలపై ఫిర్యాదులకు కొత్తశాఖ ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29

విద్యావిషయాలపై ప్రజా బాహుళ్యం నుంచివచ్చే ఫిర్యాదులను విచారించటానికిగాను కేంద్ర విద్యా మంత్రిత్వ కార్యాలయం వారు ఒక శాఖను ఏర్పాటు చేశారు

స్కాలర్‌షిప్పులలోనూ, శాలలలోనూ అడ్మిషనుకు సంబంధించిన చిక్కులు, విద్యాలయాల్లో విద్యార్థులపట్ల వ్యవహరిస్తున్న పద్ధతి, ప్రజల విషయంలో విద్యాశాఖాధికారుల ప్రవర్తన మున్నగు పలువిధాలైన ఫిర్యాదులను యీ కొత్తశాఖవారు విచారిస్తారు

కేంద్ర విద్యాశాఖలో ప్రస్తుతం డెప్యూటీ కార్యదర్శిగా వున్న శ్రీ శ్రీ టి యస్ భాటియా యీ కొత్త శాఖపై ఆధిపత్యం వహిస్తారు వీరిని "ఫిర్యాదులు తీసుకొనే అధికారిగా" ఇకనుంచి వ్యవహరిస్తారు

వీరి అడ్రసు ఇది కంప్లెయింట్స్ రిసీవింగ్ అథారిటీ, యూనియన్ మినిస్ట్రీఆఫ్ ఎడ్యుకేషన్, నార్త్‌బ్లాక్, న్యూఢిల్లీ

ఎవరికష్టమంచైనా ఫిర్యాదురాగానే యీ శాఖవారు తక్షణం తగుచర్య తీసుకుంటారని తెలుస్తోంది

జాగ్రత్తకోసం పంచదార నిల్వలు

మంత్రి థామస్ వెల్లడి

తిరువనంతపురం, సెప్టెంబరు 30

మనదేశంలో జాగ్రత్తకోసం కొంత పంచదారను నిల్వ వుంచాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించుకొందని ఇక్కడ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ ఎమ్ థామస్ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు

పంచదారను ఏమాత్రమూ ఇప్పుడు కొరతున్నందున ఎగుమతి చేయరాదని ప్రభుత్వం యింతకుముందే నిశ్చయించిందని ఆయన తెలిపారు

నిన్న యిక్కడకు వచ్చిన శ్రీ థామస్ కేరళ గవర్నర్ శ్రీ బి ఆర్ రావుతోనూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆహారశాఖ కార్యదర్శితోనూ కేరళలో బియ్యం, పంచదార పరిస్థితిని గురించి చర్చలు జరిపారు

కేరళకు ఏడాదికి యాభైవేల టన్నుల పంచదార అవసరమవుతుందనీ, అంటే నెలకు నాలుగు వేల టన్నులకు పైగా పడుతుందనీ ఆయన అన్నారు

దక్షిణభారత పంచదార మిల్లులు ఉత్పత్తిచేసే పంచదార దక్షిణాది నాలుగు రాష్ట్రాల అవసరాలకు దాదాపుగా సరిపోతుందని శ్రీ థామస్ చెప్పారు

దక్షిణభారత మిల్లులు నెలకు సగటున 28 వేల టన్నుల పంచదార ఉత్పత్తిచేస్తున్నవి దక్షిణాది నాలుగు రాష్ట్రాలకు 27,500 టన్నుల పంచదార అవసరమని అంచనా

సక్రమంగా పంచదార అమ్మకం

ఉద్యోగులకు అధికారం

హైదరాబాద్, సెప్టెంబరు 29

పంచదార సరఫరా ఉత్తర్వు (1959) క్రింద కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, సబ్‌ఇన్స్‌పెక్టరు హోదాకు తక్కువ కాని పోలీసు ఉద్యోగులు తమ తమ ప్రాంతాలలో పంచదార అమ్మకం - వినిమయం సక్రమంగా జరిగేటట్లు తగు చర్య తీసుకోవచ్చునని ప్రభుత్వం ఆదేశించింది

వార్తాపత్రికల సంఘ నూతన కార్యవర్గం

న్యూఢిల్లీ సెప్టెంబరు 29

భారత, ప్రాచ్య వార్తా పత్రికల సంఘం 20 వ సాధారణ వార్షిక సమావేశం నేటి సాయంత్రం యిక్కడ శ్రీ ఉపేంద్ర ఆచార్య అధ్యక్షతన జరిగింది 1959 60 సంవత్సరానికి శ్రీ డి ఎమ్ మాదీన్ ("స్టేట్స్‌మన్") సంఘాధ్యక్షులుగా ఎన్నికైనారు ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ బి నాయర్ ("ఫ్రీప్రెస్ జర్నల్") ఎన్నికైనారు వీరుగాక మరో 27 మంది నూతన కార్యవర్గంగా ఎన్నికైనారు

నాగార్జున ప్రాజెక్టు కార్మికుల పట్ల మంత్రి అక్రమవైఖరి

2 వేలమంది జవాలీలకు నిరుద్యోగం

పోటీ కార్మికులను దింపడానికి యత్నం

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబరు 30

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మికుల సమ్మె ముగిసిన తరువాత వారిని కంట్రాక్టర్లు పనిలోనికి తీసుకోకుండా కక్ష సాధించుచూంటే నివారించడానికి బదులు ప్రభుత్వం కూడా వారి పట్ల శత్రుభావం వహించి పనిలేదని చెప్పి తప్పుకొంటున్నారు

అంతేగాక కార్మికులు అశాంతి రెచ్చగొడుతున్నారని చెప్పి అరెస్టులు సాగిస్తున్నారు ఈనెల 22వ తేదీన జవాలీలు ఎవరూ డామ్ నిర్మాణ స్థలంలో ప్రవేశించరాదని పోలీసులను కాపలా పెట్టారు ఈ విధంగా 2 వేల మందికి పనిలేకుండా పోయింది 28 వ తేదీ సాయంత్రం వరకు 30 మందిని అరెస్టుచేసి ఆ తరువాత 26 మందిని వదిలారు మిగతా వారిని మిర్యాలగూడెంలో అరెస్టుచేసి వుంచారు

శ్రీ ధర్మభిక్షం ప్రకటన

ఒకవైపున ప్రాజెక్టు నిర్మాణంతో కుటుంబాలు పడుతున్న కృషికి ప్రభుత్వ ఇటువంటి కార్మిక వ్యతిరేక వైఖరి అవలంబించడానికి కారణం పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ జె వి నరసింగరావు గారి రాజకీయ ప్రయోజనాల దృష్టితో వ్యవహరించడమేనని [illegible] శాసనసభ్యుడు శ్రీ ధర్మభిక్షం నేడొక ప్రకటన చేశారు ప్రకటనలో వారిలా తెలియజేస్తున్నారు

"ఇటీవల నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మికుల సమ్మె మూడువారాల కాలం సాగినప్పుడు జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఈ సమ్మెను విచ్ఛిన్నం చేయుటకు ఎంతో ప్రయత్నించింది కాని కార్మికులు ఐక్యంగా నిలబడి తమ కోర్కెలకోసం పోరాడారు చివరకు కంట్రాక్టర్లు ప్రాతిపదికంగా ఒప్పుకొనడానికి రావడంతో సమ్మె ముగిసింది సమ్మె విరమణ అనంతరం కార్మికులు యథాప్రకారం పనిలోకి వెళ్ళారు కాని కాంట్రాక్టర్లు ఒప్పందం షరతులను ఉల్లంఘించారు చేసిన పనికి డబ్బు యివ్వకుండా రెండవరోజు కూడా పనిచేయాలని అడ్డం పెట్టారు ప్రభుత్వం కంట్రాక్టర్లను మందలించడం పోయి కార్మికులు అరాజకం చేస్తున్నారని 151 సెక్షన్ ప్రయోగించి, దాదాపు ఆ దినాలలో వందమంది సాయుధ పోలీసులను ప్రవేశపెట్టి అరెస్టులకు తయారైంది విశాఖపట్నం జవాలీలను, తమిళ పనివారిని ఎల్లాగైనా వెళ్ళగొట్టి ఆ స్థానంలో తెలంగాణానుండి పాలమూరు పనివారిని తీసుకోవలసిందిగా పబ్లిక్ వర్క్సు మంత్రి అన్నారనీ, కార్మికులపై సాగించుచున్న ఈ నిర్బంధ విధానానికిగల తెరవెనుక భాగవతం ఇదే నని తెలుస్తున్నది జనవరి మాసంలోగా ఎర్రజెండా నాయకత్వానగల ఎ ఐ టి యు సి ని లేకుండా చేస్తామనీ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను బలపరచుకోవలసిందనీ పబ్లిక్‌వర్క్సు మంత్రి ఐ ఎన్ టి యు సి నాయకులతో చెప్పినట్లు కూడా తెలుస్తుంది

శ్రీ జె వి నరసింగరావు గారు ఇటీవల [illegible] ప్రారంభోత్సవ సందర్భంలో నాగార్జున సాగర్ వచ్చినప్పుడు ఎల్లాగైనా ఎర్రజెండా సంఘాన్ని లేకుండా చేయాలని ప్రాజెక్టు అధికారులకు సలహా యిచ్చినట్లు కూడా తెలుస్తున్నది మంత్రి వచ్చిన తరువాతనే కంట్రాక్టర్లు రాజీ షరతులు ఉల్లంఘించి జవాలీలను తొలగించడానికి సంసిద్ధమైనారు

విశాఖ, తమిళ ప్రాంతాలకు చెందిన కార్మికుల స్థానంలో తెలంగాణాకు చెందిన పాలమూరువారిని పోటీకి దింపాలన్న వైఖరిని పబ్లిక్‌వర్క్సు మంత్రి మానుకోవాలనీ, అనేక ప్రమాదాలకు బలిఅవుతూ ప్రాజెక్టు నిర్మాణంలో తమ రక్తమాంసాలను ధారపోస్తున్న కార్మికులకు న్యాయం కల్పించాలనీ కోరుతున్నాను కార్మికులకు, కంట్రాక్టర్లకు మధ్య జరిగిన ఒప్పందాన్ని అమలు జరపాలనీ వెంటనే జవాలీలను పనిలోకి తీసుకోవాలనీ కోరుతున్నాను

కడప-కర్నూలు కాల్వ మూసివేత

1960 జనవరి నుండి జూన్ వరకు

హైదరాబాద్, సెప్టెంబరు 30

సుంకేసుల గద్దెగల హెడ్‌వర్క్స్ నుండి కడపజిల్లాలో కొనసాగిన కడప-కర్నూలు కాల్వను 1960 జనవరి నుండి జూన్ వరకు మరమ్మతులకోసం, అభివృద్ధి పనులకోసం మూసివేస్తారు కాల్వ మూసివేసే తేదీలు ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చబడవు ఈ మూసివేసే కాలంలో భూములసాగు జరిగితేగాని, ఇతర పనులకుగాని నీరు సరఫరా చేయబడదు ఈలోగా ఎవరైనా పైరులువేస్తే నష్టానికి ప్రభుత్వబాధ్యత ఏమీలేదు

జైనత్ చెరువుకు గండి

జైనత్ సెప్టెంబరు 28

అతివృష్టివల్ల ఆదిలాబాద్ తాలూకా జైనత్ దాని పరిసరగ్రామాలు నాలుగు పూటలు మునిగి పైర్లు బొత్తిగా పోయి జైనత్ గ్రామ చెరువుకు గండి పడి, చెరువులో నీరు లేకుండా పోయింది

'పేకమిటీ' నివేదిక

టీచర్లకు జరిగిన అన్యాయాలను గూర్చి మంత్రులకు వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 28

కృష్ణాజిల్లా టీచర్సు గిల్డు అధ్యక్షులు శ్రీ వి కృష్ణచంద్రరావు, ఆంధ్రటీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ రామచంద్రరావు సెకండరీగ్రేడ్ టీచర్సు యూనియన్ ప్రతినిధి శ్రీ కె చంద్రశేఖరరావు, ఈ యూనియన్ బోర్డు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సూర్యప్రకాశరావుగార్లు సెప్టెంబరు 26, 27, 28 తేదీలలో ఆర్థిక మంత్రి, విద్యాశాఖా మంత్రి, విద్యాశాఖ డైరెక్టరు, ఆర్థిక శాఖ కార్యదర్శి విద్యాశాఖ కార్యదర్శులను కలుసుకొని "పే కమిటీ" నివేదికలో ఉపాధ్యాయులకు జరిగినఅన్యాయాలను వివరించారు

సెకండరీ గ్రేడ్ టీచర్సు స్కేలు పూర్తిగా మార్చాలనీ, కనీసం రు 55 3 85 120 స్కేలు యివ్వాలనీ, ఎలిమెంటరీ స్కూల్సునుండి ప్రమోట్ అయినవారికి ఇంక్రిమెంటుల సందర్భంలో సర్వీసును గుర్తించాలని, హెడ్మాస్టర్లకు ప్రత్యేక స్కేలు కల్పించాలనీ, తెలుగు, హిందీ పండితుల స్కేల్సులోని లోపాలను, యోగ్యతల నిర్వచనలోని లోపాలను, వ్యాయామోపాధ్యాయుల స్కేల్సు సవరించాలనీ, డ్రాయింగు, క్రాఫ్ట్ టీచర్సు స్కేల్సులోని లోపాలను యోగ్యతలను వివరించారు

"పే కమిటీ" నివేదిక ప్రకటించబోయే రెండవభాగంలో సెలవు నిబంధనలమీద ప్రత్యేక సూచనలను సూచించుతూ మెమొరాండమును సమర్పించారు

మంత్రులు సావధానంగా విని సక్రమమైన కోర్కెలను పరిశీలించుతామని చెప్పారు ఆర్థికశాఖా కార్యదర్శి శ్రీ శాంతారావు ప్రతినిధులతో వివిధ సమస్యలను సాకల్యంగా చర్చించారు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సభలో మొరార్జీ ప్రసంగం

వాషింగ్టన్, సెప్టెంబరు 29

ఇప్పుడిప్పుడే అభివృద్ధి అవుతున్న దేశాలు ఉత్పత్తిచేసిన వస్తువులకు అధికంగా విదేశాలలో మార్కెట్ సౌకర్యాలను కల్పించడం, అంతర్జాతీయ ద్రవ్యనిధి సభ్యుల ముందున్న పనుల్లో ప్రధానమైనదని భారతదేశ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక నివేదికపై జరుగుతున్న చర్చ సందర్భంలో శ్రీ దేశాయి ప్రసంగించారు

శ్రీ దేశాయి ఇంకా ఇలా అన్నారు

"వర్ధమాన దేశాలు ఎగుమతిచేసే సరకులకు, ముఖ్యంగా, అవి కొత్తగా ఉత్పత్తిచేసే పారిశ్రామిక వస్తువులకు, ఇదివరకే తమ పరిశ్రమలను బాగా అభివృద్ధి చేసుకొన్న దేశాలు, తగు విధంగా ఎగుమతి సౌకర్యాలు కల్పించాలి

ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు "[illegible] వాణిజ్యం" అనే నినాదం సరిపోదనుకొంటాను

ఎగుమతులద్వారా తమ ఆదాయాన్ని పెంపొందించుకోలేకపోతే బడుగుదేశాలు సంతృప్తికరంగా అభివృద్ధి కాలేవని స్పష్టమే

అంతర్జాతీయ వర్తక వాణిజ్య విషయంలో పూర్వమున్న షరతులు కొన్ని సడలింపబడినమాట వాస్తవమే అయినప్పటికీ బడుగుదేశాలలో ఉత్పత్తి అయ్యే పారిశ్రామిక వస్తువులూ, ఇతర విధములయిన సరకులూ ఆ దేశాలు స్వేచ్ఛగా దిగుమతి కావడానికి కొందరింకా ఆటంకాలు కల్పిస్తూ వున్నారు

భారతదేశ పరిస్థితి

భారతదేశ అభివృద్ధినిగూర్చి ప్రస్తావిస్తూ శ్రీ దేశాయి ఇలా అన్నారు "భారతదేశంలో ఇటీవల విదేశ మారక పరిస్థితి కొంత కుదుటపడింది అయితే ముందుముందు కొంత దీర్ఘమైన గడ్డుకాలం వుండనే వుంది

58 59 లో మా దేశం పండించిన పంట అధికమైనప్పటికీ గత రెండేండ్లలో పారిశ్రామికోత్పత్తి పెరుగుదల తగ్గుముఖం పట్టింది

కాని కొన్నాళ్ళుగా చిక్కుల్లోవున్న జౌళి, సిమెంట్ పరిశ్రమలను మినహాయిస్తే (ఇవన్నీ మాకు సంప్రదాయ సిద్ధమైన పరిశ్రమలు) మా దేశంలో పారిశ్రామికోత్పత్తి పెరుగుదల గణనీయమైనదనే చెప్పాలి దిగుమతులను బాగా అదుపులో పెట్టుకుంటూ వచ్చినా, మా ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తూనే వుంది

రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించిన అనేక బృహత్ పరిశ్రమల నిర్మాణం పూర్తి కావస్తున్నది భారతదేశం తన ప్రణాళికలనూ, విధానాలనూ రూపొందించడంలో ఎగుమతులను పెంచాలనే లక్ష్యాన్ని ముందుంచుకొంటుంది

1961 ఏప్రిల్ నెలతో మూడో ప్రణాళిక ప్రారంభం కానున్నది దీనికి నిర్దిష్ట స్వరూపం ఇవ్వడానికి ఇంకా కొంతకాలం పడుతుంది మా ఆర్థిక వ్యవస్థను దృఢతరమైన విధంగా, దాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవాలనేదే మా లక్ష్యం ఈ లక్ష్యసాధనలో అంతర్జాతీయ సంస్థలూ, దేశాలూ, మా మిత్రులూ యిస్తూవచ్చిన సహాయమే, ఇకముందు కూడా ఇస్తారని నేను ఆశిస్తున్నాను" అని దేశాయి అన్నారు

అంతర్జాతీయ పెట్టుబడిదారుల సంస్థ

ప్రపంచబ్యాంకు అధ్యక్షుని సూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 29

ప్రైవేటు పెట్టుబడులు బాగా విస్తరించేటందుకు ఎంతటి [illegible] వున్నాయో అందరికీ తేటతెల్లం చేయడానికి ఒక అంతర్జాతీయ పెట్టుబడిదారుల సంస్థ ఏర్పాటు చేయాలని, ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు యూజీన్ బ్లాక్ నేడు బ్యాంకు డైరెక్టర్ల వార్షిక సమావేశ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు

బ్లాక్ ఇంకా ఇలా అన్నారు

"ఇలాంటిసంస్థ ఒకటి ఏర్పడితే, ఇతరులు తామేమి చేస్తున్నది ప్రచారం చేయడమేగాక, ప్రైవేటు పెట్టుబడిని ఆకర్షించగల విధానాలకు చేయూతకూడ ఇవ్వగలదు ఇదిగాక ఇటువంటి అంతర్జాతీయ సంస్థ గనక రూపొందగలిగితే వివిధదేశాల ప్రభుత్వాలకూ, ఆయా దేశాలలోగల విదేశ పెట్టుబడిదారులకూ మధ్య వస్తున్న విభేదాలను పరిష్కరించడానికి తోడ్పడుతుంది

'డాలర్ దిగుమతులపై ఆంక్షలు తొలగించాలి'

ఆర్థికంగా అభివృద్ధిచెందినదేశాలు, డాలర దిగుమతులపై ప్రస్తుతమున్న నిషేధ, ఆంక్ష తొలగించాలని అమెరికా కెనడాదేశాల ప్రతినిధులు కోరారు

ఈ దేశాలు డాలర్ దేశాలకన్నా, ఇతర దేశాలనుండి ఎక్కువ [illegible] సరకులను తెప్పించుకొనే పద్ధతికి స్వస్తిచెప్పాలని అమెరికా ప్రతినిధి రాబర్ట్ అండర్సన్ కోరారు

జపాన్‌లో తుఫాన్ బీభత్సం

టోక్యో, సెప్టెంబరు 29

గత శనివారం రాత్రి తుఫాన్‌వల్ల జపాన్‌లో మరణించినవారి సంఖ్య 1799 కు పెరిగింది ఇంకా 1950 మంది జాడ తెలియకుండా వుంది వారి గతి ఏమైందో ఇంకా తెలియదు

కరీంనగర్ జిల్లాలో పంటలు నష్టం

సర్ఛార్జీ వసూళ్లు నిలుపుదల చేయాలని శాసనసభ్యులు శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 30

కరీంనగర్ జిల్లాలో పంటలు నష్టపడినందున సర్‌ఛార్జి వసూళ్ళు నిలుపుదల చేయాలనీ, పునాసు కిస్తీలకు రెమిషన్ యివ్వాలనీ కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి హెచ్ రాజేశ్వరరావుగారు నేడొక ప్రకటన చేశారు

ప్రకటనలో వారిలా తెలియజేశారు

"ఈ సంవత్సరం కరీంనగర్‌లో చాలా ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయి మొక్కజొన్న, జొన్న మొలకెత్తినవి నెల మాసాలపాటు అధిక వర్షాలవల్ల ఉడికిపెట్టుకొనిపోయాయి పెసర్లు, కంది [illegible] తిండి గింజ కట్టే ఈ పంటలుకోసం సాధారణంగా ఎదురుచూస్తూ ఈ రైతాంగం ఈ పంటలు నాశనం కావడంతో దిక్కు తోచకుండా తల్లడిల్లుతున్నారు

వరిపంట దెబ్బ తిన్నట్టు ఇప్పటి కప్పుడే తేలిపోయింది జొన్నలు, పెసరపుల్లు, ఎర్ర గొట్టు లు మొక్కలైన బీడులు, పురుగుపట్టి వరి చేలు పూర్తిగా పోయాయి

ఇక ఇలా ఈ ధరలు ధాన్యం విపరీతంగా పెరిగిపోయి తిండిగింజలు దొరకడమే దుర్లభమవుతూ ఉంది అందుచేత రైతాంగం శిస్తు రెమిషన్ కోసం ఎదురు తెన్నులు చూస్తున్నారు

గోరుచుట్టుమీద రోకటిపోటువలె గత రెండు సంవత్సరాల సర్‌ఛార్జి వసూలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది ఈ సర్‌ఛార్జి ఇప్పుడు పట్టుబట్టి వసూలుచేస్తే రైతాంగం తీవ్రమైన చిక్కులలో పడిపోతుంది

అందుచేత సర్‌ఛార్జి వసూళ్ళను నిలుపుదల చేయాలనీ, పునాస కిస్తీకి రెమిషన్ ప్రకటించాలనీ కోరుతున్నాను అన్నిరాజకీయ పక్షాల నాయకులు, శాసన సభ్యులు, ప్రజా సేవకులు ఐక్యమై ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను చక్కజేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను"

ఓడరేవుల అభివృద్ధి పథకాలు

మంత్రి వివరణ

కలకత్తా, సెప్టెంబరు 29

ఇక్కడ జరిగిన జాతీయ రేవుల బోర్డు సమావేశాన్ని కేంద్ర రవాణా రహదారులశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ ప్రారంభించుతూ, చిన్న రేవుల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలను తీసుకుంటుందన్నారు

శ్రీ రాజబహదూర్ స్వయంగా హాజరుకాలేనందున ఆయన కార్యదర్శి ఆర్ ఎల్ గుప్తా వారి ఉపన్యాసాన్ని చదివారు

శ్రీ రాజబహదూర్ తమ ప్రసంగంలో మద్రాసు, కొచ్చిన్, విశాఖపట్నం రేవుల అభివృద్ధిని వివరించారు ఈ రేవుల అభివృద్ధి ప్రణాళికలు సంతృప్తికరంగా అమలు జరుగుతున్నాయని అన్నారు మద్రాసులో నీటిలోనుండి డాక్ నిర్మాణానికి యత్నిస్తున్నామని అన్నారు

విశాఖపట్నంరేవులో నాలుగున్నర కోట్ల రూపాయలవ్యయంతో నాలుగు బెర్తుల నిర్మాణం పథకాన్ని మంజూరుచేసినట్లు మంత్రి వెల్లడించారు

తమిళనాడ్ హార్బర్ గెజెటెడ్ ఆఫీసర్ల మహాసభ నవంబరు 21, 22 తేదీల్లో తిరునెల్వేలిలో జరుగుతుంది

పంచాయితీ ఎన్నికలు

బంటుమిల్లి, సెప్టెంబరు 28

కృష్ణాజిల్లా బంటుమిల్లి పంచాయితీకి ఈ క్రిందిసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు శ్రీయుతులు పెంచకర్ల సుబ్బారావు, ముష్ణం వెంకట రంగారావు, కబ్బిశెట్టి బాలయ్య, యాడే నాగేశ్వరరావు, [illegible] కృష్ణమూర్తి, ఆకునూరి [illegible]రత్నం, షేక్ ఇబ్రహీం గార్లు శ్రీ [illegible] పులి వరప్రసాద్, అధ్యక్షులుగా శ్రీ [illegible] గార్లు ఎన్నికైనారు

గాదరాడ

రాజమండ్రి తాలూకా గాదరాడ గ్రామ పంచాయితీకి ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు శ్రీయుతులు గొట్టుముక్కల వీరన్న రాజు (అధ్యక్షులు), శ్రీమతి గొట్టుముక్కల [illegible] (శ్రీ [illegible]), జెట్టి సూర్యారావు, మారెడ్డి వీరాస్వామి, [illegible] వెంకన్న, కాకర్లపూడి రాజ గోపాలరాజు, చంద్రకాంతం శేషారావు, బొమ్మల [illegible]రావు, కంది [illegible] తమ్మయ్యగార్లు

కోటనందూరు

తూర్పు గోదావరి జిల్లా కోటనందూరు గ్రామ పంచాయితీకి శ్రీ [illegible] సుబ్బరాజు గారు ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు

తాతపుండ్ల

కృష్ణాజిల్లా [illegible] పంచాయితీ అధ్యక్షులు శ్రీ సయ్యద్ సాలార్‌గారు, శ్రీ [illegible] ఉపాధ్యక్షులు శ్రీమతి [illegible] ఎన్నికైనారు

కాకరాపల్లి

తూర్పు గోదావరిజిల్లా కాకరాపల్లి పంచాయితీకి శ్రీ పెమ్మరాజు [illegible] గారు ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు

ఆకివీడు

ఆకివీడు మేజరు పంచాయితీకి జనాబ్ మహమ్మద్ రహుల్లా సాహెబ్‌గారు ఏకగ్రీవంగా వైస్ ప్రెసిడెంటుగా ఎన్నికైనారు

భీమవరంతాలూకా మైనరు పంచాయితీలకు ఈ క్రింది అధ్యక్షులు, శ్రీ [illegible] ఎన్నికయ్యారు

[illegible] శ్రీ దండు బోయిన్న పేరయ్యగారు, శ్రీమతి మదపాటి వెంకటసుబ్బమ్మ

గుమ్ములూరు శ్రీ పల్లాగడ్డి వెంకటరావు శ్రీమతి సంకు పాపాయమ్మ

చెరుకువాడ శ్రీ ముళ్ళపూడి వెంకటరత్నం, శ్రీమతి జ[illegible] నాగమ్మ

[illegible] శ్రీ కలిదిండి గజపతిరావు (అధ్యక్షులు)

కోళ్లపర్రు దాట్ల సుబ్బరాజు (అధ్యక్షులు)

కాంగ్రెసుకు రాజీనామా

భోగిరెడ్డిపల్లె, సెప్టెంబరు 28

నాలుగు సంవత్సరాలనుండి కాంగ్రెసులో పనిచేస్తున్న శ్రీ గరికపాటి వీరాస్వామిగారు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు కాంగ్రెస్‌లో అవకతవకలు వుండటమే తన రాజీనామాకు కారణమన్నారు

కార్మికుల సహకారం లేనిదే ప్రణాళికలు సఫలంకావు

లక్నో రైల్వేకార్మికుల సభలో శ్రీ వి వి గిరి హెచ్చరిక

లక్నో, సెప్టెంబరు 29

"కార్మికుల సహకారం లేనిదే ప్రభుత్వరంగంలో గాని, ప్రైవేటు రంగంలో గాని వేసిన పథకాలు ఫలప్రదం కాజాలవు" అని ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ వి వి గిరి నేడిక్కడ జరిగిన రైల్వే కార్మికుల సభను ప్రారంభిస్తూ అన్నారు

ఉత్తర ప్రదేశ్ రైల్వే కార్మిక సంఘ వార్షిక సభ నేడిక్కడ జరిగినది శ్రీ గిరి తమ ప్రసంగంలో మిగతా కార్మికులకంటె రైల్వే కార్మికులపై ఎక్కువ బాధ్యత ఉన్నదని అన్నారు

అఖిలభారత రైల్వే మెన్సు ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ గురుస్వామి సభాధ్యక్షత వహిస్తూ రైల్వే కార్మికులు తమ సహకారాన్ని రైల్వేనిర్వహణాధికారులకు యిస్తున్నారనీ, రైల్వే కార్మికులుకూడా అదుపు సంసిద్ధంగా ఉన్నారనీ అయితే అంతర్జాతీయ సూత్రాల ననుసరించి కొన్ని రక్షణలను కార్మికులకు ఇవ్వాలని ఉందనీ అన్నారు

వేతనాల కమిషన్

సభ తరువాత జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో శ్రీ గురుస్వామి మాట్లాడుతూ రైల్వే కార్మికుల దృష్టి యావత్తూ వేతనాల కమిషన్ నివేదిక మీద ఉందనీ, అందుచేత ఈ నివేదికను అనుసరించి ప్రభుత్వ నిర్ణయాలు సాధ్యమైనంత త్వరగా ప్రకటించా

పదేళ్లలో పరవళ్లుతొక్కుతూ పురోగమించిన నవచైనా

వివిధ రంగాల్లో సాధించిన విజయాలు

చైనా రిపబ్లిక్ అక్టోబరు ఒకటో తేదీన దశమ వార్షికోత్సవం జరుపుకుంటోంది. ఈ పదేళ్ళలోనూ వేసుకున్న కార్యక్రమాన్ని ముందుగానే పూర్తి చేస్తూ దినదినాభివృద్ధిని సాధించి చరిత్రలోనే అద్వితీయవేగంతో పురోగమించింది

చైర్‌మన్ మావో

నవచైనా దశమ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. సోషలిస్టు సమాజ నిర్మాణాన్ని ధ్యేయంగా పెట్టుకొని మహత్తర లక్ష్యాలను దిగ్విజయంగా సాధిస్తోంది.

1958వ సంవత్సరంలో చైనా ఆర్థిక రంగంలో ఇదివరకెన్నడు ఎరుగని బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించింది. మొత్తంగా ధాన్యం 25 కోట్ల టన్నులు, అనగా 1957 కంటే 35 శాతం అధికం, పత్తి 21 లక్షల టన్నులు అనగా 1957 కంటే 28 శాతం అధికం ఉత్పత్తి చేయబడ్డాయి. ఉక్కు ఉత్పత్తి 110,80,000 టన్నులకు అందుకొన్నది. ఇందులో 30,80,000 టన్నులు గ్రామీణ ప్రాంతాల్లో ఉపయోగానికి [illegible] దేశీయ పద్ధతుల ననుసరించి ఉత్పత్తి చేయబడింది. బొగ్గు కూడా 27 కోట్ల టన్నులు ఉత్పత్తి చేయబడింది.

1959 ప్రథమార్థభాగంలో జాతీయార్థికరంగంలోని వివిధ శాఖల్లో ఉత్పత్తి గడచిన సంవత్సరం లాగానే ఇదివరకెన్నడెరుగనంత బ్రహ్మాండంగా అభివృద్ధిని పొందింది.

ఈ కాలంలో మొత్తం పారిశ్రామికోత్పత్తి, గత సంవత్సరపు ఇదే కాలంతో పోల్చి చూచినట్లయితే 65 శాతం పెంపొందింది. రైల్వే మార్గాలపైన రవాణా చేయబడిన వస్తువుల బరువు 49 శాతం అధికమయింది. వ్యవసాయరంగానికి సంబంధించినంత వరకు, గత కొన్ని కాలాలలో సేద్యపు భూమి ప్రమాణం కొంతతగ్గిపోయినా, అనేక ప్రాంతాలు అతివృష్టి, అనావృష్టులకు గురి అయినా, ఈవేసంగిలో ఎకరానికి పండిన పంట ప్రమాణం హెచ్చింది. వరి, రేప్‌గింజలకంటె, సమృద్ధిగా పండిన 1958వ సంవత్సరపు ప్రమాణాన్ని బాగా మించి పోయింది.

ప్రణాళికలో ఉద్దేశింపబడిన ప్రకారం యీ సంవత్సరం ఉక్కు ఉత్పత్తి (స్థానిక పద్ధతులలో ఉత్పత్తి చేయబడేది కాకుండా) 120 లక్షల టన్నులు, అనగా 1958 కంటే 50 శాతం, బొగ్గు 33 కోట్ల 50 లక్షల టన్నులు అనగా 1958 కంటే 24 శాతం అధికంగా పెంచబడుతుంది. పత్తి, ధాన్యాల ఉత్పత్తి 1958 కంటే 10 శాతం అధికంగా ఉత్పత్తి చేయబడుతాయి. ఆర్థికరంగంలో రెండవ ప్రణాళిక [illegible] 1962 నాటికి పూర్తిచేయాలనుకున్న లక్ష్యాలు యీ సంవత్సరమే పూర్తి చేయబడనున్నాయి. కొన్ని మించుతున్నాయి కూడా. ఉక్కు, బొగ్గు, కలప, లోహ యంత్రపరికరాలు, విద్యుత్ యంత్ర పరికరాలు, నూలు, కాగితం, ఉప్పు, ధాన్యం, పత్తి మొదలైనవాటి ఉత్పత్తిలో ఇలా జరుగుతుంది. "ప్రధాన పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి విషయంలో బ్రిటన్ స్థాయిని 15 సంవత్సరాల్లో అందుకోవాలన్న" నినాదం 1957 లో ఇవ్వబడింది. కాని ఆ లక్ష్యం పది సంవత్సరాల్లోనే సాధింపబడుతుంది. వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన 12 సంవత్సరాల కార్యక్రమాన్ని 1967 నాటికల్లా పూర్తి చేయాలని 1956 లో నిర్ణయింపబడింది. కాని ఆ లక్ష్యాలు అనుకొన్న దానికంటేముందే, వేసుకొన్న అంచనాల కంటే యెక్కువగానే సాధింపబడవచ్చును.

సాంస్కృతిక నిర్మాణంలోగూడా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధింపబడింది. మున్ముందు మరింత ఎక్కువ అభివృద్ధి సాధింపబడుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు కూడా బాగా పెరిగాయి. ఇప్పుడు జరుగుతున్న ఆర్థిక సాంస్కృతికాభివృద్ధి ఫలితంగా జీవన ప్రమాణాలు, ఇకముందు మరింతగా పెంపొందుతాయి.

నూతన సమాజ వైతాళికులు ప్రజా కమ్యూన్ల స్థాపకులు

— చౌ ఎన్-లై ప్రసంగం

ప్రజాకమ్యూన్లు శైశవావస్థలో కూడా వాటి మహత్తర శక్తిని ప్రదర్శించాయని ప్రధాని చౌ ఎన్-లై ఆగస్టు 26వ తేదీన జాతీయ ప్రజా కాంగ్రెసు స్థాయీ సంఘం విస్తృత సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కమ్యూన్ల ఘటన, వాటి అభివృద్ధి ఒక మహత్తర విశేషమని ఆయనఅన్నారు.

గత ఆరు మాసాల కాలంలోనూ, [illegible] కాలాలలోనూ, జాతీయార్థిక రంగంలో వచ్చిన బ్రహ్మాండమైన అభివృద్ధికీ, ప్రజాకమ్యూన్ల స్థాపనకూ అవినాభావ సంబంధం ఉన్నదని చౌ-ఎన్-లై చెప్పారు. దేశమంతటా యీ ప్రజా కమ్యూన్లు రైతులలో అధిక సంఖ్యాకుల ఆకాంక్షల ననుసరించి నెలకొల్పబడ్డాయి.

గత సంవత్సరం కలిగిన అపూర్వాభివృద్ధి ఫలితంగా చైనాదేశపు ధాన్యోత్పత్తి అంతకుపూర్వపు సంవత్సరంకంటే 35 శాతం హెచ్చింది. పత్తిఉత్పత్తి 28 శాతము, ఆధునిక యంత్రపరికరాలతో చేయబడిన ఉక్కు ఉత్పత్తి 49.5 శాతము పెరిగాయి.

గడ్డుకాలంలో కమ్యూన్ల పాత్ర

ఈ సంవత్సరం వరదలు మొదలైన ప్రకృతి ప్రమాదాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాట సందర్భంలో ప్రజాకమ్యూన్లశక్తి యెంతటి మహత్తరమైనదో రుజువయిందని ప్రధాని చౌ-ఎన్-లై ఉద్ఘాటించారు. మొత్తం 850 లక్షల ఎకరాల సేద్యపు భూమి, అనగా చైనాదేశపు మొత్తం సేద్యపు భూమిలో దాదాపు మూడవ వంతు భూమి యీ సంవత్సరం వరదలు, అనావృష్టి, చీడ మొదలైన ప్రమాదాలకు గురిఅయింది. అనావృష్టికి గురిఅయిన 582 లక్షల ఎకరాల భూమిలో దాదాపు మూడింట రెండువంతుల భూమిలో రైతులు ఇతర విధాల నీరుపెట్టి సేద్యాన్ని [illegible]. ఇలా లక్షలాది రైతులు ప్రకృతి వ్యతిరేకంగా తీవ్రపోరాటాన్ని జరిపారు.

రైతులు వ్యవసాయోత్పత్తిలో [illegible] కల్పించిన ప్రజా కమ్యూన్ల ఫలితంగా చైనా యీ సంవత్సరం మొత్తం 695 లక్షల టన్నులపంటను ముఖ్యంగా గోధుమ, ముతక ధాన్యాలు, తొలి ధాన్యపు పంటలనుసాధించుకొన్నది. అనగా, పంటవృద్ధిగా పండిన గత సంవత్సరం కంటే 14 లక్షల టన్నులు అధికమన్నమాట. వరదలు మొదలైన ప్రకృతి ప్రమాదాలు వాటిల్లిన చోట ఇలా పంట అధికంగా సాధింపబడింది.

"అభివృద్ధి పొందుతున్న పరిస్థితుల అనివార్య పర్యవసానమే ప్రజా కమ్యూన్ల స్థాపన" అని ప్రధాని తెలియజేశారు. 50 కోట్లమంది ప్రజల ఆకాంక్షల ననుసరించి ప్రజాకమ్యూన్లు స్థాపింపబడ్డాయి. సహకార సంఘ నిర్మాణస్థాయిలో వారికి సంతృప్తి కలగలేదు. తమ కృషికి మరింత యెక్కు

(మిగతా 6వ పేజీలో)

విశాలాంధ్ర

అంటువ్యాధుల నిర్మూలన: ఆరోగ్య భాగ్య సాధన

చైనా విముక్తి చెందిన తర్వాత ఈ పది ఏళ్లలోను, ప్రజల ఆరోగ్యం నానాటికీ పెంపొందుతున్నది. ఆరోగ్య సౌకర్యాలు పెంపొందుతున్నాయి. ఇదివరలో ప్రబలంగా వున్న వ్యాధులు క్రమంగా తగ్గిపోతున్నాయి.

చైనాలోని పరిశ్రమల గనులలోని కార్మికుల వద్ద కార్మిక భీమా పద్ధతి అమలు జరుపబడుతున్నది. దీనిమూలంగా వారికి ఉచిత వైద్య సహాయం, ఆసుపత్రులలో ఉచితంగా చేరే అవకాశం లభిస్తుంది.

స్త్రీ కార్మికులందరికీ 56 రోజుల ప్రసూతి సెలవు లభిస్తుంది. ఈ 56 రోజులకు జీతం కూడా ఇస్తారు.

ప్రభుత్వ అధికార్లు [illegible] నిచేసే కార్మికులందరికీ కూడా ఉచిత వైద్యసహాయం లభిస్తున్నది.

ప్రతి [illegible] ఒక ఆసుపత్రి, ప్రతికమ్యూనుకూ ఒక వైద్యకేంద్రం, ఉంది. 50 కోట్ల గ్రామీణ ప్రజానీకానికి ఈ సౌకర్యం లభిస్తుంది. రైతు స్త్రీల [illegible] వార్డులను నెలకొల్పారు.

1949 తర్వాత యిప్పటికి శిశు మరణాల సంఖ్య 100కి 60 తగ్గింది.

విముక్తికి పూర్వం పరిస్థితి దీనికి చాలాభిన్నంగా ఉండేది. జబ్బు పడటం మూలంగా కల్గిన ఆర్థిక భారం కారణ [illegible] వికరీతంగా [illegible] కార్మికులు పనిచేస్తూనే [illegible] జబ్బుచేసిందని తెలిసినా, వైద్య సహాయం పొందడం వారికి అసాధ్యమయేది. [illegible] జబ్బు చేసిందని తెలిసే, [illegible] నుండి తీసివేస్తారని భయంతో చెప్పుకొనేవారు కాదు. కార్మిక స్త్రీలు, [illegible] పనిచేసే మహిళలు, [illegible] అటువంటి, పెండ్లి అయిన సంగతి చెప్పుకొనేవారు కారు. అలా చెప్తే [illegible] నుండి తీసివేసేవారు.

1949 విముక్తి తర్వాత ఈ క్రింది విషయాలకు ఆధారం చేసుకొని, ప్రజారోగ్య విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ రూపొందించింది.

(1) శ్రామికజీవుల అవసరాలను తీర్చటం (2) వ్యాధి నిరోధానికి ముందుగా జాగ్రత్తపడటానికి ఎక్కువ ప్రాముఖ్యం (3) దేశవ్యాప్తంగా పెద్దపెట్టున ఆరోగ్య ఉద్యమాలు ప్రణాళికాబద్ధంగా [illegible] ప్రజారోగ్యాన్ని పెంపొందించుట (4) ఆధునిక వైద్యంలో శిక్షణ పొందినవారికి, ప్రాచీన సాంప్రదాయ వైద్యంలో శిక్షణ పొందినవారికీ మధ్య సహకారాన్ని ప్రోత్సహించుట

1958 సంవత్సరాంతానికి చైనాలో 4,40,000 పడకలు ఆధునిక వైద్య [illegible] వున్నాయి. విముక్తికి పూర్వం కన్నా సుమారు [illegible] రెట్లు ఎక్కువ. ఇది ఇదంతా కాక గ్రామీణ వైద్యశాలలు వున్నాయి. విముక్తికి పూర్వంకన్నా ఇది ఆరురెట్లుఎక్కువ. వైద్యశాలల్లో పిల్లల పడకలు ఇరవై రెట్లు పెరిగాయి.

విముక్తికి పూర్వం [illegible] జాతులు నివసించే ప్రాంతంలో అసలు వైద్య సౌకర్యాలే లేవు. ఇప్పుడు 14,000 వైద్యశాలలు, వైద్య కేంద్రాలు వున్నాయి. [illegible] ప్రజలు [illegible] వేగంతో [illegible] ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. ఇన్నర్ మంగోలియా అటానమస్ రీజియన్‌లో మంగోలియా జాతి ప్రజలు 1950లో 8,40,000నుండి గతసంవత్సరానికి 11,40,000కి పెరిగారు.

గత దశాబ్దంలో వైద్యకళాశాలల నుండి దాదాపు 40 వేల మంది విద్యార్థులు పట్టభద్రులయ్యారు. విముక్తికి పూర్వం ఇరవై ఏళ్లలో ఉత్తీర్ణులయిన వైద్యపట్టభద్రుల కన్నా [illegible] రెట్లకు పైగా వుంది. ఈ సంఖ్య ఇంటర్మీడియట్ మెడికల్ స్కూళ్ళ విద్యార్థులు సంవత్సరానికి 15 వేల మంది చొప్పున ఉత్తీర్ణులవుతున్నారు. ప్రాచీన వైద్య విధానంలో శిక్షణ పొందుతున్నవారు వేలకొలది ఉన్నారు. చాలా ఆస్పత్రుల్లోనూ, కళాశాలల్లోనూ సాంప్రదాయ వైద్య పరిశోధనా కేంద్రాలు, శాఖలు నెలకొల్పబడ్డాయి.

విముక్తికి పూర్వం 100కి 70 నుండి 80 వరకు ఆధునిక వైద్య పరికరాలు, మందులు దిగుమతిచేసుకొనేది చైనా. చైనాకు కావలసిన మందులు, వైద్య పరికరాల్లో ఈనాడు 100కి 80 పాళ్ళు చైనాలోనే [illegible], మెడికల్ ఆపరేటస్ పరికరాలు తయారవుతున్నాయి. విముక్తికి పూర్వం చైనాలో పెన్సిలిన్ తయారయ్యేదే కాదు. ఈనాడు పెన్సిలిన్, [illegible] ఇతర క్రిమి [illegible] తయారవుతున్నాయి.

[illegible] వ్యాధి ఇదివరలో [illegible] ఇప్పుడు ఆధునిక [illegible] వైద్యులకు [illegible] వైద్యశాలలమధ్య [illegible] ఏర్పడుతున్నాయి. [illegible] ఇప్పుడు [illegible]

(మిగతా 6వ పేజీలో)

అధికోత్పత్తి: ఆహార స్వయంసమృద్ధితో కలకల లాడుతున్న గ్రామీణప్రాంతం

గతసంవత్సరం చైనాలో ధాన్యపు తలసరి ఉత్పత్తి 847 పౌన్లు కిలోగ్రాములకు పెరిగింది. 1949 లో తలసరి ఉత్పత్తి 440 పౌన్లు మాత్రమే ఉంటుండేది. ఇదేకాలంలో చైనా జనాభా పది కోట్లు పెరిగింది.

1958 లో మొత్తం ధాన్యోత్పత్తి 25 కోట్ల టన్నులకు, అనగా 1949 కంటే 1.8 రెట్లు, 1957 కంటే 35 శాతం పెంపొందింది. అమెరికాలోని మొత్తం ఉత్పత్తి పెరుగుదలతో పోల్చి చూచినట్లయితే 1949-1958 మధ్య చైనా వ్యవసాయోత్పత్తి పెరుగుదల 282 శాతం అధికంగా ఉన్నది.

[illegible] పత్తి ఉత్పత్తి 1958లో 21 లక్షల టన్నులకు, 1947 కంటే 4.7 రెట్లు పెరిగింది. [illegible] పత్తి ఉత్పత్తి పెరుగుదలకు విషయం తీసుకొన్నట్లయితే చైనా అనేక పెద్ద పెట్టుబడిదారీ దేశాలను మించిపోయింది. ఈ సమయంలో అమెరికాలో పత్తి ఉత్పత్తి 28.1 శాతం తగ్గిపోయింది.

నూనె గింజల పంట, [illegible] ఉత్పత్తికి [illegible] లాంటి మరికొన్ని ముఖ్యమైన పంటలు కూడా యీ సమయంలో బాగా అభివృద్ధిని పొందాయి. 1958లో వ్యవసాయ వస్తువులు, దానికి సంబంధించిన యితర వస్తువుల ఉత్పత్తి విలువ 1949 కంటే 2.8 రెట్లు పెంపొందింది.

పెట్టుబడిదారీ దేశాలలోని అభివృద్ధినిరోధక పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నట్లుగాక యీ సంవత్సరం చైనాలో వ్యవసాయం గత సంవత్సరం లాగానే అభివృద్ధిని పొందుతున్నది. సేద్యపు భూమి పరిమితంగానే, అనేక ప్రాంతాలు అతివృష్టి, అనావృష్టులకు గురి అయినా గోధుమ, వరితో సహా వేసవి పంటలు ఈ సంవత్సరం అధికంగానే పండాయి. పత్తి, ధాన్యాల ఉత్పత్తి ఇంకా పదిశాతం అధికం చేయవలెనని ప్రణాళిక నిర్దేశిస్తున్నది.

అనేక సంవత్సరాలుగా చైనాదేశపు వ్యవసాయం నిర్లక్ష్యం, క్షీణింపబడి పోయినది. ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

1949లో చైనా రిపబ్లిక్ ఆవిర్భావంలో వచ్చిన మార్పు, పెరిగిపోతున్న దాని జనాభాకవసరమైన ఆహారాన్ని, [illegible] చివరికి ఎలాగైనా [illegible] పోతుందని అమెరికన్ సామ్రాజ్యవాదులు అన్నారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక (1958-1962) చివరి సంవత్సరం కోసం నిర్దేశింపబడిన ధాన్యోత్పత్తి లక్ష్యాలు గత సంవత్సరమే, అనగా నాలుగు సంవత్సరాలు ముందే సాధింపబడ్డాయి. ఈ మధ్యజరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పీనరీ సమావేశం, ఇతర ప్రధాన వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి విషయంలో గూడా లక్ష్యాలు మూడు సంవత్సరాలు ముందుగానే సాధింపబడతాయని తెలియజేసింది. ఇప్పుడు పేర్కొనబడిన 12 సంవత్సరాల కార్యక్రమం (1956-1967) అనుకొన్న దానికంటే ముందుగానే పూర్తవుతుందని భావింపబడు తున్నది.

ధాన్యం ఉత్పత్తి 1955 కంటే 2½ రెట్లు పెరిగేటట్లు, పత్తి ఉత్పత్తి మూడింతలకు పెరిగేందుకు యూనిట్ ఒక్కింటికి పంట ఉత్పత్తి మరింత పెంచటానికి ప్రణాళిక ఉద్దేశిస్తున్నది.

చైనాను ఇతర దేశాలతో పోల్చి చూచినట్లయితే యెక్కువగా యంత్ర పరికరాలు, రసాయనిక ఎరువులు లేకపోయినా, సేద్యపు భూమి కొద్దిగానే పెరిగినా, అది వ్యవసాయోత్పత్తిని బాగా పెంపొందింపచేయగలిగింది. వ్యవసాయాన్ని పెద్దపెట్టున కొనసాగించడం ద్వారాను, ఉత్తమమైన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించుట ద్వారాను యూనిట్ ఒక్కింటికి ఉత్పత్తిని పెంపొందజేయడంవల్ల ఇది సాధ్యమయింది. 1958లో హెక్టరు ఒక్కింటికి ధాన్యోత్పత్తి 2,056 టన్నులకు పెరిగింది. 1949లో హెక్టరు ఒక్కింటికి ధాన్యోత్పత్తి 1,064 టన్నులే ఉండేది.

సహకార వ్యవసాయం — కమ్యూన్లు

చైనాదేశపు వ్యవసాయోద్యమంలోని ప్రతిమార్పు విషయంలోనూ ధాన్యోత్పత్తి పెరుగుతూ వచ్చింది. 1952లో [illegible] పరస్పర సహాయక దళాలు స్థాపించబడినప్పుడు ధాన్యోత్పత్తి 1,93,50,000 టన్నులు పెరిగింది. అంతకుపూర్వంవున్న మూడు సంవత్సరాల సాలీనా పెరుగుదలకంటే ఆ సంవత్సరపు సాలీనా పెరుగుదల అధికమయింది. 1956లో పరిపూర్ణమైన సోషలిస్టు సహకారసంఘాలు స్థాపింపబడినప్పుడు దేశం విపరీతమైన వరదలకు గురి అయినప్పటికీ కూడా ధాన్యోత్పత్తి 77 లక్షల టన్నులు పెరిగింది. 1958లో ప్రజాకమ్యూన్లు వెలసినప్పుడు ధాన్యోత్పత్తి 650 లక్షల టన్నులు పెరిగింది. అనగా మొదటి పంచవర్ష ప్రణాళికాకాలం అంతటిలో వచ్చిన పెరుగుదలకంటే రెండింతలు పెరుగుదలన్నమాట. ఈ పెరుగుదల బ్రిటన్, జపాన్, పశ్చిమజర్మనీలలో మొత్తంగా ఉత్పత్తి అయినదానికి సరిసమానం.

[illegible] 'పెట్టుబడిదారీ' విధానం, భూస్వామ్య [illegible] సంకెళ్ళనుండి విముక్తులైన చైనాదేశపు 50 కోట్ల రైతులు తమ భూముల [illegible] వ్యవసాయ సహకార సంఘాలలో సంఘటిత మయ్యారు. ఆ తర్వాత ప్రజాకమ్యూన్లను స్థాపించుకొని పెద్దపెట్టున వ్యవసాయంచేస్తూ ఉత్పాదక శక్తిని పెంపొందచేస్తున్నారు.

ప్రజాకమ్యూన్లు [illegible] ప్రాముఖ్యాన్ని అమెరికన్ సామ్రాజ్యవాదులు [illegible] ఎంతో భయంతో [illegible]. కాని వాస్తవ విషయాలు వేరుగా ఉన్నాయి. రైతులు ఎంతో ఉత్సాహంతో నెలకొల్పుకొన్న ప్రజా కమ్యూన్లు ఇప్పుడు సుస్థిరంగా సంఘటితమయ్యాయి. వ్యవసాయం, వ్యవసాయానికి సంబంధించిన ఇతర విషయాలు, పశుసంపద, మత్స్యపరిశ్రమ, వ్యాపారం, విద్య, యాంత్రీకరణ మొదలైన సమస్త రంగాలలో అభివృద్ధి చెంది ప్రజల జీవన పరిస్థితులు బాగుపడడం ప్రజాకమ్యూన్ల ప్రాశస్త్యానికి గట్టి తార్కాణం. చైనా దేశపు 50 కోట్ల రైతులు యింతటి ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు [illegible].

ప్రజాకమ్యూన్ల నిర్మాణంతో 1958లో నీటి వసతుల నిర్మాణం కోసం ప్రజాఉద్యమంలో ఒక నూతన దశ ప్రారంభమయింది. అనేక పెద్ద ప్రాజెక్టులు, ముఖ్యంగా కోట్లాది ఘనపుమీటర్ల నీరు నిలవ ఉండగల రిజర్వాయర్లు నిర్మింపబడ్డాయి. పూర్వపు సహకార సంఘాలు వాటిని నిర్మించలేక పోయాయి. మొత్తం మీద అన్ని ప్రాంతాల్లో సేద్యానికి వీలుగా ఉండేటట్లు నీటివసతులు నిర్మింపబడ్డాయి.

1957 లో సాగులోవున్న భూమి 31 శాతం ఉండేది. 1958 నాటికి అది 59½ శాతానికి పెరిగింది. ఈ సంవత్సరం అనేక ప్రాంతాలు అనావృష్టికి గురి అయ్యాయి. కాని ప్రజాకమ్యూన్లు యీ నీటివసతులను ఉపయోగించి 1958 నాటి సమృద్ధికరమైన పంట కంటే యెక్కువగా పండించాయి.

ప్రజాకమ్యూన్లు [illegible] విషయంలో కూడా విజయాన్ని పొందాయి. 1958 లో 13 కోట్ల 32 లక్షల ఎకరాల సేద్యపు భూమి ఏడు లేదా ఎనిమిది అంగుళాల లోతువరకు దున్నబడింది. కొన్ని భూములు దాదాపు ఒక అడుగు వరకు దున్నబడ్డాయి. లోతుగా దున్ని, ఎక్కువగా ఎరువులు వేయడంవల్ల పంటలు బ్రహ్మాండంగా పెరిగాయి.

భూమిని సద్వినియోగం చేయడానికి 1958 లో పెద్ద పెట్టున ప్రజాఉద్యమం కొనసాగింది. ప్రజాకమ్యూన్లు కొద్ది మాసాల్లో దాదాపు సేద్యపు భూమినంతటినీ సర్వే చేశాయి. లాభకరమైన పద్ధతిని పంటలు పండించడానికి పథకాలను తయారుచేశాయి.

చైనాదేశ కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానం ఫలితంగా వ్యవసాయ రంగంలో ఇటువంటి విజయాలు సాధ్యమయ్యాయి. ప్రజలు చొరవతీసుకొని, కొత్తవిషయాలు కనిపెట్టడాన్ని పార్టీ ప్రోత్సహించ సాగింది. ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను గురించి ప్రజలు పూర్తిగా చర్చించేట్లు చేసింది.



భారత ప్రభుత్వాధినేతలతో చైనా ప్రధాని

[illegible] పాయాన్ని నిర్వహించడం మొదలైన పద్ధతులు అమలుజరుప బడ్డాయి.

వ్యవసాయ పనిముట్లను, ఎరువులను ఉత్పత్తిచేసే చిన్న ఫ్యాక్టరీలు వేలకొలది నిర్మింపబడ్డాయి.

ప్రజాకమ్యూన్ల ఫలితంగా గ్రామీణ జీవితం పూర్తిగా మారిపోయింది. స్త్రీలు తమ బిడ్డలను శిశు సంరక్షణాలయాలు, కిండర్‌గార్టెన్లలో వదిలి నిశ్చింతగా పొలంపనికి వెళ్ళగలుగుతున్నారు. ప్రజా భోజనాలయాలు స్థాపించబడడంవల్ల వంటపని కూడా తప్పుతున్నది. ఈనాడు స్త్రీలు పురుషులతో సమానంగా వేతనాలను పొందుతూ, బాధ్యతగల ఉద్యోగాలను నిర్వహిస్తున్నారు.

ఉత్పత్తి పెంపొందుతున్న కొలది రైతుల ఆదాయం ప్రతిసంవత్సరం పెరుగుతూ వస్తున్నది. వారి జీవనప్రమాణాలు కూడా హెచ్చుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో చిల్లర అమ్మకాలు 1957 కంటె 1958 లో 23.4 శాతం పెరిగాయి. పూర్వం గ్రామీణ ప్రాంతాల్లో అపురూప వస్తువులుగా భావింపబడుతూ ఉండిన అల్లిక గుడ్డలు, రబ్బరు మడమల బూట్లు, [illegible], సిగరెట్లు మొదలైనవి ఇప్పుడు విరివిగా లభిస్తున్నాయి.

వ్యవసాయోత్పత్తి విలువతో పోల్చి చూచినట్లయితే వ్యవసాయపు పన్ను 1955 లో 6.4 శాతం ఉంటుండేది. 1958 లో అది 4.9 శాతానికి తగ్గిపోయింది. అధికంగా చేయబడిన ఉత్పత్తిపైన [illegible] పన్ను విధించబడదంటూ 1955 లో చేయబడిన నిర్ణయఫలితంగా యీ తగ్గుదల వచ్చింది. వ్యవసాయ వస్తువుల [illegible] యెక్కువధరలు ఇవ్వడంవల్లా ఉత్పత్తి చేయబడిన వస్తువుల ధరలు తగ్గింపబడడంవల్లా వ్యవసాయవస్తువుల ధరలకూ, ఉత్పత్తిచేయబడిన వస్తువుల ధరలకూ మధ్య ఉండే తేడా 1952-1958 మధ్య 19 శాతం తగ్గి, రైతుల ఆదాయం హెచ్చింది.

ద్వితీయ ప్రణాళిక తుది సంవత్సరం 1962 నాటి లక్ష్యాలు

1959 లోనే పూర్తవుతున్నాయి



సంఖ్యలో సౌఖ్యంలో ఉత్పత్తిశక్తిలో అపూర్వాభివృద్ధి చెందుతున్న కార్మికులు

1949 లో చైనాప్రజారిపబ్లిక్ స్థాపింపబడడానికి పూర్వం చైనా కార్మికులు, సామ్రాజ్యవాదులు, భూస్వామ్యవర్గాలు, పెట్టుబడిదారులచేత దారుణంగా దోపిడీచేయబడుతుండే వారు. ఉదయం మొదలుకొని రాత్రి వరకు కష్టపడి పనిచేసినా సరిపోయేంత తిండి, గుడ్డ లభించేవి కావు. 1948 లో క్వొమింగ్‌టాంగ్ పరిపాలనక్రింద నిత్యవినియోగవస్తువుల ధరలు, జపాను దురాక్రమణకు వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభంకాక ముందటి ధరలకు 6 కోట్లరెట్లకు పెరిగిపోయాయి. షాంఘైలో 1936 లో 1.24 యువాన్లు ఖరీదుచేసే వస్తువు 1948 ఆగస్టులో 1 కోటి యువాన్లకు పెరిగిపోయింది. ముఖ్యంగా విముక్తికి ముందు ద్రవ్యోల్బణం మరీ భయంకరంగా తయారయింది. 9 మాసాల్లో ధరలు 17 కోట్ల రెట్లు పెరిగిపోయాయి. ఆ రోజుల్లో కార్మికుల జీవితానికి యేలాంటి భద్రతా ఉండేది కాదు.

విముక్తి తర్వాత ప్రజా ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ఆదాయ వ్యయాలను సరిచేయడానికీ, నిత్య వినియోగ వస్తువుల ధరలను స్థిరపర్చడానికీ చర్యలను తీసుకొన్నది. కాలక్రమేణా ఆర్థిక రంగంలో అభివృద్ధి రావడంతోపాటు కార్మికుల వేతనాలు క్రమంగా పెరిగాయి. 1952 లో చైనా మొత్తం మీద కార్మికుల వేతనాలు 1949 కంటే సగటున 60 - 120 శాతం పెరిగాయి. 1957 లో 1952 నాటికంటే 42.8 శాతం అధికమయ్యాయి.

పూర్వ సమాజంయొక్క అవశేషమైన నిరుద్యోగం, సోషలిస్టు వ్యవస్థ సంఘటితపడి, జాతీయార్థిక రంగం అభివృద్ధి చెందడంతో పూర్తిగా మటుమాయమైపోయింది. వేతనాలు అధికం కావడంతో పూర్వపు దారిద్ర్యం అంతరించిపోయింది. పెకింగ్ పశ్చిమాన ఉన్న గనుల పట్టణం [illegible] లో 328 కార్మిక కుటుంబాల విషయం పరిశీలించగా 1949 కి పూర్వం ఆ కుటుంబాల్లో 11 చేతిగడియారాలు, 24 పెద్దగడియారాలు, రెండు రేడియోలు మాత్రమే ఉండేవని తేలింది. కాని 1957 [illegible] ఆ కుటుంబాలకు 70 చేతిగడియారాలు, 206 పెద్దగడియారాలు, 80 రేడియోలు, 81 సైకిళ్లు, 19 కుట్టుమిషన్లు చేకూరాయి. ఒక ముసలి కార్మికుడు తన సంతృప్తిని ఈ విధంగా ప్రకటించాడు "గనినుండి తిరిగి వస్తూనే కాంగ్ (వెచ్చనిపడక) పైన కూర్చొని, రేడియోను వింటూ పిల్లల [illegible] చూస్తూ [illegible] యెంతో ఆనందంగా ఉంటుంది. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పూర్వపు [illegible] పోయినట్లయితే ఇటువంటి ఆనందదాయక జీవితం లభించి ఉండేదికాదు."

కార్మికులకు భీమా సౌకర్యాలు

చైనా దేశంలో కార్మికులకు వృద్ధాప్య, అనారోగ్య, ఆకస్మిక భీమా సౌకర్యాలు వివిధగా కల్పించబడుతున్నాయి. ఇప్పుడు చైనాలో మూడు రకాల భీమా పద్ధతులు ఉన్నాయి. ఫ్యాక్టరీలు, గనులు, రైల్వేలు మొ

(మిగతా 6వ పేజీలో)



యంత్రనిర్మాణంలో, పారిశ్రామికోత్పత్తిలో అద్వితీయపురోగమనం

ఎనభైశాతం యంత్రాలు దేశంలోనే తయారీ

సామ్రాజ్యవాదుల దోపిడీకి నలిగిపోయి చైనా పారిశ్రామికంగా చాలా వెనకబడివున్నది అంతర్యుద్ధంలో వున్న పరిశ్రమలుకూడా దెబ్బతిన్నవి ఐనా నవచైనా అతివేగంగా పారిశ్రామికాభివృద్ధిలోనూ, యంత్రపరిశ్రమల నిర్మాణంలోనూ స్వతంత్రశక్తిని సాధించుకుంటోంది



సోవియట్ సహాయంతో చైనా నెలకొల్పుతున్న మొదటి అణుశక్తి కేంద్రం

వెనకబడిన దేశాలు రాజకీయ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకునేందుకు, జాతీయ పునర్నిర్మాణంలో పురోగమించేందుకు యంత్ర పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరం

నవచైనా ఆ లక్ష్యాన్ని త్వరితంగా సాధించడానికి పూనుకున్నది గతంలో యంత్ర నిర్మాణ శక్తి, పారిశ్రామికాభివృద్ధి బహుకొద్దిగా వుండేవి అవీ యుద్ధంలో ధ్వంసం అయిపోయి వున్నాయి అందువల్ల నవచైనా పురోగమించింది

ఈ పురోగమనంలో సోషలిస్టు దేశాలూ, ముఖ్యంగా సోవియట్ యూనియన్ తన యంత్రాలను, నిపుణులనూ పూర్తిగా చైనా అభివృద్ధికి అందించాయి

మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో చైనా తనకు అవసరమైన యంత్రాలను ఎక్కువగా విదేశాల నుంచే తెచ్చుకోవలసి వచ్చేది కాని 1958 నాటికి నూరింట 80 యంత్రాలను, భారీయంత్రాలూ అత్యంత ఆధునికమైనవి కూడా — చైనా స్వయంగా తయారుచేసుకోగలుగుతోంది

ఇంజనీరింగు పరిశ్రమలో నిపుణులు, ఇంజనీర్లు బాగా తర్ఫీదు పొందడం వల్ల యంత్రనిర్మాణ శక్తికి అభివృద్ధి కావడానికి వీలు కలుగుతోంది 1958 నాటికి 80 లక్షలమంది ఇంజనీర్లూ సాంకేతిక నిపుణులు చైనాలో తయారయ్యారు నవచైనా అవతరించక పూర్వం వున్న సంఖ్యకు ఇది పదింతలు

మొదటి ప్రణాళికా కాలంలో సాలీనా యంత్రనిర్మాణశక్తి 80 శాతం అభివృద్ధి కాగా ఒక్క 1958 లోనే రెండున్నర రెట్లు పెరిగింది ఆ సంవత్సరం చైనాలో 50 వేల యంత్రాలు, యంత్ర పనిముట్లు తయారయ్యాయి అంతకు క్రితం సంవత్సరం మీద 79 శాతం అధికం వంద సంవత్సరాల యంత్ర నిర్మాణ అనుభవంగల బ్రిటన్‌లో ఆ సంవత్సరం తయారైన యంత్రాలకంటె నిరుడు చైనాలో తయారైన వాటిసంఖ్య అరవంతు మాత్రమే తక్కువ 1949 నాటి ఉత్పత్తితో పోల్చితే 40 రెట్లు అధికం

ఈనాడు చైనా జెట్ విమానాలు తయారుచేసుకోగలుగుతోంది స్టీం ఇంజన్లూ, ఆయిల్ ఇంజన్లూ, ట్రాక్టర్లు, మోటారు కార్లు, ఓడలు, రేడియో ఎలక్ట్రానిక్ యంత్రాలూ తయారు చేసుకుంటోంది

దేశంలో తయారైన పరికరాలతోనే ఉక్కు యంత్రాలను, విద్యుచ్ఛక్తి యంత్రాలను, బొగ్గు యంత్రాలను, నూనె శుద్ధి కర్మాగారాలను, రసాయనిక పరిశ్రమలను నవచైనా యీ పదేళ్ళ ప్రాయంలోనే నిర్మించుకోగలుగుతోంది

ఖనిజయంత్రాలను, విద్యుచ్ఛక్తి యంత్రాలనూ భారీ ఎత్తుగా ఉత్పత్తిచేయగలుగుతోంది మొదటి ప్రణాళికా కాలం అంతటా నిర్మించిన అన్ని యంత్రాలను నిరుడు ఒక్క సంవత్సరంలోనే నిర్మించుకున్నది 10 లక్షల కిలోవాట్లశక్తి నివ్వగల పరికరాలను యీ ఒక్క సంవత్సరంలో తయారుచేస్తోంది గత 12 సంవత్సరాల్లో బ్రిటన్ సాలీనా ఉత్పత్తికి యిది అయిదు రెట్లు అధికం

చైనా సంవత్సరానికి 9 లక్షల టన్నుల ఇనుము ఉత్పత్తి చేయగల కొలిమిలను తయారు చేసుకుంటోంది వీటిలో 75 వేల కిలోవాట్ల విద్యుదుత్పత్తి చేయగల యంత్రాలను, అవిటిలో 50 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి చేయగల యంత్రాలను తయారు చేసుకుంటోంది

ఈ సంవత్సరం మొదటి 8 మాసాల్లోనే ఏటా 40 లక్షల టన్నుల ఇనుము, 20 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తిచేయగల యంత్రాలను చైనా తయారు చేసింది

యంత్రాల నిర్మాణ శక్తినీ, పరిశ్రమలనూ అభివృద్ధి చేసుకోవడంలో చైనా కొన్ని సూత్రాలనూ విధానాలనూ పాటిస్తోంది ఏది ముందు, ఏది వెనక అనే దానితో నిమిత్తంలేకుండా భారీపరిశ్రమలనూ, మధ్యతరహా పరిశ్రమలనూ, చిన్నపరిశ్రమలనూ అందుకు అవసరమైన యంత్ర నిర్మాణశక్తినీ ఒకేసారి అభివృద్ధిచేస్తోంది ఈ పరిశ్రమలనూ కర్మాగారాలనూ దేశం నలుమూలలా సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేయడానికి పూనుకుంటోంది ఒక్క టిబెట్‌ను మినహాయిస్తే మిగతా అన్ని రాష్ట్రాలూ నేడు ఇనుము, ఉక్కు కర్మాగారాలను నిర్మించుకొన్నాయి విద్యుదుత్పత్తి పరికరాలు కూడా దేశవ్యాప్తంగా కేవలం షాంఘైలోనూ హార్బిన్‌లోనూ మాత్రమే తయారయ్యేవి ఈనాడు 15 రాష్ట్రాల్లో యీ పరికరాలు తయారుచేసుకుంటున్నాయి

వికేంద్రీకరణ సిద్ధాంతంపై ఆధారపడి, స్థానిక చొరవ కలిగించి చిన్న చిన్న ఇనుము ఉక్కు కొలిములను పెట్టించడంలో చైనా పొరపాటు చేసిందని విమర్శలు వస్తున్నాయి సరుకు చాలా అవసరం ఉండగా పెద్ద ఎత్తున వనరులు కలసిన అవసరం వున్న దేశానికి అటువంటి ప్రాముఖ్యతను గుర్తించక పోవడం పొరపాటు అని చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఖండించారు

ఇప్పుడు ఖర్చుపెట్టిన మొత్తంకంటే ఎక్కువ మొత్తాన్ని పెద్ద కర్మాగారాలకే ఖర్చు పెట్టి వుంటే నిరుడు తయారుచేసిన ఇనుమును సమాన సంవత్సరాల్లోకూడా తయారుచేయడానికి వీలుండేది కాదని అంటున్నారు దుక్కి ఇనుము తయారుచేసే చిన్న కొలిముల పరిమాణం పెద్ద కొలిముల పరిమాణానికి రెట్టింపు ఉన్నది ఏటా ఒక కోటి టన్నుల దుక్కి ఇనుమును యీ చిన్న కొలిములే తయారు చేయగలుగుతున్నాయి

ఈవిధంగా అన్నివిధాలా నవచైనా తనకాళ్ళమీద తాను నిలబడగల పారిశ్రామిక శక్తిని అతికాలంలోనే నిర్మించుకుంటోంది

రోడ్డు, రైలు, నౌకా, విమాన యానంలో పురోభివృద్ధి

పది సంవత్సరాల ప్రాయంలో నవచైనా తన రోడ్డు, నౌకా, విమాన, రైలు ప్రయాణ రవాణా సదుపాయాలను చాలా అభివృద్ధి చేసుకుంది ముఖ్యంగా 1958 లో యీ అభివృద్ధి ఒక పెద్ద అంగవేసింది

రోడ్డు రవాణా

గత పదేళ్లలోనూ అయిదింతలుగా చైనాలో రోడ్డు నిర్మాణ అభివృద్ధి చెందింది 1918 నుండి 1948 వరకు చైనాలో 81 వేల మైళ్ళ రోడ్లు నిర్మించబడ్డాయి కాని 1949 నాటికి కొమింగ్‌టాంగ్ సేనలు ధ్వంసం చేయడంవలన 47 వేల మైళ్ళ రోడ్లు మాత్రమే ప్రయాణం చేయడానికి వీలైనవిగా వున్నాయి

1949 నుండి 58 వరకూ ఏటా సగటున 20 వేల మైళ్ళ రోడు కొత్తగా నిర్మించబడ్డాయి ఒక్క 1958 వ సంవత్సరంలోనే 94 వేల మైళ్ళమేర కొత్త రోడ్ల నిర్మాణం జరిగింది ఈనాడు 2,50 000 మైళ్ళ రోడ్లు రవాణాకు, ప్రయాణానికి వీలుగా తయారై వున్నాయి

విముక్తికి పూర్వం బాగా లారీ రవాణా జరిగిన సంవత్సరంలో 82 లక్షల టన్నుల సామాగ్రిని లారీలు రవాణా చేశాయి కాని 1958 లో 17 కోట్ల 68 లక్షల టన్నుల వరకు లారీ రవాణా అభివృద్ధి చెందింది

నావికాయానం

1949 లో 48 వేల మైళ్ళ మేరకు నౌకాయాన సదుపాయాలుండేవి ఈ సదుపాయం 1959 నాటికి దాదాపు రెట్టింపు అయింది 94 వేల మైళ్ళ నౌకాయాన సదుపాయం యీనాటికి కలిగింది

నావలు, స్టీమర్లద్వారా చైనాలో 1949 నాటికి 126 లక్షల టన్నుల సామాగ్రి రవాణా జరుగుతూండగా ఆ పరిమాణం 1959 నాటికి 768 లక్షల టన్నులవరకు అభివృద్ధి అయింది

12 ఓడరేవులను నవచైనా విస్తృత పరచుకొన్నది 20 వేల మైళ్ళమేరకు విమానయానాన్ని అభివృద్ధి చేసుకొన్నది అదివరకు విమానయానం అంటూ దాదాపు శూన్యంగా వుండేది

మొత్తం నావలద్వారాగాని, రోడ్లద్వారాగాని, విమానాలద్వారాగాని రవాణా 1957 కంటె 1958 లో ఒకటిన్నర రెట్లు పెరిగింది 1959 లో ఇప్పటికి 78 శాతం ఎక్కువ రవాణా జరుగుతున్నట్లు తెలియవస్తోంది

రైల్వేల అభివృద్ధి

1958 లో చైనా 94 మెయిన్‌లైన్ల మీద 6875 మైళ్ళ రైల్వేలైన్లను నిర్మించుకోవడానికి పూనుకున్నది ఆ ఒక్క సంవత్సరమే 1487 మైళ్ళ రైలు లైనును నిర్మించుకున్నది విముక్తికి పూర్వం సాలీనా జరిగే అభివృద్ధికి యిది 6 రెట్లు ఎక్కువ

1957 కంటె రోలింగుస్టాకు 1958 లో 60 శాతం ఎక్కువైంది 57 కంటె రెట్టింపు రైలుఇంజన్లు చైనాలోనే తయారయ్యాయి సామగ్రి రవాణా 39 శాతం హెచ్చింది

రైళ్ళ రాకపోకలలో వేగం హెచ్చింది సగటున వాగన్లు చేరవేసే సామాగ్రి బరువు హెచ్చింది పెకింగ్ నుండి షాంఘైకు సుమారు 800 మైళ్లు దూరంవుంది 1957లో పెకింగ్‌నుండి షాంఘై రావడానికి రైలు ప్రయాణీకులకు 36 గం 46 నిమిషాలు పట్టేది 1958 లో 28 గం 18 నిమిషాల్లోనే రైళ్ళు ఆదూరాన్ని చేరుతున్నాయి వ్యాగను ఒక్కంటికి 1957 లో సగటు చేరవేత 84 7 టన్నులుండగా 1958 లో అది 87 6 టన్నులైంది నైపుణ్యం అభివృద్ధి అవుతున్నందుకు చిహ్నంయిది

రైల్వేలను నిర్మాణంలో ప్రజల సహకారం అపారంగా ప్రభుత్వానికి లభిస్తోంది పెకింగ్ కాంటన్ల మధ్య 200 మైళ్ళ పొడుగున జంట రైలు మార్గం వేయడానికి ప్రభుత్వం తలపెట్టింది ప్రజలుగాని సాంకేతిక కార్మికులుగాని 2 లక్షల మంది వరకూ పూనుకొని యీ పనిని 4 మాసాల్లో పూర్తిచేశారు

బొగ్గు ఉత్పత్తి పదేళ్ళలో పదింతల అభివృద్ధి

వందేండ్లుగా అద్వితీయస్థానం వహించిన బ్రిటన్‌ను తలదన్ని పురోగమనం

చైనాలో బొగ్గు ఉత్పత్తి 1949 కంటె పదిరెట్లు అధికంగా ఇప్పుడు జరుగుతోంది 1958 లో 18 కోట్ల టన్నులనుండి 27 కోట్ల టన్నులవరకు ఉత్పత్తి పెరిగింది ఇంత అభివృద్ధి సాధించడానికి అమెరికాకు 14 సంవత్సరాలు పట్టింది బ్రిటన్‌కు 34 సంవత్సరాలు పట్టింది

బొగ్గు ఉత్పత్తి అభివృద్ధి యీ సంవత్సరం కొనసాగుతోంది నిరుటి కంటె యీ ఏడు మొదటి 8 మాసాల్లోనూ ఉత్పత్తి 78 శాతం హెచ్చుగావుంది ఈ సంవత్సరం ఆఖరుకు 38½ కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది 27 కోట్ల టన్నుల నుండి 55 కోట్ల టన్నుల వరకు ఉత్పత్తిని పెంచడానికి అమెరికాకు 1902 వ సంవత్సరం నుండి 1905 వ సంవత్సరం వరకు పట్టింది

1949 లో 320 లక్షల టన్నుల బొగ్గు చైనాలో ఉత్పత్తి అవుతూండేది అప్పుడు చైనా ప్రపంచంలో 7 వ దేశంగా వుండేది కాని ఈ పదేళ్ళలో సోవియట్ యూనియన్, అమెరికాల తర్వాత చైనాదే అగ్రస్థానంగా వుంది వంద సంవత్సరాలపాటు బొగ్గు ఉత్పత్తిలో అద్వితీయ స్థానాన్ని అనుభవించిన బ్రిటన్‌ను నిరుడు చైనా వెనక్కు నెట్టింది బ్రిటన్‌కంటె చైనాలో నిరుడు 5 కోట్ల టన్నుల బొగ్గు అదనంగా ఉత్పత్తి అయింది

గత పది సంవత్సరాల్లో చైనా 700 కొత్త బొగ్గు పిట్‌లను తయారు చేసుకొన్నది వాటి ఉత్పత్తి శక్తి 23 కోట్ల టన్నులు 1954 నుండి 1959 వరకు ప్రతి 4 రోజులకు ఒక పిట్‌ను నిర్మించారు ప్రతి 7 రోజులకు ఒక పిట్ ఉత్పత్తి ప్రారంభించింది

ఉక్కు కార్మికులతోపాటు బొగ్గు కార్మికులది ఆదాయాల్లో కార్మికులందరిలోనూ అగ్రస్థానం ఒక రేడియో, సైకిలూ, కుట్టు యంత్రమూ దాదాపు ప్రతి బొగ్గు కార్మికుడియింటా చూడగలం 1952 నాటికంటె 1958 లో వారి ఆదాయాలు సగం హెచ్చాయి ధరలు ఆనాడు వున్నవే యీనాడూ అంతే

18 సంవత్సరములలోపు వారెవ్వరూ బొగ్గుగనిలో పనిచేయరాదు సొరంగంలో పనిచేసేవారు 55 సంవత్సరాలకు, పైన పనిచేసేవారు 60 సంవత్సరాలకు రిటైరు అవుతారు వారి జీతాల్లో 50 నుండి 70 శాతం వరకు వారికి పెన్షన్ ఇవ్వబడుతోంది

చాలామంది బొగ్గుకార్మికులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యారు ఒక్క కైలాన్ గనుల్లోనే 8430 మంది డైరెక్టర్లుగానూ, వివిధశాఖాధిపతులుగానూ ప్రమోషన్ పొందారు

మరణాల సంఖ్యలో మార్పు

1949 లో పెకింగ్‌లో లక్షకు 280 మంది చనిపోయారు 1958 లో ఆ మరణాల సంఖ్య 46 మాత్రమే

వరదబాధితులకు ద్రాక్షారామలో అన్నదానం

తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామ గ్రామానికి వచ్చిన 10 వేల మంది వరద బాధితులకు మునిసిపల్ కౌన్సిల్ వారు, వర్తక సంఘంవారు, పురప్రముఖులు అన్నదానం చేశారు



9 సంవత్సరాల్లో 50 రెట్లు పెంపుదల

1958 వరకు జరిగిన 9 సంవత్సరాల్లో చైనాలో ఉక్కు ఉత్పత్తి 51 రెట్లు హెచ్చింది దుక్కి ఇనుము ఉత్పత్తి 54 రెట్లు పెరిగింది

రైల్వేల నిర్మాణం: చైనా యువకుల కృషి

15-28 సంవత్సరాల యువకుల సమధికోత్సాహం

“యువకులు తలచుకుంటే కానిదేమిటయ్యా” “తలచుకుంటే రాళ్ళు తింటే అరిగిపోవాలి” అని మన పెద్దవాళ్ళు అంటూండడం వింటూం యువకుల్లో వుండే పొంగును గురించి రూపకం చేసుకోవడం ఒక లక్షణం చైనా యువకుల కార్యకలాపాల్ని చూస్తే మనకు అగుపించే దృశ్యమే ఇది నవచైనాలో యువకులు జాతీయ నిర్మాణ కార్యక్రమంలో ఎంతటి సమధికోత్సాహంతో పాల్గొంటున్నారో ఈ క్రింది ఉదాహరణలద్వారా అర్థం చేసుకోవచ్చు

ఉదాహరణకు రైల్వేల నిర్మాణాన్ని పరిశీలిద్దాం గత పది సంవత్సరాలుగా చైనాలో రైల్వేల నిర్మాణం ఒక ప్రధాన జాతీయ నిర్మాణ కార్యక్రమంగా సాగుతోంది కాని 15, 28 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులకు 69 మైళ్ళ రైలు రోడ్డును నిర్మించే పనిని అప్పగించడం నిజంగా వింత విషయమే కాని, చైనా యువకులు అటువంటి పనిలో పాల్గొంటున్నారు పోనీ, వారికి రైలురోడ్డు నిర్మాణంలో అంతకుముందు ఏమైనా తర్ఫీదుగాని, అనుభవంగాని వుందా అంటే అదీ లేదు అయినా ఈ బృహత్తరకృషికి పూనుకున్నారు

చైనా యువకులు నిర్మిస్తున్న యీ 69 మైళ్ళ రైలుమార్గం ఈశాన్య చైనాలోని సుంగారీ, అమూర్ నదులమధ్య వున్న లెస్సర్ సింగన్ పర్వతాల మీదుగా ఒక అడవిమార్గంగుండా వెళ్తుంది దానికి వారు “కమ్యూనిస్టు యువజన సమితి రైల్వే” అని పేరు పెట్టారు సింగ్-చిగ్ అన్న ప్రాంతంనుండి బయల్దేరి సోవియట్ యూనియన్ సరిహద్దులోని చైనా భాగానికిచెందిన హిటాంగ్‌కియాంగ్ నది ఒడ్డునవున్న ఖ్యాంచెన్ పట్టణం వద్ద రైలుమార్గం ఆగిపోతుంది ఈ 69 మైళ్ళ పొడవున రైలు మార్గం వేయాలంటే 48 కోట్ల ఘనపు మీటర్ల (మీటర్=39 37 అంగుళాలు) మట్టి త్రవ్వాలి, 22 స్టేషన్లను, రైల్వేలద్వారా [illegible] రెండు సొరంగాలను నిర్మించాలి వీటికిగాను 80 వేల చదరపు మీటర్ల ప్రాంతం ఆక్రమించుకుంటుంది 12 పర్వతాలగుండా ఈ మార్గం వేయాలి ఈ మధ్యలో చిన్నవిగాని, పెద్దవిగాని 850 వంతెనలను నిర్మించుకోవాల్సి వుంటుంది

లెస్సర్ సింగన్ అనే ప్రాంతమంతా అడవి ప్రాంతం ఇక్కడ పర్వత శ్రేణులు కూడా వున్నాయి వీటిలో నాణ్యమైన రాళ్ళు వెండి, బంగారం, లోహాలు, మైకా తదితర ఖనిజసంపద వుంది ఇక కలపకు కొదువలేదు

నిరుటి సంవత్సరం వివిధరంగాలలో చైనా బ్రహ్మాండమైన విజయాలను సాధించింది అపుడు గృహనిర్మాణ కార్యకలాపాలకు అవసరమైన పరికరాలు ముఖ్యంగా కలపకు డిమాండ్ ఎక్కువైంది ఇందుకు సింగాన్ ప్రాంతం అనువైనదని కన్నారు ఇక్కడ కలపవుంది అయితే దాన్ని తెచ్చేదెలా? ఇదొక పెద్ద సమస్యగా తయారైంది గుర్రాలు లాగే బండ్లద్వారా కలపను కొంతవరకు చేరవేయవచ్చు కాని గృహనిర్మాణానికి అవసరమైనంత కలపను ఇది సప్లయి చేయలేదు

రైల్వేనిర్మించాలనినిర్ణయం

అంతట హీలుంగ్‌కియాంగ్ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ సమావేశమై ఒక రైలుమార్గం నిర్మించడం అవసరమని నిర్ణయించింది కాని ఈ రైలుమార్గానికి సంబంధించిన పథకం ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో లేదు అందుచేత దానికని ప్రత్యేకంగా కేటాయించిన నిధులుగాని, కార్మికులుగానీ, ఇతరత్రా పరికరాలుగానీ ఏమీలేవు అప్పుడు ఏమి చెయ్యాలనేది సమస్య అయికూర్చుంది దీనిపై ఈ పథకాన్ని ఏమైనాసరే, కొనసాగించేందుకుగాను కూడా రాష్ట్రపార్టీ సంస్థలు బాధ్యత వహించాయి ఫలితంగా అటవీ శాఖవారు కొన్ని లక్షల రూపాయలను కేటాయించారు రైల్వే బ్యూరోవారు అందుకు అవసరమైన పరికరాలను, కొంతమంది సాంకేతిక నిపుణులను అందించింది ఇక పోతే, “కమ్యూనిస్టు యువజన సమితి” మందీ మార్బలాన్ని సప్లయిచేసే బాధ్యతను తీసుకుంది

వలంటీర్లు కావాలన్న పిలుపువిన బడ్డంతోనే ఏడు జాతీయ మైనారిటీ ప్రాంతాలనుండి యువకులు యువజన సమితి ఆఫీసుకు అనేక దరఖాస్తులు పంపుకున్నారు మొత్తం 30 వేల దరఖాస్తులు వచ్చాయి వీటిలో ఆరోగ్యవంతుల్ని, ప్రతిభగలవారిని మొత్తం 7 వేలమంది ఎన్నుకోబడ్డారు

కష్టనష్టాలెన్ని ఏమైనాసరే తమనూ ఈ పనిలో తీసుకోవలసిందిగా యువతులు అగ్రనేతలపై ఒత్తిడి తెచ్చి పరిస్థితి ఒప్పించుకు వెళ్ళారు

ఇలా 69 మైళ్ళ రైలు మార్గం వేయడానికి కావలసిన సంబారాలన్నీ పూర్తవుతున్నాయి రైలు మార్గం పొడవునా అనేక ప్రాంతాల్లో వలంటీరు దళాలు క్యాంపులు ఏర్పాటుచేసుకొని ఆరోగ్య కేంద్రాలను, క్లబ్బులను ప్రత్యేక గుడారాలను ఏర్పాటుచేసుకున్నారు

కొంతమందికి ఎక్కడికి వెళ్ళినా తమస్వంత ఇళ్ళలా వుంచుకోవాలనుకుంటున్నారు ఈ వలంటీర్లలో అటువంటివారూ వున్నారు వీరు తామున్న గుడారాలలోనే కుండీల్లో చెట్లను పెంచుతూ చిన్న తరహా “తోటలు”గా మార్చుకున్నారు

ఈ వలంటీర్లలో రైలు తొవ్వపడే అనుభవంగల సాంకేతిక పనివారు చాల కొద్దిమంది వున్నారు ఈ రైలు యువకులు, యువతుల్లో అత్యధికసంఖ్యాకులు పొలంపని తప్ప యింతవరకు మరే పనూ చేసి ఎరుగరు అంతేగాదు, వీరిలో గతలో అనేకమంది రైలంటే ఏమిటో తెలియనివారు కూడా వున్నారు! అయినప్పటికీ వీరంతా త్వరితగతిని అభివృద్ధి చెందసాగారు వీరికి ఇంతకుముందు నీటి రిజర్వాయర్ల నిర్మాణంలోనూ, నూతన వ్యవసాయ పనిముట్లను కనిపెట్టడంలోను మంచి అనుభవంవుంది ఈ అనుభవం ఇప్పుడు అక్కరకు వచ్చింది

ఇక ముందు రైలురోడ్డును వరుసగా నిర్మించడంలో వారు తమ అనుభవాన్ని వినియోగించారు సొంతంగా పారలు, తట్టలు, పట్టెలు తోడే చిన్న తరహా యంత్రాలను, తదితర స్థానిక పద్ధతులను అనుసరించారు చేతితో నడిపిన ట్రాలీ ఉపయోగకర పనిముట్లనూ, నూతనంగా కనిపెట్టబడ్డ చిన్నతరహా యంత్రాలను వినియోగించారు వీటి ఫలితంగా శ్రామికశక్తి 18రెట్లు పెరిగింది

ఇదిలా వుండగా రైలుమార్గం మధ్యలో అనేకచోట్ల అనేక నదులను చిన్న చిన్న ఏళ్ళకాల్వలపైన వంతెనలు నిర్మించాల్సి వచ్చింది దాదాపు ప్రతి అయిదు ఫర్లాంగులకు ఒకటికంటే ఎక్కువ వంతెనలనే నిర్మించాల్సి వచ్చింది వరి వీటి నిర్మాణానికి నిపుణులూ అంటే వీరిలో ఎవరూలేరు పైగా వారికి లభ్యమైన ఉక్కుకూడా చాలినంతలేదు

స్థానికంగా వుపయోగంలో వుండే నాటు పద్ధతులకు దిగారు వీటి ఆధారంగా గట్టివంతెనలను నిర్మించారు వీటిలో అత్యధిక భాగం కొయ్యతో నిర్మించినవే ఆచరణలో వారికి కలుగుతున్న చిక్కులను, అనుభవాన్నిగూర్చి సమాచారం సేకరించేందుకు యువకులను దళాలు దళాలుగా సూచుకాన్ తదితర ప్రాంతాలకు పంపారు అటవీపరిస్థితుల్లో రైలుమార్గం నిర్మించడం ఎలా సాధ్యమవుతుందో తెలుసుకురావడం వీరిపని ఇప్పుడు వీరిలో అనేకమంది “గ్రామీణదళాల” నాయకత్వం వహించి, ఎవరి సహాయమూ లేకుండానే స్వతంత్రబాధ్యత మీద పనిచేయగల స్తోమత సంపాదించుకున్నారు

ఈసంవత్సరం జనవరి మాసంలో హార్బిన్ రైల్వే బ్యూరో డైరెక్టర్ కొంతమంది ఇంజనీర్లు సాంకేతిక నిపుణులతో కలసి ఈ కొత్త రైలు మార్గం నిర్మించే ప్రదేశాన్ని సందర్శించారు యువకుల పనిని ఎంతగానో మెచ్చుకున్నారు ఈ కొత్త రైల్వేమార్గం, అత్యంత ఆధునిక పద్ధతుల్లో నిర్మించిన అనేక రైలుమార్గాలకు తక్కువలోతుకాదని కూడా చెప్పారు

ఈ పథకం ప్రారంభమయిన ఎనిమిదిమాసాల తరువాత మే 15వ తేదీన కొత్తగా నిర్మితమైన ఈ రైలుమార్గంపైన రైలుబండి మొదటి ప్రయాణం ప్రారంభించింది ఈబండి మొదట్లో దాదాపు 15 మైళ్ళ వరకే ప్రయాణంచేసింది మొత్తం పని అంతా పూర్తయినతరువాత, ఈమార్గం గుండా సంవత్సరానికి 20 లక్షల టన్నుల సరుకును రవాణా చేయడానికి అవకాశం వుంటుంది

(“చైనా రీకన్‌స్ట్రక్ట్స్ నుండి”)



సినాంకియాంగ్ నదిపై నిర్మించబడిన జలవిద్యుత్ కేంద్రం

చెకియాంగ్ రాష్ట్రంలో సినాన్ నదీ జలానికి అడ్డకట్ట కట్టి అక్కడొక పెద్ద విద్యుదుత్పత్తి కేంద్రాన్ని నిర్మించ తలపెట్టి దిచైనా ప్రభుత్వం 6 లక్షల 52 వేల కిలోవాట్ల శక్తిగల ప్రాజెక్టు అది 1957 లో పని ప్రారంభించారు 1960 నాటికి ఆనకట్ట పూర్తి చేసి రిజర్వాయరును ఏర్పరచగలం అనుకున్నారు 1961 నాటికి విద్యుదుత్పత్తికి నిర్మాణం పూర్తి చేయాలనిపెట్టారు కాని ఇప్పటికప్పుడే రిజర్వాయరు నిర్మాణం పూర్తయింది ఈ సంవత్సరం అంతానికే అంటే ఒక సంవత్సరం ముందుగానే విద్యుదుత్పత్తి కేంద్రం పని ప్రారంభించనున్నది



* స్థా [illegible] దళాల ద్వారా జరిగిన దుక్కి ఇనుము ఉక్కు ఉత్పత్తి [illegible]

హిమాచల్ ప్రదేశ్‌లో ఆచార్య వినోబాభావే

48 యేండ్ల క్రితం బ్రహ్మజ్ఞాన సాధనకోసం తాను హిమాలయాలకు వెళ్లాలనుకొన్నానని, అనాటి తన స్వప్నం హిమాచల ప్రదేశాలలో ప్రవేశించడంతో నెరవేరిందని ఆచార్య వినోబా అన్నారు



చైనాలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన 1949 లో ప్రభుత్వం ఏర్పడకముందు చైనాలో బహుకొద్ది సినిమాలు మాత్రం తయారయ్యేవి 1949 లో దేశం మొత్తం మీద ఆరు చిత్రాలు మాత్రమే తయారయ్యాయంటే ఫిలిం పరిశ్రమలో చైనా ఎంతగా వెనుకబడి వున్నదో గ్రహించుకోవచ్చు

నేడు చైనాలోని అన్ని రాష్ట్రాల్లోనూ స్టూడియోలు నిర్మించబడినాయి క్రిందటి సంవత్సరం దేశం మొత్తంమీద 108 చిత్రాలను తయారుచేశారు

ఫిలిములను చూసే ప్రేక్షకుల సంఖ్యకూడా నేడు బాగా పెరిగింది

మామూలు చిత్రాలేగాక ముఖ్యమైన ఘటనలను ఫిలింతీసి 24గంటల వ్యవధిలోనే ప్రజలకు చూపెట్టగలుగుతున్నారు

కళ ప్రజలకోసం ఉపయోగపడాలనేదే కమ్యూనిస్టుపార్టీ విధానం

విముక్తి అనంతరం చైనా కొన్ని చారిత్రక చిత్రాలను నిర్మించగలిగింది ఇవి ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా చూరగొనగలిగాయి

“వతెన” అనే ఫిలిం విముక్తి కాబడిన కార్మికుల జీవన పరిస్థితిని చిత్రించింది విముక్తికి ముందు చైనా రైతాంగ యువతులు ఫ్యూడల్ నిరంకుశ భూస్వాముల క్రింద ఎలాంటి నిర్బంధ జీవితాన్ని గడిపేవారో తెలిపే ఒక గొప్ప చిత్రాన్ని నిర్మించారు ఈ చిత్రంపేరు “తెల్లజుట్టు యువతి”

విముక్తి సమరంలో చైనా ప్రజా సైనికుల వీరోచిత చర్యలను చిత్రించుతూ పలు చిత్రాల్ని తీశారు

ఇప్పుడు చైనా ఫిలిం పరిశ్రమలో దాదాపు 60 వేలమంది పని చేస్తున్నారు

పెకింగ్‌లో యువకులకే ఒక కేంద్ర సినిమా కాలేజీని స్థాపించారు

సంస్కృతి, విజ్ఞానం సామాన్య ప్రజలకు అందించడంలో చలనచిత్రాలకు అత్యంత ప్రధానమైన పాత్ర వుంది

విజ్ఞాన శాస్త్రానికీ, ఆరోగ్య విధులకూ సంబంధించిన ఫిలిమ్‌లనుకూడా చైనాలో నేడు విరివిగా తయారు చేస్తున్నారు

అంతర్జాతీయ ఫిలింప్రదర్శనలలో కొన్ని చైనా చిత్రాలకు ఇటీవల బహుమతులు కూడా లభించాయి

గత ఆగస్టులో మాస్కోలో జరిగిన అంతర్జాతీయ ఫిలిం పోటీల్లో సాంకేతిక నైపుణ్యంలో “వృద్ధ సైనికుని నూతన కథ” అన్న శీర్షికతో తయారుచేసిన చైనా ఫిలింకు ప్రత్యేక బహుమతి లభించింది

ఫిలింపరిశ్రమను అభివృద్ధి చేసుకొనే సందర్భంలో ఇటీవల అనేక దేశాలకు చైనానుండి ఫిలింప్రతినిధి వర్గాలు వెళ్ళిరావడంకూడా సంభవించింది దాదాపు 37 విదేశాలనుండి ఉత్తమ చిత్రాలను దిగుమతి చేసుకొని చైనా ప్రభుత్వం వాటిని తన ప్రజలకు చూపెట్టింది వీటిల్లో కొన్నింటిని చైనాభాషలోకి “డబ్” చేసుకొన్నది చైనా తన చిత్రాలను 67 దేశాలకు పంపింది

ఫిలింపరిశ్రమకు అవసరమైన యంత్రాలను, ఇతర సామగ్రిని స్వదేశంలో ఉత్పత్తి చేసుకోవడానికి కూడా చైనా కృషిచేస్తున్నది సినిమా తీయడానికి అవసరమైన యంత్రాల తయారీకి ఒక కర్మాగారాన్ని ఇప్పుడు చైనాలో నిర్మిస్తున్నారు

పెకింగ్ రేడియో

భారతదేశానికి ప్రసారాలు

హిందీలో ప్రతి రోజూ రాత్రి 8 నుండి 8 30 వరకూ 9 30 నుండి 10 గంటల వరకూ

ఇంగ్లీషులో ప్రతి రోజూ రాత్రి 8 30 నుండి 9 30 వరకూ

ఈ ప్రసారాలను 19 97, 16 97 మీటర్లపై వినవచ్చును

నవంబరు 9వ తేదీ నుండి హిందీ ఇంగ్లీషులో కార్యక్రమాలు 25, 31 మీటర్లపై ప్రసారం చేయబడతాయి

యుగయుగాలుగా వర్ధిల్లిన భారత - చైనాదేశాల మైత్రి

మహాభారత,రామాయణాల్లో 'సినా' ప్రసక్తి

చైనా రిపబ్లిక్ భారతదేశంతో కలిసి సహజీవన సూత్రాలను నెలకొల్పింది భారత-చైనాల మైత్రి సామ్రాజ్యవాదులకు బెదురుకొల్పింది ప్రపంచంలో శాంతికాముక దేశాలన్నిటికీ పరస్పర సన్నిహిత సంబంధాలు కలిగించుకోవడంలో యీ మైత్రి ఆదర్శప్రాయమైంది యుగయుగాలుగా అల్లారిన మైత్రికి పంచశీల వన్నెతెచ్చింది ఈమధ్య కలిగిన పొరపులు పోయి దీర్ఘకాలంగా ఉన్న బంగారు స్నేహ బంధనాలు వర్ధిల్లి తీరతాయి

ప్రపంచంలో ఇతర ఏ రెండు దేశాల మధ్య లేనివిధంగా భారత చైనా దేశాలు రెండు వేల సంవత్సరాలుగా స్నేహ సంబంధాలు కల్గి ఉన్నాయి అరవ శతాబ్దం అఖరున ప్రఖ్యాతి వహించిన ధర్మగుప్తుడు భారతదేశం నుండి చైనా వెళ్ళాడు అటు పైన ఫాహియాన్ బౌద్ధమత సూత్రాలను అభ్యసించడంకోసం భారతదేశం వచ్చారు ఆ తరవాత రెండు వందల సంవత్సరాల తరువాత హుయన్‌సాంగ్ భారతదేశం వెళ్లారు ఈ విధంగా భారత చైనా యాత్రికులు అతి ప్రాచీన యుగాల నుండి, ఎడారులను, సముద్రాలను అతిక్లిష్టమైన పరిస్థితులలో దాటుకుంటూ ఉభయ దేశాలకు వస్తూ పోతూ ఉండేవారు ఇరుగు పొరుగు దేశాల విజ్ఞానాన్ని, సంస్కృతిని అభ్యసించేందుకు ప్రాణాలను ఒడ్డి బయలుదేరేవారు ఉభయ దేశాల మధ్య వేల మైళ్ళ సరిహద్దు వుంది వేల సంవత్సరాల సత్సంబంధాలు పొందారు కాని ఈ రెండు దేశాల మధ్య ఎన్నడూ ఒక్కసారి కూడా యుద్ధం జరగలేదు అత్యున్నత శాంతియుతంగా కూడిన పరస్పర సంబంధాలు ఉండటంవలననే ఇది సాధ్యమైంది

సామ్రాజ్యవాదులు భారత-చైనాల మధ్య శాశ్వతికంగా స్నేహ సంబంధాలు లేకుండా చేయగల్గారు కాని ఈ రెండు దేశాలు సామ్రాజ్యవాద సంకెళ్ళనుండి బయటపడటంతోనే సంప్రదాయసిద్ధంగా వస్తున్న ఉభయ దేశాల మైత్రి ప్రఖ్యాతి వహించిన పంచశీల సూత్రాల ప్రాతిపదికగా శాంతియుత సహజీవన సూత్రాల ఆధారంగా వికసించి మరింత బలపడింది

మహాభారతంలో చైనా ప్రసక్తి

యుగయుగాలుగా వర్ధిల్లిన భారత చైనా దేశాల సుహృద్బాంధవ్యాల చరిత్ర తెలుసుకోవాలంటే భారత రామాయణాల కాలం వరకు వెళ్ళవలసి ఉంటుంది

మహాభారతంలో "సినా" సుప్రాలు సైనిక ప్రసక్తివుంది రామాయణంలో కూడా 'సినా' ప్రసక్తి ఉంది మనుధర్మశాస్త్రంలో విదేశస్తులను పేర్కొన్న చోట 'సినా' ఉంది సినా భాషతో సహా ప్రాచీన బౌద్ధగ్రంథాలు 64 భాషలను పేర్కొన్నాయి

ప్రాచీనకాలంలో భారతదేశ సంస్కృతికి మూలస్థానం సింధునది ప్రాంతం సినా, లేక చైనా అనే ప్రసక్తి బహుశా చైనాను ప్రాచీన కాలంలో పాలించిన 'చిన్' వంశం బట్టి వచ్చి ఉండవచ్చు

చైనా - భారత దేశాల మధ్య వ్యాపారసంబంధం వర్తకం ద్వారా ఏర్పాటు కన్పిస్తుంది

సిల్కు మొదటిసారిగా చైనా కనిపెట్టింది అదుదేశంలో భారతదేశానికి దిగుమతి అయిన ఈ సిల్కు వస్త్రాలు "చీనిచీనా బట్టలు" అని వాడుకలోకి వచ్చాయి అదేవిధంగా, చీనా కర్పూరం, చైనా సీసం, పింగాణీ ఇవన్నీ చైనా నుండి భారతదేశానికి వచ్చినవే

భారతదేశం ప్రాచీన తాళపత్రాలనే అంతవరకు వాడేవారు ఆ తరువాత చైనా నుండి కాగితం వచ్చింది

ఒక చరిత్రాధారాన్నిబట్టి చైనా దేశస్థులు పంచదార చేయడం భారతదేశం నుండి అభ్యసించారు కాని భారతదేశంలో చీనా పంచదార అని పేరు ఎల్లా వచ్చిందో బహుశా చైనా ఉత్పత్తి విధానాన్ని తిరిగి భారతీయులు నేర్చుకొని ఉండవచ్చు

అంటే దీనినిబట్టి వస్తువులు ఉత్పత్తి విధానాలు ఉభయ దేశాలమధ్య మార్పిడి జరిగినట్లు తెలుస్తుంది

హాన్ వంశం చైనాను పరిపాలిస్తున్న దశలో తొలిసారిగా కాశ్మీరు చైనాకు దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి అప్పుడు ధాన్యం, పెసలు, ద్రాక్ష, లేసు, బంగారం, వెండి, రాగి, సీనారేకు, గేదెలు, ఏనుగులు, కోతులు, నెమళ్ళు, మొదలైనవి భారతదేశంనుండి చైనాకెళ్ళుతుండేవి ఆ తర్వాత దక్షిణ భారతం నుండి క్రమంగా చైనాదేశానికి సుగంధ ద్రవ్యాలు ఏలకులు, మిరియాలు, అల్లం, అత్తరువులు, తివాచీలు మొదలైనవి ఎగుమతి అయ్యాయి ఈ విధంగా వస్తువుల మార్పిడితో ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత పెంపొందాయి

చైనాకు భారతీయ శాస్త్ర విజ్ఞాన భిక్ష

భారతీయ ఖగోళ శాస్త్రం, ఇతర అనేక విజ్ఞాన శాస్త్రాలు చైనీయులు అభ్యసించారు

మూడు నాల్గు శతాబ్దాల కాలంలో మాతంగి సూత్ర, మహా ప్రజ్ఞాపారమిత శాస్త్ర, శార్దూలకర్ణ సూత్ర, లోకస్థితి అభిధర్మ శాస్త్ర మొదలైన అనేక గ్రంథాలను చైనా భాషలోకి అనువదించుకున్నారు మహాసన్నిపాత సూత్రంలో భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞుడు ఖరోష్ఠ సిద్ధాంతాలు, మహాప్రజ్ఞాపారమిత శాస్త్రంలో పలు విధ జన్మ, చంద్రుని ఎంద్రధనాన్ని బట్టి లెక్కకట్టిన తిథులు, తారలు, నక్షత్రాలు ఉన్నాయి

అసలు సెలు, సంవత్సరాల లెక్కలు చైనాలో కనిపెట్టి మూడు వేల సంవత్సరాలవుతున్నట్టు కనపడుతూంది భారతదేశంనుండి ఈ ఖగోళ విజ్ఞాన గ్రంథాలు రావడంతో దానిని సమ్మిళితం చేసినట్లుగా అనిపిస్తుంది గణితశాస్త్రాన్ని కూడా భారతదేశం నుండి చైనా సంపాదించింది ప్రాచీన భారతదేశంలో గణిత శాస్త్రానికి కాని సూత్రాలని పేరు ఉండేది

ఇప్పుడు మనం వాడే తొమ్మిది అరబ్ అంకెలు, శూన్యానుస్వారం అసలు భారతదేశమే మొట్ట మొదట కనిపెట్టింది వీటిని అరబ్ జాతీయులు నేర్చుకొని "హిందూ అంకెలు" అని పేరు పెట్టారు యూరప్ దేశస్థులు అరేబియా నుండి నేర్చుకొని వీటికి అరబ్ అంకెలు అని పేరు పెట్టారు

పండితులన్నవారు పంచ విద్యలు నేర్చుకోవాలి వ్యాకరణం, వైద్యం, శబ్దం, తర్కం, తంత్రం, భారతదేశం నుండి చైనా వచ్చిన బౌద్ధ యాత్రికులందరూ ఈ పంచ విద్యలు అభ్యసించి వచ్చి చైనీయులకు నేర్పేవారు

నాగార్జునుడు, జీవకుడు మొదలైనవారు వ్రాసిన వైద్యగ్రంథాలను చైనాలోకి అనువదించుకున్నారు ఇందు మహారత్నకూట సూత్ర ప్రసూతి శాస్త్రం గురించి, కాశ్యప సూత్ర స్త్రీల వ్యాధుల గురించి, రావణ సూత్ర పిల్లలవ్యాధుల గురించి రచించిన బౌద్ధవైద్య గ్రంథాలున్నాయి

సంస్కృత భాషలోనుండి చైనా భాషలోకి అనేక పదాలు తీసుకున్నారు చైనాలో 'ని' అంటె భిక్షుని, షీగ అంటె సంఘం, యొచ అంటె యక్షుడు, మో అంటె మార, మోలి అంటె మల్లిక (మల్లిపువ్వు)

అనేక బౌద్ధ గ్రంథాలు పాళీ భాషలోనుండి టిబెట్టు భాషలోకి అటుపైన చైనా, జపాను, సయాం భాషలలోకి అనువదించబడినాయి

బౌద్ధ జాతక కథలు, అశ్వఘోషుడు రచించిన బుద్ధచరిత మున్నగునవి ప్రఖ్యాత రచనలు

బౌద్ధ గ్రంథాలే కాక, టిబెట్ భాషలోంచి కాళిదాసుని మేఘదూత, దండి వ్రాసిన కావ్యాదర్శ, ప్రఖ్యాతనాటకం నాగానంద చైనా భాషలోకి అనువదించబడినాయి

అదేవిధంగా శిల్పం చిత్రకళల్లో భారతదేశంనుండి చైనా ఎంతో నేర్చుకుంది చైనాలో ఉన్న ప్రాచీన గుహాలలో సామ్రాజ్యవాదులు తరలించుకుపోగా మిగిలిన శిల్పకళా ఖండాలను, చిత్తరువులను ఇప్పుడు చైనా ప్రభుత్వం జాగ్రత్తపరుస్తూంది

స్వాతంత్ర్య పోరాటంతో సహచరత్వం

ప్రాచీన మధ్యయుగాలనాటి ఈ సన్నిహిత సంబంధాలు ఆధునిక కాలంలో కొట్టుబడిపోయి, సామ్రాజ్యవాద యుగంలో తెగిపోయాయి భారత చైనా దేశాలు రెండూ వలస దేశాలుగా మారిపోయాయి

1857లో భారతస్వాతంత్ర్య ప్రథమ పోరాటం జరిగింది అదే సమయంలో చైనా బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా రెండవ 'నల్లమందు యుద్ధం' జరిగింది చైనాలో తైపింగ్ విప్లవాన్ని అణచడానికి బ్రిటిష్ ప్రభుత్వం భారత సైన్యాలను పంపితే ఆ సైన్యాలు అక్కడి చైనా ప్రజలతో కలిసిపోయి కొత్త చరిత్ర నిర్మించాయి

చైనా జాతీయ ఉద్యమ నాయకులు డాక్టర్ సన్ యెట్ సేన్, కాంగ్‌టాయ్ ఎన్‌లు భారతదేశ దాస్య పరిస్థితి గురించి గాఢ సానుభూతితో వ్రాసేవారు అదేవిధంగా భారత జాతీయోద్యమం చైనా విప్లవ పురోభివృద్ధిని ఎల్లప్పుడూ కాంక్షించుతూ వచ్చింది

1942 ఆగస్టు పోరాటానికి ముందు మహాత్మాగాంధీ చైనా విశేఖరికి ఇటుదుర్యాన్ని యిస్తూ చైనా ప్రజలనుద్దేశించి ఒకలేఖ వ్రాశారు అందులో ఈ పోరాటం బ్రిటిష్ భారతదేశం కోసమేగాక, చైనా-భారత దేశాల రెండింటికోసం జరిగే పోరాటంగా పేర్కొన్నారు అప్పటి కోమింటాంగ్ ప్రభుత్వం సెన్సార్ నిబంధనల వలన ఈ లేఖ ప్రచురితం కాలేదు

పండిట్ నెహ్రూ తన భారత దర్శన గ్రంథంలోను, ప్రపంచ చరిత్రలోను చైనా చరిత్రను వివరించి ఉభయ దేశాల మైత్రికి ఎంతో ప్రాధాన్యం యిచ్చారు

చైనా జపాన్ వ్యతిరేక పోరాట సందర్భంలో పండిట్ నెహ్రూ చుంకింగ్ వచ్చారు అంతట్లోకే భారతదేశ పరిస్థితులు తీవ్రంగా ఉండటం వలన తిరిగి వెంటనే వెళ్ళిపోయారు అదే సమయంలో భారత జాతీయ కాంగ్రెస్ ఒక వైద్యదళాన్ని చైనాకు పంపింది డాక్టర్ కోట్నీస్ చైనాలో సేవచేస్తూ ప్రాణార్పణం చేశారు

విశ్వ విఖ్యాత కవి రవీంద్రనాథ్ టాగూర్ స్థాపించిన శాంతి నికేతనంలో చైనా విద్యార్థులు కూడా విద్య నభ్యసించారు టాగూర్ 1924లో చైనా సందర్శించారు ప్రసంగాలు చేశారు టాగూర్ గ్రంథాలు అనేకం చైనీ భాషలోకి అనువదించబడినాయి

1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది 1950 జనవరి 26న భారత రిపబ్లిక్ ఏర్పడింది 1949 అక్టోబరులో చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడింది రెండు వేల సంవత్సరాల భారత - చైనా మైత్రి ఒక కొత్త అధ్యాయంలో ప్రవేశించింది 1954లో భారత-చైనా ప్రధానులు నెహ్రూ-చౌ-ఎన్-లైలు చరిత్ర ప్రసిద్ధిగాంచిన పంచశీల సూత్రాల ప్రాతిపదికపై శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని సంయుక్తంగా ప్రకటించారు 1955లో ఆసియా - ఆఫ్రికా దేశాల మధ్య సౌహార్దతకు సఖ్యతకు పునాదివేసిన బాండుంగ్ మహాసభకు ఈ ప్రకటన దోవ చూపింది

భారతచైనాల మైత్రి మరింత బలపడాలని ఉభయదేశాల ప్రజలు యుగయుగాలుగా కాంక్షించుతూ వచ్చారు ఈ ఆకాంక్షకు మరింత దోహదం చేయవలసిన బాధ్యత ఆ పూర్వీకుల సంతతి వారమైన మనమీద ఉంది

(చెన్-కి-ము వ్రాసిన "చైనా-భారత దేశాల స్నేహం - సంక్షిప్త చరిత్ర" అన్న గ్రంథం నుండి)

ఇండోనేషియా ప్రెసిడెంట్ సోకర్నోతోనూ, నేపాల్ ప్రధాని కోయిరాలతోనూ మావో

కజ్జా!

— 'కృష్ణంభొట్లు'

ఎందుకొచ్చెనకజ్జ
చెప్పుకుంటేలజ్జ
చిరుతకయ్యాలేల
చైనాకు మనమధ్య ?
అన్నివిధముల చెలువు
అన్నదమ్ములపోరు
లావులో తివచి
నవు వాలొతా !
మాక్‌మాహనుడిగీ
చీటయు రేఖ
కీడు సుకసినవాడు
మంత్రాల్లగము గూ!
రగులు వాడును
నవ్వు మాటలు
'దేశభక్తు'లు
చేయుచుండిరి గో !
సంతిబిడ్డ మాట
చెవిపోకనీ కోయ్
తంపు పెట్టేవారి
దాగే నీకుకోయ్
వామనగము శక్తిగా
హింద్ - చీనీభాయి
ఇద్దరిని విడదీయ
ఎవరబ్బతరమౌను ?
కౌంసిలు టేబుల
కజ్జాకోలాహలం
తలచుకుంటే మరల
సఖ్యతను తేగలం!

మైనారిటీల అభివృద్ధి

చైనాలో నేడు 50 వరకు మైనారిటీ జాతులున్నాయి మూడున్నర కోట్లమంది ఆజాతుల్లో వున్నారు మొత్తం చైనా జనసంఖ్యలో 94 శాతం హన్ జాతికి సంబంధించినవారే

మైనారిటీ ప్రాంతాలు గతంలో దారుణంగా అధ్వాన్నస్థితిలో వుండేవి హన్ జాతివారి క్రిందవారు అణగద్రొక్కబడుతూండేవారు కాని నేటి పరిస్థితి అందుకు పూర్తిగా విరుద్ధం

మైనారిటీ జాతులవారికి రాకపోకల సదుపాయం కలిగించడంలోనూ, విద్యాభివృద్ధి చేయడంలోనూ, పరిశ్రమలను అభివృద్ధి చేయడంలోనూ సకల చైనా తోడ్పడుతోంది విముక్తికి పూర్వం మైనారిటీ ప్రాంతాల్లో చదువుకున్నవారి సంఖ్య నూటికి ఒకరు కూడా లేరు నేడు అందరి పిల్లలకు చదువు చెప్పడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి

1958 నాటికి పది మైనారిటీ జాతుల వారి భాషలకు ప్రభుత్వం లిపిని ఏర్పాటుచేసింది 87 వార్తా పత్రికలు మైనారిటీ భాషల్లో వెలువడుతున్నాయి

జాతీయ ప్రజాసభ ప్రతినిధులు 1226 మందిలో 179 మంది మైనారిటీ జాతుల ప్రతినిధులు జనసంఖ్య 6 శాతం మాత్రమే అయినా ప్రాతినిధ్యం 14.6 శాతంవరకూ వుంది

విశ్వకవి రవీంద్రుని యెడ చైనాలో ఆదరాభిమానాలు

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూరు పేరు చైనాలో వినని వారులేరు 1919 మే 4 ఉద్యమం చైనా సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది అటు తరువాత రవీంద్రుని రచనలు ఒక్కొక్కటే చైనాభాషలోనికి అనువదించబడిన కృతుల్లో ప్రచురించబడ్డాయి అందులో కొన్ని ఇవి 'చంద్రవంక', 'నిలకడలేని పక్షులు', 'తోటమాలి', 'వసంత పునరాగమనం', 'చీకటిగదిరాజు', 'నాగరికతల్లో'

ఇవి ప్రజాబాహుళ్యం మెచ్చినవి

చైనా నవయువకులు టాగూరు రచనలు అంతగా మెచ్చుకోవడానికి తగిన కారణమున్నది చైనా-భారత దేశాలు రెండూ ఆసియాలో అతి ప్రాచీనదేశాలు రెండూ గొప్ప నాగరికత కలవి రెండూ ఆధునిక చరిత్రలో అనేక సంవత్సరాలు సామ్రాజ్యవాద పీడనకు గురిఅయినవి

టాగూరు రచనల్లో చైనా యువకులు ఒక [illegible] న్యాయాన్ని ప్రేమించడం, దురాగతాన్ని ద్వేషించడం అనే మహోన్నత గుణాలుగల కవిని ఆయనలో దర్శించారు ఆయన సామ్రాజ్యవాద వ్యతిరేకత, సర్వమానవుల యెడ తన దేశ నాగరికతయెడ ఆయన ప్రదర్శించిన అపార ప్రేమ చైనా యువకులలో గాఢ సానుభూతి ప్రజ్వలింప చేసింది

1924లో రెండు దేశాల మధ్య శతాబ్దాల తరబడి నున్న స్నేహ సంబంధాలను పునరుద్ధరించే నిమిత్తం రవీంద్రుడు చైనా సందర్శించారు ఆ సమయంలో ఆయన ఇచ్చిన ఉపన్యాసాలు, వ్రాసిన వ్యాసాలు చైనా యెడ ఆయనకుగల సంపూర్ణమైన ప్రేమ నిండి వాటిలో తొణికిసలాడుతుంది

టాగూరు గ్రామీణ జనాభివృద్ధి ప్రయోగాలను శాంతినికేతనంలో ఒక ఆదర్శప్రాయంగా నిర్వహించారు

రవీంద్రుడు వ్రాసిన శాంతిగీతాలు భారత ప్రజల చిరకాలపు చింతనలు ఆ ప్రాచీన తత్వశాస్త్రంలోని శాంతిబోధ, మహోన్నతమైన, సుందరమైన ఆయన భావాలు, భారత ప్రజల దుఃఖాన్ని, సంతోషాన్ని, ఆకాంక్షను, విశ్వాసాన్ని, సౌందర్యాన్ని అర్థం చేసికోవడానికి తోడ్పడతాయి భారతదేశాన్ని గురించిన అవగాహన వృద్ధి చేయడానికి అవి తోడ్పడతాయని చైనా వారు భావించారు

"ఆ మహాకవి రచనల్ని అనువదించేటప్పుడు నేను ఉత్సాహంతో పరవశుడనయ్యాను ఆయన సుందర భావ కల్పనకు ముగ్ధుడనయ్యాను ఆయన మహోన్నత ఉద్రేక ప్రవాహం నన్ను తన్మయుణ్ణి చేసింది నా నైపుణ్య హీనత ఆ మహాకవి విరచితమైన పల్లెపాటల సంగీత మాధుర్యాన్ని గాని, అతి సున్నితమైన ఆ ఇంగ్లీషు అనువాదాల్లోని కవితా భావాన్ని గాని ప్రతిబింబించలేకపోయింది తిరిగి మనస్ఫూర్తిగా టాగూరు రచనల్ని అతి శ్రద్ధగా చదివాను ఆయన నిరంతరం ఏ లాగ ప్రజల మధ్య జీవించాడని గ్రహించాను భారత ప్రజల జీవితమే ఆయన సృజనాత్మక కృషికి మూలం టాగూరు భారత ప్రజా కవి భారత ప్రజలు ఆయనను ఆత్మీయుడుగా భావించారు" అని టాగూరు రచనలకు అనువదించిన వారిలో ఒకరైన పింగ్ సిన్ వ్రాశారు

ఆయన శత జయంత్యుత్సవాన్ని జరుపడానికి చైనాలో తిరిగి సన్నాహాలు జరుగుతున్నాయి చైనా 'పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్' ఆయన కవితల్ని, వ్యాసాల్ని, నాటకాల్ని, కథల్ని అనేకం ప్రోగుచేసి ఇప్పటికప్పుడే అనువదించింది అవన్నీ 9 భాగాలుగా ప్రచురింపబడుతున్నాయి కొన్ని అప్పుడే వెలువడినాయి

ప్రస్తుతం చైనాలో యీ రచనలు ఒక్కొక్కటి పది వేలలో ప్రచురింపబడి అమ్ముడవుతాయి టాగూరు రచనలు రెండు దేశాల మధ్య శాంతి సౌహార్ద్రాలను దృఢతరం చేయడంలోనూ ప్రపంచ శాంతిని పెంపొందించడంలోనూ ఎంతగానో ఉపకరిస్తాయనడంలో సందేహం లేదని చైనా భావిస్తోంది

హిందీ అధ్యయనం పట్ల చైనా విద్యార్థుల అభిరుచి

చైనా విముక్తిపొందిన తర్వాత ప్రాచ్యభాషా బోధనా శాఖను పెకింగ్‌లో నెలకొల్పింది ఆ భాషల్లో హిందీకూడా ఒకటి హిందీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రమక్రమంగా పెరుగుతున్నారు భారత-చైనా మైత్రిని, పరస్పర సాంస్కృతిక అవగాహనకు ఇది చాలా ఉపయోగకరం అయితే తగినంతమంది ఉపాధ్యాయులు, పుస్తకాలు, శబ్దకోశాలూ మొదలైనవి లేనందువల్ల మొదట్లో చాలా ఇబ్బంది కల్గింది కాని చాలావరకు అభివృద్ధి కనపడుతూంది

1951 నుండి హిందీ తరగతులు ప్రారంభమయ్యాయి మొదట ఒక డజను మందితో ప్రారంభమై దాదాపు 150 మంది దాకా ప్రతియేటా చేరుతూ వచ్చారు వీరిలో గ్రాడ్యుయేట్లు, కాలేజి, మిడిల్ స్కూలు సీనియర్ విద్యార్థులు కొందరు ప్రభుత్వోద్యోగులు కూడా ఉన్నారు మొదట రెండేళ్ళ కోర్సు ప్రారంభమై తరువాత 5 ఏండ్ల కోర్సు వరకు పొడిగించబడింది హిందీ ప్రాథమికంగా అవగాహన అయినవారిని, ఏ హిందీ సాహిత్య భాష, ఆ భాష మొదలైనవాటిలో ప్రావీణ్యం సంపాదించుతారు ఇవేగాక భారతీయ భూగోళం, చరిత్ర, సాహిత్యం, చైనా సాహిత్య చరిత్ర, భాష, ఆధునిక చైనా, మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాలు మొదలైనవి బోధింపబడతాయి ఇందులో కొందరు విశిష్టంగా సాహిత్యం అధ్యయనం చేస్తారు

హిందీ భాషను, సక్రమంగా నేర్చుకొనేందుకు అనువాదాలు వ్రాతపూర్వకంగానూ ముఖతానూ చేయించడమేగాక, రేడియో ఉపన్యాసాలు, టేప్ రికార్డింగులు, ఉపన్యాసాలు ఇటు దేశ విదేశ సమస్యలపై సంభాషణలు, ఉపన్యాసాలు హిందీలో ఇప్పించుతారు చర్చలు, వ్యాసాలు, సాహిత్య గ్రంథ విమర్శలు హిందీలో వ్రాయించారు ప్రేమచంద్ రచనలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడింది ఈ అధ్యయనంలో

హిందీ నేర్వడం చైనీయులకు అంత సులభం కాదు వ్యాకరణం, ఉచ్చారణ చాలా కష్టం అయినా పట్టుదలతో చైనా విద్యార్థులు చదువుతున్నారు కొన్ని కఠిన శబ్దాలను ఉదయంనుండి సాయంత్రం దాకా వల్లె వేస్తారు చైనా - హిందీ కోశం లేకపోయినా, హిందీ కోశంతోనే వారు తంటాలు పడతారు 1952 ప్రాంతాల్లో చైనాలో భారత గ్రంథాలు చాలా తక్కువగా ఉండేవి గోదాన్ లాంటి పుస్తకాలను స్టెన్సిల్ పై తీసి పంచిపెట్టేవారు

ఒకో సంవత్సరం గడిచినకొలదీ ఈ అవాంతరాలు తగ్గిపోయాయి మొదట్లో మూడవ, నాల్గవ సంవత్సర విద్యార్థులు కూడా సులభంగా హిందీని చదవగల్గేవారు కాదు కాని ఇప్పుడు మూడవ సంవత్సర విద్యార్థి వార్తాపత్రికలు గ్రంథాలు చదవగలరు నాల్గవ సంవత్సర విద్యార్థులు గోదాన్ లాంటి పుస్తకాలేగాక, చైనా పత్రికలనుండి, భారతీయ పత్రికలనుండి వార్తలనుకూడా అనువదించగలరు

పెకింగ్ యూనివర్సిటీ నుండి ఉత్తీర్ణుడైన హిందీ పట్టభద్రులు విదేశ భాషా ముద్రణాలయం, రేడియో, రచయితల సంఘం మొదలైన సంస్థల్లో పనిచేస్తున్నారు ఇప్పుడున్న యువ అధ్యాపకులు, 1951-52లో హిందీ నేర్చుకొన్నవారు చైనా అభివృద్ధిని సూచించే ముఖ్య వ్యాసాలను వారు హిందీలోకి తర్జుమా చేస్తున్నారు కూడా ఇప్పటి హిందీస్థాయి తక్కువగా ఉన్నా ప్రశంసనీయమైన కృషి కొనసాగించుచున్నారు

ఇప్పుడు 45 వేల మాటలతో హిందీ-చైనా శబ్దకోశం తయారవుతున్నది హిందీ భాషాధ్యయనం వల్ల ఇది వారి ఉత్సాహాన్ని మాత్రమేగాక, చైనా భారతదేశాల సంస్కృతి పరస్పరం పంచుకోడానికి బాగా తోడ్పడుతుంది

భారతదేశం నుండి అధ్యాపకులను కూడా చైనా ప్రభుత్వం ఆహ్వానించింది అలా వచ్చిన ఏడుగురిలో శ్రీ జగదీశ్ చంద్రజైన్ కూడా ఉన్నారు వారిలో ముగ్గురు, ప్రసాద్, ప్రభ, మలాన్ ఇంకా ఇక్కడే వున్నారు వారానికి 10-14 గంటలు హిందీ నేర్పుతారు తీరిక వేళలలో హిందీ చైనా శబ్దకోశం తయారు చేయుటలో తోడ్పడతారు భారతీయ అధ్యాపకులు చైనా విద్యార్థుల సన్నిహిత మిత్రులయ్యారు

హిందీయేగాక, ఉర్దూలో కూడా ఒక తరగతి ప్రారంభించబడింది కొంతకాలం ఏర్పడినతర్వాత ఇతర భాషలు కూడా బోధించబడతాయి ఇలాంటి ప్రయత్నాలవల్ల ఇరుదేశాల సాంస్కృతిక సంబంధాలు పెంపొంది దృఢమైత్రికి దారితీస్తాయి



చైనా జాతీయోద్యమ పితామహుడు సన్ యేట్ సేన్



చైనా మహానాయకులు చౌ, లీషావుచీ చూటే మావో,

అనేకదేశాలతో చైనా స్నేహ సాంస్కృతిక సంబంధాలు

నవచైనా అవతరణను అమెరికా నేటికి గుర్తించడం లేదు కాని, ప్రపంచంలోని నలుమూలల నుండి 122 దేశాలవారు 1,500 ప్రతినిధి వర్గాలుగా చైనా వచ్చి, యీ పదేళ్లలో పర్యటించి వెళ్ళారు

చైనా యువకులు 88 దేశాలతో వ్యాయామ సంబంధాలు నెలకొల్పుకున్నారు

బాండుంగ్ సమావేశానంతరం ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా దేశాలనుండి 7 సార్లవరకు ప్రతినిధి వర్గాలు చైనాకువచ్చి వెళ్లాయి చైనా నుండి 400 ప్రతినిధివర్గాలు వివిధదేశాలు వెళ్ళి ఆటపాటల పోటీలలో, ప్రదర్శనలలో, ఉత్సవాల్లో పాల్గొన్నాయి

1954 నుండి విదేశాలతో సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి చేసుకొనేందుకు చైనాలో అనేక సంస్థలు ఏర్పడ్డాయి పెద్ద పెద్ద పట్టణాలన్నింటా అటువంటి సంస్థలు నెలకొన్నాయి 40 దేశాల్లో ప్రముఖులైనవారు తమ దేశాల్లో చైనామిత్రత్వ సంఘాలను ఏర్పాటు చేశారు

"ప్రపంచంలో అభివృద్ధికరమైన విలువైన శాస్త్రాన్ని, సంస్కృతిని మేము అధ్యయనం చేస్తాం మా విశిష్టతలను, సంప్రదాయాలను ఇతరులకు తెలియజెప్పుతాం అంతర్జాతీయ స్నేహాన్నీ, విధానాన్నీ, శాంతినీ మేము కాంక్షిస్తాం" అని విదేశాలతో సాంస్కృతిక సంబంధాలు ఏర్పరచుకునే చైనా ప్రజాసంఘం అధ్యక్షుడు చూకుయేన్ ప్రకటించారు

సిద్ధాంత ఆచరణల కలయిక

రైతులతో విజ్ఞానవేత్తల గోష్ఠి

చైనా వాయవ్య దిశలోని షెన్సీ రాష్ట్రంలో, యీ సంవత్సరం సమృద్ధికరమైన గోధుమ పంట ఆ రాష్ట్రంలో యెలా సాధ్యమయిందో పరిశీలించడానికి వ్యవసాయ విజ్ఞానశాస్త్రవేత్తలు రైతులు ఒకచోట సమావేశమయ్యారు విజ్ఞాన శాస్త్రవేత్తలు సైద్ధాంతిక విషయాలను గురించి యెక్కువగా మాట్లాడారు ఎక్కువ పంటను పండించిన రైతులు తమ ప్రత్యక్ష అనుభవాలను గురించి చెప్పసాగారు ఆహారాల కాలపు పంటలు గడిచిన అనుభవాలను వినియోగించుకొనే ఉద్దేశ్యంతో యీ సమావేశాన్ని రాష్ట్రీయ కారులు జరిపించారు

చైనా దేశంలోని గోధుమోత్పత్తి ప్రాంతాల్లో షెన్సీ ప్రధానమైనది ఈ రాష్ట్రం యొక్క విశిష్టత యేమిటంటే, సారవంతంకానివి భావింపబడుతున్న అనేక భూములలో గొప్ప పంట సాధింపబడింది సమావేశంలో విజ్ఞాన శాస్త్రవేత్తలు, రైతులు అధికోత్పత్తికిగల కారణాలను తమ తమ అనుభవాలనుబట్టి తెలియజేశారు షెన్సీ రాష్ట్రంలో 8 అంశాల కార్యక్రమం యేవిధంగా అమలు జరుపబడిందో వారు తెలియజేశారు ఈ కార్యక్రమం అమలే అధికోత్పత్తికి కారణభూతమయినది

రైతులలో అనేకమంది అపారమైన అనుభవాన్ని గడించారు ఉదాహరణకు గోధుమ పంటకు వచ్చే చీడను యెలా నివారించాలో వారికి అనేక పద్ధతులు తెలుసు కాని వాటిని వివరించి చక్కగా చెప్పలేక పోయారు ఇప్పుడు విజ్ఞాన శాస్త్రవేత్తలతో పరిచయం కలగడంవల్ల ఆ చీడలు యే విధంగా వస్తాయో వారు తెలుసుకొనగలిగారు రైతులకు యిటువంటి సమావేశాలు చాలా ఆసక్తిదాయకంగా ఉంటున్నాయి సంప్రదాయక వ్యవసాయ పద్ధతులకు వెనుకగల శాస్త్రీయ కారణాలు వారు తెలుసుకొనగలిగారు విజ్ఞాన శాస్త్రవేత్తలు కూడా యిదేవిధంగా యీ సమావేశం నుండి లాభాన్ని పొందారు "రైతులతో ఒక్కసారి మాట్లాడితే అనేక గ్రంథాలు చదివిన లెక్కవుతుంది" అని వారు గ్రహించారు

సుఖ సంపదలతో తులతూగుతున్న నవ సమాజం

ఆబాల గోపాలం ఆనందోత్సాహాలతో అలరారుతున్న విధం

బానిస బంధనాలను బ్రద్దలుగొట్టి సమాన హక్కులు సాధించిన చైనామహిళలు

పూర్వం చైనా సమాజం వర్గదోపిడీ, సామ్రాజ్యవాదుల దోపిడీకి గురై అధోగతి నుండేది. అందులో స్త్రీ జాతికి ఏ మాత్రం హక్కులు లేవు. పరిగణా పురుషులకు బానిసలుగా స్త్రీలు మెలగేవారు. విజ్ఞానం, సౌఖ్యం కంటు తెలియగా, ఊడిగం చేస్తూ ప్రతి రోజూ చైనా స్త్రీల పాదాలను మాత్రం పెరగనీయకుండా బూట్లలో బంధించేవారు. వారి బ్రతుకు అలాగే [illegible]

నవచైనాలో స్త్రీ జాతి జీవితం మారిపోయింది. నూతన సమాజంలో సమాన హక్కులు, స్వాతంత్ర్యం, గౌరవం, అభివృద్ధి అన్నీ చైనా మహిళల [illegible] నేడు నిలిచాయి.

“ఇంట్లో పనిభారం తగ్గి, పెద్ద పెట్టున స్త్రీలు కూడా ఉత్పత్తి కార్యక్రమంలో పాల్గొన్నప్పుడే మహిళలకు విముక్తి కలుగుతుంది”ని మహా నాయకుడు ఫ్రెడరిక్ ఎంగెల్స్ చెప్పారు. నవచైనా స్త్రీలకు ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా సిద్ధాంత రీత్యానే గాక ఆచరణ రీత్యా పురుషులతో పాటు సమాన హక్కుల్ని ప్రసాదించింది. నూతనంగా ఏర్పడిన ప్రజాకమ్యూన్లు, ఆకమ్యూన్లు ఏర్పరచుకొన్న ఉమ్మడి భోజనశాలలు మహిళలను వంటభారంనుంచి విముక్తి చేసి వివిధరంగాలలో అభివృద్ధి గాంచటానికి అవకాశాలు కల్పించాయి.

ఒక్క హోనాన్ రాష్ట్రంలోనే కోటి మంది మహిళలు ఇంటిపనుల్లో గతంలో వుండేవారు. నేడు కమ్యూనిస్టు భోజనశాలల్లో వంటశాలల్లో వంటచేసేవారు ఇతర పనులు చేసేవారూ గాక 20 లక్షలమందికి మించి వుండరు. అలాగే పసిబిడ్డల క్రెచీలు కిండర్ గార్టెన్లలో పనిచేసేవారు మరో 20 లక్షలుంటారు. పోగా 60 లక్షల మంది ఆ పైన [illegible] రంగాలలో పనిచేయటానికి అభివృద్ధి గాంచడానికి అవకాశం కల్గింది.

స్త్రీలు యీనాడు పొలాల్లోనూ ఫ్యాక్టరీల్లోనూ పనిచేసి అభివృద్ధి గాంచడానికి వీలుగా కొన్ని ప్రత్యేక సదుపాయాలు చేయబడ్డాయి.

ప్రసూతికి ముందూ వెనక ఏ ఇబ్బందీ లేకుండా పూర్తి జీతంతో 56 రోజులు సెలవు ఇస్తున్నారు. స్త్రీలకు పని యివ్వడం విషయంలో మరికొన్ని ముఖ్యసూత్రాలనుకూడా చైనాలో పాటిస్తున్నారు. [illegible] దినాల్లో మెట్టపొలాల్లో తప్ప మాగాణి పొలాల్లో పనియివ్వరాదు. గర్భిణీ స్త్రీలకు తేలిక పనినిమాత్రమే యివ్వాలి. పసిబిడ్డ తల్లులకు ఇంటికివచ్చి పోయేందుకు వీలుగా దగ్గరన్న ప్రదేశాల్లోనే పని చూపాలి.

ఇటువంటి సదుపాయాల అండదండలవల్ల పొలాల్లో, ఫ్యాక్టరీల్లో, కార్యాలయాల్లో కార్మికులుగా, నిపుణులుగా విద్యావేత్తలుగా స్త్రీలు పని చేయగలుగుతున్నారు. స్త్రీలు ట్రాక్టర్లు, రైళ్ళు నడుపుతున్నారు. విద్యా వైద్యశాఖల్లో పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతం పనిలో నూరింట 45 మంది స్త్రీలు పాల్గొంటున్నారు.

గొప్పరాజకీయవేత్తలుగా, కమ్యూన్ల నిర్వాహకులుగా స్త్రీలు రాణి [illegible] కెక్కుతున్నారు. దేశం మొత్తం మీద అన్ని స్థాయిల్లోనూ ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల్లో అయిదోవంతు స్త్రీలున్నారు. జిల్లా పరిపాలనా స్థాయిలో అధ్యక్షులుగానూ ఉపాధ్యక్షులుగానూ 8 వేల మందికి మిగుల మహిళలు కార్యభారం వహించారు.

చైనాలో యీనాడు ఏర్పడి పనిచేస్తున్న 24 వేల కమ్యూన్లకు కమ్యూన్ల అధ్యక్షులుగానూ ఉపాధ్యక్షులుగానూ 5500 మంది మహిళలు ఎన్నికై బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

నవచైనాలో ప్రతిరంగ భాగంగా గాక ఆనందోత్సాహాలతో స్త్రీలు అలరారుతున్నారు.

వ్యాయామ క్రీడలకు అపూర్వ ప్రోత్సాహం, ప్రోద్బలం

‘ఆసియాలో జబ్బు మనిషిగా’ పరిగణింపబడుతూ వచ్చిన చైనా మనిషి ‘మహామనిషి’గా పేరొంది అన్ని రంగాల్లోనూ అమోఘమైన విజయాలను సాధిస్తున్నాడు. వ్యాయామ రంగంలో సాధించిన విజయాలు ప్రపంచాన్ని దిగ్భ్రాంతి పరచాయి.

వ్యాయామం, ఆటలు, క్రీడలలో ప్రభుత్వ విధానంవల్ల, ప్రోద్బలంవల్లా ఘనవిజయాలు సాధిస్తున్నారు.

విముక్తికి పూర్వం ఆటలు వగైరా ఏ కొద్దిమందికో కలిగిన “విలాస” విషయం. సాధారణ ప్రజానీకానికి వాటిల్లో ప్రవేశం చేసే స్థితిలేదు. ప్రావీణ్యం సంపాదించే అవకాశం [illegible]

మూడేమూడు పర్యాయాలు చైనా ఒలింపిక్సులో పాల్గొన్నది. ఒక్కసారి మాత్రం—పోల్ వాల్ట్‌లో—ఆమెను రౌండును చేరగలిగారు. ఇదీ విముక్తికి పూర్వస్థితి.

మరి యీనాడో!

‘రోజూ పదినిమిషాల వ్యాయామం శక్తి సోషలిజం నిర్మాణంలో ఒడుదుడుకులగా పాల్గొనవచ్చు’ నన్నది నినాదంగా, ప్రతివారి చైతన్యంగా వుంది.

ప్రజల జీవన ప్రమాణం పెంపొందుతూ వుండడంతో, అధిక సంఖ్యలో ఆటలు స్పోర్ట్సువైపు ప్రజానీకం వస్తున్నారు. విద్యాలయాల్లో, ఫ్యాక్టరీల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విశ్రాంతివేళ రేడియోద్వారా యివ్వబడే సూచనల ఆధారంగా సంగీతానికి అనుగుణంగా, వ్యాయామం చేయడం సర్వసామాన్య విషయం.

కైలాన్ బొగ్గుగనుల్లోనే మూడు వందల పైగా బాస్కెట్ బాల్ టీములున్నాయంటే, వ్యాయామంపట్ల ఎంతటి ఆసక్తి, విస్తృతమైన ప్రవేశం వున్నదో బోధపడుతుంది.

ఒలింపిక్సులో గుర్తించబడినవే గాక, చైనా జాతీయ క్రీడలను ఊషూ, (బాక్సింగ్‌లో చైనాపద్ధతి) చైనా పద్ధతి కుస్తీ విశేషమైన ప్రోత్సాహం యివ్వబడుతున్నది.

క్రీడారంగంలో చైనా చేస్తున్న కృషికి, సాధిస్తున్న విజయాలకు ప్రమాణంగా సెప్టెంబరు 13 నుండి జరిగిన అఖిల చైనా ప్రథమ క్రీడారంగ పోటీలను పేర్కొనవచ్చు.

వీనిలో 10,000 ఆటగాళ్ళు పాల్గొంటున్నారు. వీరిలో అన్ని జాతులవారూ, అన్ని వర్గాలవారూ, వృత్తులవారూ సంబంధించిన 7708 మంది పురుషులు, 2423 మంది స్త్రీలు పాల్గొంటున్నారు. ఇందులో అత్యధికుల వయస్సు సగటు 20 సంవత్సరాలు.

క్రీడారంగంలో నిష్ణాతులైన 1000 మంది దీనిలో పని చేస్తున్నారు. [illegible] క్రీడారంగ నిపుణులు [illegible] కొన్ని తరహాల పోటీల కమిటీల అధ్యక్షులుగానూ పని చేశారు.

అంతర్జాతీయ పోటీల్లో ప్రఖ్యాతి గాంచిన జంగ్ తువే - టువాన్ (టేబుల్ టెన్నిస్) చెన్ చింగ్ కాయ్ (బరువులెత్తుట) మరియు సియాంగ్ సియుంగ్ చీలీ యూ [illegible] (ఈత), హుయుంగ్-హుయ్, చావో చింగ్-కాయ్ (బరువు ఎత్తుట) ఛెంగ్ ఫెంగ్ - జంగ్ (ఎత్తు దూకుట) పాల్గొంటున్నారు. వీరు ఆయా క్రీడల్లో ప్రపంచ రికార్డులు నెలకొల్పినవారూ, బహుమతులు పొందిన వారున్నూ.

1952-59 మధ్య ఆటగాళ్లు 1725 జాతీయ రికార్డులు స్థాపించారు. ఇందులో ప్రవీణులైన 191 మంది ‘మాస్టర్ ఆఫ్ స్పోర్ట్సు’ బిరుదాన్ని సాధించుకున్నారు.

గత సంవత్సరం 472 మంది 840 కొత్త రికార్డులు నెలకొల్పారు. వీరిలో 876 మందికి ‘మాస్టర్ ఆఫ్ స్పోర్ట్సు’ బిరుదు లభించింది.

ఈ సంవత్సరం ఆగష్టు నాటికి 88 మంది చైనా ఆటగాళ్ళు 16 రకాల్లో 26 ప్రపంచ రికార్డులు నెలకొల్పారు. వారిలో ఒకరు జంగ్ తువే టువాన్ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ సాధించారు.

గత కొద్ది సంవత్సరాల్లో చైనా వెయిట్ లిఫ్టర్లు గణనీయమైన విజయాన్ని సాధించారు. బాంటమ్ వెయిట్ తరగతిలో, చెన్ చింగ్-కాయ్ 133 కిలో గ్రాముల బరువు ఎత్తి, 1956 లో ప్రపంచ రికార్డు స్థాపించి, తరువాత తానే, నాల్గు పర్యాయాలు ఆరికార్డునే మించి, 140 కిలో గ్రాముల బరువు ఎత్తాడు. ఇంతవరకు ఎవ్వరూ క్లీన్ అండ్ జర్క్‌లో యింత బరువు ఎత్తలేదు. ఈ సంవత్సరం లైట్ బరువు తూగినందున ఫెదర్ వెయిట్ తరగతిలో పోటీచేశాడు. ఈ సంవత్సరం మార్చి నెలలో 148 పౌన్ల క్లీన్ అండ్ జర్క్ పద్ధతిలో ఎత్తి అప్పటి ప్రపంచ రికార్డును మించారు. హువాంగ్-చియాంగ్ హుయ్, చావో చింగ్ [illegible] విద్యార్థులు, మిడిల్ వెయిట్ తరగతి, జర్క్ పద్ధతిలోనూ, రెండవవారు లైట్ హెవీ వెయిట్ తరగతి జర్క్ పద్ధతిలోనూ, కొత్త ప్రపంచ రికార్డులు నెలకొల్పారు.

ఈ సంవత్సరం జరిగిన టేబుల్ టెన్నిస్ 25వ ప్రపంచ పోటీల్లో చైనా ఆటగాళ్ళు పాల్గొన్నారు. పురుషుల సింగిల్స్‌లో జంగ్-తువే-టువాన్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారు.

చైనా పురుషుల, స్త్రీల టీములు రెండూ తృతీయస్థానాన్ని పొందాయి. చైనా ఆటగాళ్ళు, స్త్రీల సింగిల్స్ డబుల్స్ లోనూ, మిక్సెడ్ డబుల్స్ లోనూ కూడా తృతీయస్థానంలో వచ్చారు.

పర్వతారోహణ చైనాకు క్రొత్త అయినా చైనా జట్లు విజయాలు [illegible] పొందుతున్నాయి. ఎనిమిదిమంది స్త్రీలతో కూడిన 33 మంది చైనీయులు మంచుకొండల తండ్రి అనబడే ముస్తాగ్ అటా శిఖరాన్ని అరోహించి, ప్రపంచ రికార్డు నెలకొల్పారు. ఈ శిఖరం సముద్రమట్టానికి 7546 మీటర్ల ఎత్తున వుంది.

క్రీడారంగంలో చైనా ఆటగాళ్లు సాధించిన యీ విజయాలకు ముఖ్యకారణం, ఇతరదేశాలలో చైనావారి పర్యటన చైనాలో విదేశీ ఆటగాళ్ళ పోటీలు వీటివల్ల చైనా ఆటగాళ్ల సామర్థ్యము పెరగడమే గాక అంతర్జాతీయ స్నేహానికి, పరస్పరావగాహనకూ దోహదం చేసింది.

ఇంతకుపూర్వం వెనుకబడివున్న చైనా దేశమూ, ఆ దేశపు క్రీడాకారులూ యీనాడు మహత్తర విజయాలు సాధిస్తున్నారు. [illegible] అంతర్జాతీయ పథంలో చైనాకు స్థానం లేకుండా చూశారు సామ్రాజ్యవాదులే, క్రీడారంగంలో కూడా యీ విధానాన్నే అవలంబిస్తున్నారు.

క్రీడారంగంలో, ‘రెండు చైనాల’ సిద్ధాంతాన్ని అంగీకరించబోమని స్పష్టంచేశారు చైనా క్రీడాకారులు.

సామ్రాజ్యవాదుల ఈ వైఖరికి నిరసనగా, గత ఒలింపిక్ కమిటీనుండి చైనా వైదొలగింది.

అనేక ఘనవిజయాలు సాధించడానికి, చైనా ప్రభుత్వమూ, కమ్యూనిస్టు పార్టీ అవలంబించిన విధానమే కారణం.

“ఉత్సాహంతో మనసంతా [illegible]
దేశ [illegible]”

అన్న ‘[illegible]’ ప్రశ్నను నాదూ చేసుకొని పురోగమిస్తున్నారు.

కొద్ది క్రీడామందిరాలూ, క్లబ్బులూ ఏర్పరిస్తేనో, కొంత డబ్బు వెచ్చిస్తేనో చాలదు. తిండి, గుడ్డ, సుఖవంతమైన జీవితం, విశ్రాంతి వుండి, సరైన విధానం చేపడితే ఎంతటి గొప్ప విజయాలు సాధించవచ్చునో చైనా చేసి చూపెడుతోంది.

మేజర్ జనరల్ లీచెన్ సతి

చైనా విముక్తి సేనలో లీచెన్ ఏకైక మహిళా జనరల్. ఆమెకు 32 సంవత్సరాల సైనిక జీవితం వుంది. విప్లవానికి పూర్వం ఆమె విప్లవ పోరాటాల్లో పాల్గొన్నది. చరిత్రాత్మకమైన 8 వేల మైళ్ల సైనిక యాత్రలో ఆమె పాల్గొన్నది.

నవచైనా అవతరించిన తర్వాత ఆమె సైన్యంలో రాజకీయ బాధ్యతను నిర్వహించింది. కొరియా యుద్ధంలో చైనా వలంటీరు దళాల రాజకీయ శాఖకు ఆమె ప్రధాన కార్యదర్శిగా పనిచేసింది.

ఇప్పుడు సైనిక న్యాయశాఖలో ఆమె డిప్యూటీ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నది. ఆమె భర్త కూడా ఒక సైనికాధికారి [illegible] జనరల్ గాన్-స్యూ-షి.

విముక్తిసేన ఆగస్టులో జరుపుకున్న 32వ వార్షికోత్సవం సందర్భంలో మేజర్ జనరల్ లీచెన్ వీరగాథలను, విప్లవ పోరాటాలను కొన్నింటిని చైనాలో ప్రకటించారు.

- నవచైనా బాలబాలికలు, యువతీ యువకులు, మహిళలు నవసమాజం కల్పించిన అవకాశాలనూ హక్కులనూ సద్వినియోగం చేసుకొని పురోగమిస్తున్నారు. ఆరోగ్య, విద్యా, విజ్ఞానాలు వారిని ఉజ్వల భవిష్యత్ నిర్మాణానికి పురికొల్పుతున్నాయి

భావి పౌరులు బిడ్డలు. భవిష్యత్ నిర్మాతలు వారే. [illegible] పాలు చేసిన సమాజం రాణించడం అసంభవం.

కాని, దురదృష్టకరం, చైనాలో బిడ్డల జీవితాలూ, ఆరోగ్యపోషణనూ గురించిన [illegible] పాలకులు అలక్ష్యం చేశారు. [illegible] అనేది లోకవాక్యంగా చెల్లుతూండే రోజులవి.

నేడు బిడ్డలు అల్లారుముద్దుగా నర్సరీలలోనూ, క్రెచీలలోనూ, కిండర్ గార్టెన్లలోనూ ఆరోగ్యం



షాంఘైలో ఒక నర్సరీ

గాదు పెంపొందుతూ వుంటారు. తల్లులవుండి బిడ్డలు, ప్రసూతిసమయంలో అనుభవించే బాధా భారాలు ముక్కి పనులవల్ల, ధనుర్వాతంతో చనిపోయేవారు. “బిడ్డలు పుడుతున్నారేగాని, అవి [illegible] విజ్ఞానం పొందగలుగుతున్నారు.

విముక్తికి పూర్వం చైనాలో 126 నర్సరీలు మాత్రమే వుండేవి. అవి సామాన్యులకు అందుబాటులో వుండేవిగాదు. విముక్తి అయిన [illegible] రెండు సంవత్సరాల్లోనే నవచైనాలో పసిబిడ్డల పోషణ కేంద్రాలు ఏర్పరచబడ్డాయి. 1958 నాటికి నర్సరీలు, క్రెచీలు, కిండర్ గార్టెన్లు 49,80,000 వరకు ఏర్పడినాయి. అందులో 677 లక్షలమంది బిడ్డలు ఆడుకుంటూ పాడుకుంటూ అభివృద్ధి గాంచుతున్నారు.

ప్రాథమిక దశలో బిడ్డలకు విద్యా సౌకర్యాలు [illegible] ఏర్పడ్డాయి. 1949 నాటికి బడికి వెళ్ళవలసిన పిల్లల్లో బాలబాలికల చదువుకు సైతం వెళ్ళగలిగేవారు 25 శాతం మాత్రమే వుండేవారు. 1958 నాటికి 85 శాతం బిడ్డలు ప్రాథమిక విద్య నభ్యసిస్తున్నారు. వారి సంఖ్య 860 లక్షలవరకూ పెరిగింది. అసలు బీద [illegible] ప్రతి బాలబాలికా చదువుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

వ్యవసాయ శాస్త్రాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులు పొలంలో రైతు కూలీల అనుభవాలు తెలుసుకొంటున్న దృశ్యం

కార్మికులకు వసతులు

(8 వ పేజీ తరువాయి)

చైనా [illegible] భీమా సౌకర్యాలు అమలు జర్పబడుతున్నాయి. కార్మిక భీమా నిబంధనల ప్రకారం భీమా కర్తవ్య ఖర్చులను పరిశ్రమ శాఖలే భరించవలసి వుంటుంది. అది రెండు విధాలుగా వుంటుంది. కొంత భీమా ఖర్చు పరిశ్రమల చేత కార్మికులకే నేరుగాను ఇవ్వబడుతుంది. మరికొంత మొత్తం కార్మిక సంఘాలకు యివ్వబడుతుంది. ఆ మొత్తాన్ని కార్మిక సంఘాలు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తాయి. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలోనే ప్రభుత్వం కార్మికుల భీమా, వైద్య సౌకర్యాల కోసం 1080 కోట్ల యువాన్లను ఖర్చు చేసింది.

నేడు చైనాదేశంలో కార్మికులకు సమిష్టి ప్రాథమిక భీమా సౌకర్యాలు కల్పింపబడి, వారి ఆరోగ్యం కాపాడబడుతున్నది. గత 10 సంవత్సరాల్లో కార్మిక సంఘాలు 86,093 పడకలు గల 208 ఆరోగ్య కేంద్రాలను, పారిశ్రామిక సంస్థలు, గనులు 40 858 పడకలుగల 1,469 ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాయి. హాంగ్ చౌ, అన్షాన్, ట్సింగ్‌టావ్, డైరెన్, టాయ్‌సరస్సు, పెయిటైహో మొదలైన రమ్యమైన ప్రాంతాలలో యీ ఆరోగ్యకేంద్రాలు నిర్మింపబడ్డాయి. గత పది సంవత్సరాల్లో కోటానుకోట్ల కార్మికులు, కార్యాలయోద్యోగులు యీ ఆరోగ్య కేంద్రాల్లో గడిపి ఆరోగ్యాన్ని [illegible]

చైనాలో ఇప్పుడు స్త్రీలకట్ల, రిటైర్ అయిన కార్మికులకట్ల ప్రత్యేక శ్రద్ధ చూపబడుతున్నది. పురిటిసమయంలో కార్మిక స్త్రీలకు 56 రోజులు పూర్తి జీతంతో సెలవు ఇవ్వబడుతుంది. బిడ్డ పెంపకంకోసం ఆర్థిక సహాయం చేయబడుతుంది. ఫ్యాక్టరీలు, గనులు స్త్రీ కార్మికుల సంరక్షణ కోసం శిశు సంరక్షణాలయాలను, బాలోద్యానవనాలను నెలకొల్పాయి.

ఈ విధంగా కార్మిక స్త్రీల కష్టాలు తీర్చబడ్డాయి. కార్మిక సంఘాలు వృద్ధులు, అశక్తులు అయిన కార్మికుల కోసం 16 కేంద్రాలను నెలకొల్పాయి. రిటైర్ అయిన కార్మికులకు వారి పూర్వపు నెల జీతంలో 50 లేక 70 శాతం పెన్షన్‌గా లభిస్తుంది. కుటుంబాలు ఉన్నవారు రిటైర్ అయిన తర్వాత తమ ఇష్టమున్న చోట కుటుంబాలతో నివసించవచ్చు. ప్రత్యేకంగా రిటైర్ అయిన వారికోసం నిర్మింపబడిన గృహాల్లో శేషజీవితాన్ని గడుపుతారు.

కార్మికులకు గృహవసతి

విముక్తికిపూర్వం చైనాలోని కార్మికులు నివసిస్తూ ఉండిన గృహాల విస్తీర్ణం 5,000 000 చదరపు మీటర్లు మాత్రమే. గత పది సంవత్సరాల్లో ప్రజా ప్రభుత్వం కార్మికులకోసం 100,000,000 చదరపు మీటర్ల విస్తీర్ణంగల గృహవసతిని కల్పించింది. దాదాపు 5,000,000 మంది కార్మికులు తమ కుటుంబాలతో కొత్త ఇళ్లల్లోకి మారారు. కార్మికులు స్వయంగా ఇండ్లను నిర్మించుకొనే దానికి గూడా ప్రభుత్వం సహాయం చేస్తున్నది. ఈవిధంగా 80,00,000 చదరపు మీటర్ల గృహవసతి కల్పించబడింది. దాదాపు 1,00 000 మంది కార్మికులు వారి కుటుంబాలతో స్వంత గృహాల్లోకి మారారు.

షాంఘై, టియన్ స్టిన్, షెన్ యాంగ్, చెంగ్ చౌ, ట్సినాన్, డైరెన్ మొదలైన ప్రధాన నగరాల్లో కొత్త కార్మిక పేటలు లేస్తున్నాయి. ఈ కార్మిక పేటల్లో శిశు సంరక్షణాలయాలు, పోస్టాఫీసులు, వినియోగదార్ల సహకారసంఘాలు, ఫలహారశాలలు మొదలైన సమస్తమూ యీ పేటల్లో ఉన్నాయి. పాఠశాలలు, సినిమా హాళ్ళు, క్లబ్బులు నిర్మింపబడ్డాయి.

కార్మికులు యీ పేటల్లోని కొత్త ఇండ్లలోకి మారుతున్నప్పుడు తలిదండ్రులను [illegible] పూర్వపు రోజులను గుర్తుకు తెచ్చుకొంటూ ఒక కార్మికుడు ఇలా అన్నాడు: “ఇటువంటి మంచి యిండ్లలో నివసించే భాగ్యం పూర్వం లేకపోయింది. నేను తిండి, గుడ్డ, తల దాచుకోను స్థలం లేకుండా అవస్థపడుతుంటే మా యజమానులు అన్ని భోగభాగ్యాలను అనుభవిస్తుండేవారు. సోషలిజం యొక్క వరంగా మా జీవితాలు అంతగా బాగుపడతాయి.”

గత పది సంవత్సరాల్లో చైనా కార్మికుల జీవన పరిస్థితులు యెంతో మెరుగుపడినా శతాబ్దాల నాటి వెనుకబాటుతనంవల్ల జీవన ప్రమాణాలు ఇంకా కావలసినంతగా పెరగలేదు. ఈ వెనుకబాటుతనంనుండి బయటపడడానికి ఇంకా తీవ్రంగా కృషి చేయవలసి వుంటుంది. కమ్యూనిస్టు పార్టీ సరియైన నాయకత్వంక్రింద, సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాల సహాయంతో, ఉత్పత్తిని మరింతగా పెంపొందించుకోవడం ద్వారా చైనా దేశ కార్మికులు మరింత ఉత్తమమైన జీవితాన్ని సాధించుకోగలుగుతారు.

8 కోట్ల ఎకరాల్లో చెట్లు

పదేళ్లలో నవచైనా 8 కోట్ల 80 లక్షలయకరాల్లో చెట్లు నాటి అడవిని అభివృద్ధి చేసింది. బ్రిటన్ భూభాగానికి మించిన విస్తీర్ణం యిది. కొమింటాంగు [illegible] కాలం కంటే [illegible] వందరెట్లు అధికం యిది.

ఉక్కు పరిశ్రమ

ఈ సంవత్సరం మొదటి 7 మాసాల్లోనే మూడు నుండి 14 మూర్ల ఘనపు మీటర్ల శక్తిగల 14 కొలిమిలను ఉక్కు చైనా తయారుచేసింది.

చైనాలో నిరుద్యోగ సమస్య నివారణ

చైనా విముక్తికిముందు పట్టణాల్లో ఉన్న 40 లక్షలమంది నిరుద్యోగులకు నేడు పనికల్పించబడింది. విముక్తి అనంతరం పట్టణాల్లోని పునర్నిర్మాణ కార్యక్రమాల్లో మొదటి 1958కి 1 కోటి 80 లక్షలమందికి, పని కల్పించబడింది. అంటే సంవత్సరానికి సగటున 18 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించబడ్డాయి. నిరుద్యోగులలో అనేకమందికి సాంకేతిక విద్య నేర్పేందుకు, నూతన ఉద్యోగాలలో చేరేందుకు తగిన శిక్షణ, అవకాశాలు ఉచితంగా కల్పించబడ్డాయి. వారికి ఇతర విధాలుగా ఉన్న ఆర్థిక చిక్కులను కూడా ప్రభుత్వం తొలగించింది.

గ్రామీణ ప్రాంతంలో పరిశ్రమల్ని, రవాణాదారుల్ని, విద్య, వైద్య, సాంస్కృతిక సౌకర్యాల్ని వృద్ధి చేయడం వలన, సహకార వ్యవసాయాన్ని పెంపొందించడం వలన, ప్రయివేటు వ్యాపార వాణిజ్యాల్లో మార్పులు తేవడం వలన, ఉద్యోగావకాశాలు పెంపొందాయి. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగం వాస్తవంగా మటుమాయమైంది. ఇది పెట్టుబడిదారీ వ్యవస్థమీద సోషలిస్టు వ్యవస్థ విజయం.

జీవితంలో ప్రవేశించేందుకు వయస్సు వచ్చిన యువకులందరకు తగిన ప్రభుత్వ డిపార్టుమెంటులలో లేబర్ డిపార్టుమెంటు ఉద్యోగవసతి కల్పిస్తున్నది.

1948 లో చైనా కార్మికులసంఖ్య 24 లక్షలు. సోషలిస్టు పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉత్పత్తి మూలంగా నిరుద్యోగం తొలగించబడి తరువాత సంవత్సరాలలో అంటే 1958 మొదటికి వారి సంఖ్య 2 కోట్ల 40 లక్షలయింది.

[illegible] వీరిసంఖ్య దాదాపు ఒకకోటి హెచ్చింది అంటే, మొత్తం కార్మికుల సంఖ్య దాదాపు 3 కోట్ల 25 లక్షలు. వీరిలో సగంమంది పరిశ్రమల్లోనూ, రవాణా [illegible] కమ్యూనికేషన్ శాఖల్లోనూ పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు నూటికి 15 పాళ్ళు స్త్రీలు.

స్త్రీలలో దాదాపు 2,80 000 మంది మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆవర్ష కార్మికుల స్థానాన్ని ఆక్రమించారు.

ఈ విధంగా ’58 మొదటికి చైనాలో నిరుద్యోగం మాయమయింది.

ఒళ్లు కాలినవారి ప్రాణరక్షణ

గత పదేళ్ళలో ఒళ్ళు కాలినవారిని రక్షించడంలో ప్రత్యేక అభివృద్ధి కనుపించింది. శరీరంలో దాదాపు సగభాగంవరకు కాలిపోయిన 103 మందికి చికిత్స చేయగా, 92 గురు రక్షించబడ్డారు. దాదాపు 90 శాతం వరకూ శరీరం కాలిన 42 మందికి చికిత్స చేయగా, 24 మంది రక్షించబడ్డారు.

చైనాలో విద్యాభివృద్ధి

వివిధ దశల్లో విద్యార్థుల సంఖ్య

(అంకెలు - లక్షల్లో)

	ప్రాథమిక విద్య	మాధ్యమిక విద్య	ఉన్నత విద్య
1946	236 8	18 8	1 5
1949	243 9	12 7	1 1
1952	511	31 4	1 9
1957	642 8	70 8	4 4
1958	920	150	7 9

ప్రజా కమ్యూన్లు

(8వ పేజీ తరువాయి)

పగా అవకాశాలను కల్పించే కమ్యూన్లు స్థాపించుకొన్నారు. తమ దారిద్ర్యం నుండీ, వెనుకబాటుతనం నుండీ త్వరగా బయటపడడానికి ఇలా చేశారు.

గత సంవత్సరం వసంతం, వేసవి కాలాల్లోనే హోనాన్, మరికొన్ని రాష్ట్రాల్లో కొన్ని చోట్ల యీ ప్రజా కమ్యూన్లు వెలిశాయి. వెంట వెంటనే యీ ప్రజా కమ్యూన్లను చూచిన వెంటనే ఇతర ప్రాంతాలవారు కూడా వాటిని అనుసరించసాగారు. కొద్ది మాసాల్లోనే గ్రామీణ ప్రాంతాలన్నీ ప్రజాకమ్యూన్లమయమయ్యాయి.

ప్రజాకమ్యూన్ల ఉద్యమం పెద్దపెట్టున కొనసాగుతున్న ప్రజా ఉద్యమం కావడంవల్ల, అది పూర్తిగా ఒక కొత్త విషయం కావడంవల్ల అందులో పొరపాట్లు ఉండకపోవని చౌ-ఎన్-లై అన్నారు. ప్రజా కమ్యూన్లు శైశవదశలో ఉన్నప్పుడు కొన్ని పొరపాట్లు సంభవించిన మాట నిజమే కాని, అతిత్వరలోనే అవి సరిదిద్దబడ్డాయి.

నూతన సమాజ వైతాళికులు

ప్రజాకమ్యూన్లు సంఘటితం కావడంతో వాటివల్ల చేకూరే లాభాలు ప్రస్ఫుటం కాసాగాయి. వ్యవసాయం, పసుసంపద మరింతగా అభివృద్ధిలోనికి వచ్చినప్పుడు వాటి లాభాలు ఇంకా [illegible] తెలియవస్తాయి.

“ప్రజా కమ్యూన్లకు సమిష్టి యాజమాన్య లక్షణాలు వున్నాయి. యావత్ప్రజా యాజమాన్య లక్షణాలుకూడా వాటిలో అప్పుడే అంకురప్రాయంగా కనబడుతున్నాయి” అని ప్రధాని చౌ ఎన్-లై అన్నారు. ప్రజా కమ్యూన్లు భవిష్యత్తుకు మంచి నిర్మాణ రూపాన్ని, అనుభవాన్ని చేకూర్చగలవని భావించబడుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో సమిష్టి యాజమాన్యం యావత్ప్రజా యాజమాన్యం క్రిందకు మారడానికీ, సోషలిజం నుండి కమ్యూనిజంకు మారడానికీ ప్రజా కమ్యూన్లు దోహదం చేస్తాయి.

ప్రజా కమ్యూన్లు అద్భుతంగా పని చేస్తున్నాయని ప్రధాని చౌ ఎన్-లై తెలియజేశారు. “సోషలిజానికి వ్యతిరేకమైన పాత బూర్జువా వాదులు మాత్రమే ప్రజాకమ్యూన్లు పెనునష్టం కలగజేస్తాయని అన్నారు. ప్రజలకూ, సోషలిజానికి వ్యతిరేకమైన ఇతర అభివృద్ధి నిరోధకులు కూడా అలాగే అన్నారు.”

భోజనశాలలు

ప్రధాని చౌ ఎన్-లై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా నెలకొల్పబడిన సామూహిక భోజనశాలలను గురించి కూడా మాట్లాడారు. పట్టణాలలో కూడా ఇటువంటి సామూహిక భోజనశాలలు నెలకొల్పబడ్డాయి. ఇవన్నీ ప్రజలు స్థాపించుకొన్న సంస్థలే. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో యీ సామూహిక భోజనశాలలు కొన్ని సంవత్సరాల క్రితమే ప్రారంభమయ్యాయి. అతి త్వరలో అవి యితర ప్రాంతాలకు ప్రాకాయి.

ఈ సామూహిక భోజనశాలలు ప్రజల అవసరాల కనుగుణంగా స్థాపింపబడడంవల్ల ప్రజలు వాటిని బలపర్చారు. ముఖ్యంగా కార్మిక స్త్రీలు వీటిని హర్షించారు. ఎందుకంటే, అవి వారికి ఇంటిచాకిరీ తప్పించి ఉత్పత్తిలో పాల్గొనడానికి అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ప్రజలు తమంతట తామే వచ్చి వీటిలో చేరుతున్నారు.

ఈ పద్ధతితో పాటే, కొన్ని ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి భాగాన్ని పంచే పద్ధతి కూడా అవలంబించబడుతున్నది. దీని ఫలితంగా సామూహిక భోజనశాలలు సంఘటితమవుతున్నాయి.

ప్రాజెక్టుల నిర్మాణంలో [illegible]

1958వ సంవత్సరంలో నవచైనా నూతనోత్సాహంతో పరవళ్ళు తొక్కుతూ అభివృద్ధి అయింది. ఆ సంవత్సరం ప్రజలు, ప్రభుత్వం [illegible] కొని పెద్ద ప్రాజెక్టులు, మధ్యరకం చిన్నరకం ప్రాజెక్టులు, కట్టలు, కాలవలూ నిర్మించుకోవడంవలన 8 కోట్ల యకరాల భూమి అదనంగా సాగులోకి వచ్చింది. దాదాపు [illegible] అంత భూమికి నీటిసరఫరా జరుగుతూంటే అంత భూమి అదనంగా ఆ ఒక్క సంవత్సరమే సాగులోకి వచ్చింది. 1958 లో మొత్తం నీటిపారుదలతో సాగైన భూమి 16 కోట్ల 65 లక్షల యకరాలవరకూ వున్నది.

మొత్తం సేద్యపుభూమిలో 1957 నాటికి 31 శాతం భూమిమాత్రమే నీటిపారుదల వలన సాగుచేయబడుతూండగా ఆశాతం 1958 నాటికి 60 వరకూ పెరిగింది.

ప్రజలు 57 [illegible] కాలం నుండి 58 ఆకురాలు కాలంలోగా 5,800 కోట్ల ఘనపు మీటర్ల మట్టిపని గాని రాతిపని గాని చేశారు. ఈ మట్టితోనూ రాయితోనూ 16 అడుగుల ఎత్తున 16 అడుగుల వెడల్పున భూమి చుట్టూ 68 చుట్లుగోడ కట్టవచ్చు.

కురుమద్దాలిలో భూస్వాముల దౌర్జన్యం
పంచాయితీ ఎన్నికల సందర్భంగా

కురుమద్దాలి, సెప్టెంబరు 28

గుడివాడ తాలూకా కురుమద్దాలిలో అక్టోబరు 26 న పంచాయితీ ఎన్నికలు జరుగుతాయి. ఆ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం తమకు అనుకూలంగా వుండదేమోనని భయపడ్డ భూస్వాములు ముందుగానే వ్యవసాయ కార్మికులపైన అనేకరకాల దౌర్జన్యాలు చేస్తున్నారు. తమకు ఓటివ్వమని నిర్బంధిస్తూ డబ్బు ఆశచూపుతున్నారు.

ఇవన్నీ పనిచేయకపోవటంతో భూస్వాములు రబ్బీ పాలేర్లను పనులనుంచి తొలగిస్తున్నారు. కొత్త రజకులను తీసుకొని రావటానికి ప్రయత్నిస్తున్నారు.

ఇతర గ్రామాల్లో అనేక సంవత్సరములనుంచి వుంటున్న వారినీ, ఇతర చోట్ల ఓటర్లయిన వారినీ తీసుకొచ్చి కురుమద్దాలిలో ఓటర్లుగా చేర్పించుటకు కూడా క్లెయిమ్లు దాఖలు చేసినారు.

ఈవిధంగా గ్రామములో అశాంతి పరిస్థితులు సృష్టించి, కార్మిక వర్గాన్ని కేసులలో ఇరికించి భయపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. (వి వి)

రేడియో

శుక్రవారం అక్టోబరు 2

విజయవాడ

ఉదయం 6-30 శుభోదయం వాద్య సంగీత, 6 40 భక్తిరంజని 7-0 ఆం వా, 7-15 పొలాల పాడి దేవి (హైదరాబాదునుండి రిలే), 7 40 గాంధీ ... 8-0 ఆం వా, 8-15 హిందీ వార్తలు మధ్యాహ్నం 12-30 కార్మికులకు 1 0 ఈవర గాంధీజీ 1-30 ... (హైదరాబాదునుండి రిలే) 1-40 వార్తలు 1-50 ఆం వా, సాయంత్రం 6 0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6 15 గ్రామస్థులకు, 7-0 ఆం వా, 7 15 గ్రామస్థులకు, 7-30 వార్త, జయంతి (మద్రాసునుండి రిలే) 9 0 ఆం వా 9-15 రాగప్రస్తారము, 9 30 ఆదిఒక మహోదయం - రూపకం, 10 30 సమాప్తి

హైదరాబాద్ - (బి)

ఉదయం 6-30 సుప్రభాత్ మధ్యాహ్నం 12-30 కార్మికులకు (విజయవాడనుండి రిలే) 1-0 ..., 1 30 సంగీత..., 2 0 ... సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 ఆం వా 7-15 గ్రామస్థులకు, 7 30 వార్త, జయంతి (మద్రాసునుండి రిలే) 9 0 ఆం వా, 9 15 గాంధీ గీతావళి నిలయ విద్వాంసులు; 9 30 ఆదిఒక మహోదయం (విజయవాడనుండి రిలే) 10 30 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 30

[మధ్యాహ్నం గం 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి : తులం	122 8 0	
మొహరు	[illegible] 4 0	
నవరసు	79 8 0	
వెండి 100 తులములు	102 0 0	
తులము	1 1 0	

ధాన్యం ధరలు

24 సెంబరు	రూ 32 0 0
సంకరబ్బాలు	29 8 0
12 సెంబరు	28 0 0
అక్కుళ్ళు	27 0 0
కుసుమ	27 8 0

బియ్యం ధరలు

24 సెంబరు	రూ 74 0 0
సంకరబ్బాలు	70 0 0
12 సెంబరు	67 0 0
అక్కుళ్ళు	65 0 0
కుసుమ	64 0 0

అపరాల ధరలు

మినుములు 240సేర్లు		55 0 0
కందులు	44/50	0 0
పల్లెపెసలు(మాగాణి)		48 0 0
పచ్చపెసలు 230 సేర్లు		48 0 0
పచ్చపెసలు(మెట్ట)	44/49	0 0
సెనగలు (తెల్లవి)		45 0 0
సెనగలు (పంజాబ్)		37 8 0
ధనియాలు 256సేర్లు		45 0 0
వులవలు	38/48	0 0
ఆముదాలు		45 0 0
పంచదార (వుయ్యూరు)		118 0 0
కొబ్బరి మార్కెట్టు		39 0 0
బెల్లం మణుగు	9/-	10 0 0
బెల్లం ,,	6 0 0	8 0 0
మిర్చి ,,	[illegible]	30 0 0
పసుపు ,,	2 2-0	2 13 0
ఉల్లికందం ,,	11-0-0	15 0 0
పప్పులు ,,		36 0 0
నూనెలు 177 సేర్లు		
వేరుసెనగ నూనె		66 0 0
కొబ్బరి		67 8 0
నువ్వుల నూనె		18 18 0
కొబ్బరి 160 కాయలు		24 14 0
కొబ్బరికాయలు 1000 కాయలు	251/	225
పుంజాలు 100		99 8 0
ఖద్దరు సారెలు		91 12 0

తిరుగుబాటు అణచివేత పిమ్మట అభివృద్ధి చెందుతున్న లాసా

లాసాలో తిరుగుబాటు అణిచివేయబడిన తర్వాత నేడు శాంతి భద్రతలు నెలకొన్నాయి. తిరుగుబాటుదార్లు విచ్ఛిన్నమైపోగా తిరుగుతున్న రోజుల్లో ప్రజలు అక్కడికి ప్రవేశించటానికి భయపడేవారు. ఇప్పుడు స్త్రీలు, పురుషులు హాయిగా తిరుగుతున్నారు. తిరుగుబాటుదార్లచేత కొంతభాగం విధ్వంసం చేయబడిన టిబెట్ రహదారిపైన ఇప్పుడు చక్కగా రాకపోకలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలనుంచి గాడిదలపైన వస్తువులు తీసుకొని రాబడుతున్నాయి. బౌద్ధ మఠాలలో లామాలు ఉదయం పూట, సాయంత్రం పూట ప్రార్థనలు చేస్తున్నారు. జోఖాన్ మఠంలో టాంగ్ రాజవంశీయుల కాలంలో నాటబడిన విల్లో చెట్లచుట్టూ ప్రదక్షిణ చేయడానికి అనేకమంది లామాలు, భక్తులు పూర్వంలాగే వస్తున్నారు.

నగర మంతటా ఇప్పుడు పరిశుభ్రంగా ఉన్నది. వీధులన్నీ చదును చేయబడ్డాయి. తిరుగుబాటుదార్లచేత విధ్వంసం చేయబడిన పోతాలా, నార్బులింగా మధ్య రోడ్డు తిరిగి బాగు చేయబడి ప్రజా హాస్టల్, పోతాలా రాజభవనానికి మధ్య కొత్తగా ఒక రోడ్డు వేయబడుతున్నది. వీధులు, పరిశుభ్రముగా ఉంచడానికి ప్రజలు ప్రయత్నిస్తున్నారు. ప్రతి ఉదయం స్త్రీలు, వృద్ధులు ఇండ్లముందు వీధులను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారు. తిరుగుబాటు రోజుల్లో లాసా నదిమీద నిర్మించబడుతున్న జలవిద్యుత్ కేంద్రం పని ఆగిపోయింది. ఇప్పుడు పని తిరిగి ముమ్మరంగా సాగుతున్నది.

రాజకీయంగా ముందడుగువేసిన లాసా కార్మికులు సాంస్కృతికాభివృద్ధి కోరుతున్నారు. నగరంలో లాసాలో రెండు ప్రాథమిక పాఠశాలలు తెరవబడ్డాయి. కాని పూర్వపు టిబెటన్ స్థానిక ప్రభుత్వం వాటిని అభివృద్ధి చేయనివ్వలేదు. తర్వాత చదువుకోవడానికి వెళ్ళిన బాలలందరికీ ఆ పాఠశాలల్లో ప్రవేశం లభించలేదు. తిరుగుబాటు అణచివేయబడిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పాత పాఠశాలలు రెండింటికి తోడుగా కొత్త పాఠశాలలు ప్రారంభించబడ్డాయి. ఇప్పుడు అవి కూడా సరిపోవటం లేదు. కొత్త పాఠశాలలను పెట్టడానికి ప్రజలే స్వయంగా ప్రయత్నిస్తున్నారు. జూన్ మాసంలో 28 ప్రాథమిక, వయోజన విద్యా పాఠశాలలు ప్రారంభించబడ్డాయి. వయోజన విద్యా పాఠశాలల్లో శ్రీ ఎన్గాపో ఎగాపుకొంటున్నారు. నగరంలో ఆరు ఔషధశాలలు, వైద్య సమాజాలు స్థాపించబడ్డాయి. వాటిలో మొత్తం 200 మంది సభ్యులున్నారు.

తిరుగుబాటు అణచివేయబడిన తర్వాత జూన్ మాసం మధ్య కాలం వరకు 1,400 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు చూపించబడ్డాయి. అనేకమంది సేవకులు ధనవంతుల చెరనుండి విముక్తి చేయబడ్డారు. పూర్వం ఒక్కడ గాంధీ తండ్రి (?) "అంటరానివారు" మరికొందరు ... ఇప్పుడు వసతి సౌకర్యంగల ఇళ్లలో ఉంటున్నారు. ప్రభుత్వం వారికోసం నిర్మించిన ఇండ్లలో ఉంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు చేసుకోవటానికి వెళ్లి ఇప్పుడు పూర్వం మరికొన్ని చోట్ల ఉంటున్నవారు ఇప్పుడు తాళ్లలో ఇళ్లు కట్టుకొని ఉన్నారు. తోటలు వేసారు. 28 పేద కుటుంబాలతో ఏర్పడిన ఒక ఉత్పత్తి దళం 88 ఖాళీల బీడు భూమిని సేద్యంలోకి తెచ్చి దీనికి నీటి కాలువను నిర్మించుకోవడానికి గ్రామ ప్రజావిముక్తి సైన్యం సహాయం కోరింది.

* ఖాల్ అంటే 26 పౌండ్ల విత్తనాలు చల్లగల భూమి. అంటే ఒక ఖాల్ ధాన్యం చల్లటానికి వీలయ్యే భూమి అని అర్థం.

జూన్ చివర వేసవిలో 21 రోజుల పాటు సమావేశమయిన టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రాంత సన్నాహక సమితి రెండవ ప్లీనరీ సమావేశం "ప్రజాస్వామ్య సంస్కరణల తీర్మానాన్ని" ఏకగ్రీవంగా ఆమోదించింది. టిబెట్ చరిత్రలోకెల్లా ఎంతో ప్రాముఖ్యత వున్న యీ తీర్మానం ప్రకారం తిరుగుబాటుదారులు * భూస్వాములు అనే భేదం లేకుండా ప్రతి ప్రభుస్వామ్య సంస్కరణలు అమలు జరుపబడుతాయి. ఈ సంస్కరణలు శాంతియుత పద్ధతుల ద్వారా ప్రవేశపెట్టబడతాయి. మొదట కౌలు పద్ధతి, బానిస విధానము రద్దు చేయబడతాయి. కౌలు మొత్తాలు, వడ్డీ మొత్తాలు తగ్గించబడతాయి.

ఆదాయ పన్ను (సివిల్ గ్రాంట్) స్త్రీ, పురుషులు, ధనికులు, పేదలు, విద్యావంతులు, అందరికీ ... కొత్త రోడ్లమీద నేటి రాత్రి శాంతియుతమైన ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రజా సంకలన సమితి సమావేశం ముగిసిన రోజున లాసా ప్రజలు ఒక బహిరంగ సభను ఏర్పాటు చేసి సంస్కరణల తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తున్నామని తెలియజేసారు. 'దానవుల అభివృద్ధి నిరోధకులను సవిధానాన్ని నిర్మూలించి ప్రజాస్వామ్య సంస్కరణలను సంపూర్ణంగా అమలుపరుస్తాం' అని నినాదాలను చేసారు.

* ఈ పద్ధతి అంటే కట్టిచాకిరీ పద్ధతి

రెండవ శతాబ్దంలో భూమి కంపనం చేయబడుతుంది. తిరుగుబాటులో పాల్గొన్న భూస్వాముల భూమి పరిహారం ఇవ్వబడకుండా ...

ఆరోగ్య సాధన

(8వ పేజీ తరువాయి)

ఈ వ్యాధి పూర్తిగా తుడిచిపెట్టబడింది.

కాలాజార్ (నల్లజ్వరం) పూర్వం తగిలిన ప్రాంతాలలో ఇప్పుడు 100 కి 90 పాళ్ళు ఈ వ్యాధి నిర్మూలనమైంది.

కలరా, ప్లేగు, మశూచికం, నిర్మూలించబడ్డాయి. మంచూరియాలో 1910 49 మధ్య కాలంలో మూడు సార్లు ప్లేగు పెద్దఎత్తున వచ్చింది. లక్షలమంది చనిపోయారు.

టైఫస్, జ్వరం తిరగబెట్టడం లాంటివి ఇప్పుడు చాలా తక్కువ. మలేరియా చాలాభాగం తగ్గిపోయింది. సుఖరోగాలు దాదాపు పూర్తిగా నిర్మూలించబడ్డాయి.

విముక్తి అనంతరం, పొంగు వంటి వాటి మూలంగా శిశుమరణాలు ఇప్పుడు 100 కి 80 నుండి 95కి వరకు నిర్మూలించబడ్డాయి.

చైనా అంతటా, ఫ్యాక్టరీలలో, గనులలో ఆరోగ్యకరమైన, నిరపాయ పరిస్థితులు కల్పించటానికి ఎక్కువ శ్రద్ధ చూపి చేయడమూ దీనికి తోడ్పడింది. సిలికోసిస్ వ్యాధిని నిర్మూలించడంలో చాలా విజయాలు సాధించబడ్డాయి. ఎక్కువ ఉష్ణోగ్రత గల ఉక్కు తదితర పరిశ్రమలలో, వర్క్‌షాప్‌లలో ఉష్ణోగ్రత తగ్గించే ప్రత్యేక విధానాలను అనుసరించటం వల్ల పరిశ్రమ గారాలలో, గాలిలో దూళి లేకుండా చేయడం సక్రమంగా జరుగుతున్నది.

ఉత్తర కొరియా, ఈశాన్య చైనా లలో అమెరికా బాక్టీరియా యుద్ధం ప్రారంభించినప్పుడు, వారి ప్రయత్నాలను ఓడించటానికి ఆరోగ్య కార్యక్రమం ప్రారంభించబడింది. ఇది 1952 లో ప్రారంభమై ఇప్పుడు కూడా కొనసాగుతూనే వుంది.

ఈగలను, దోమలను, ఎలుకలను, పిచ్చుకలను నిర్మూలించడానికి దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగింది. ముసలి వాళ్ళనుండి చిన్న పిల్లలవరకు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో చైనా ప్రజలు మరింత శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేటట్లు చేశారు. పూర్వం కొమింటాంగ్ పరిపాలనలో సుఖరోగాల బాధ విరివిగా ఉండేది. ఒకప్పుడు అది సైన్యంలోనూ, రాత్రిళ్ళు పిల్లలకూ కలిగింది. గత సంవత్సరం ఈ నగరంలో దాదాపు ఎలుకలన్నీ లేకుండా చేశారు. ప్రపంచ ఆరోగ్య సమితి డైరెక్టర్ జనరల్ ఇటీవల ఇక్కడ పర్యటించి, న్యూయార్క్ పట్టణంలో ఎంత మంది ఈగలు, దోమలున్నారో అన్ని ఎలుకలు అంటే - 80 ... పర్యటన సమయంలో పొంగు ... ఉద్యమం నిర్మూలనా కార్యక్రమం ప్రశంసనీయమైంది.

1957 లో చైనా వైద్య శాస్త్ర అకాడమీలో, వైద్య పరిశోధన ప్రధానమైన ప్రాతిపదిక ఏర్పరచబడింది. ముందుగా వ్యాధినివారించుట కొరకు వివిధ ప్రధానాంశాలలో ఈ పరిశోధన చేయబడుతుంది. ఈ అకాడమీకి అనుబంధించబడిన 10 సంస్థలలో, పరిశ్రమలలో ఆరోగ్యం, మందులు, వృత్తులమూలంగా సంభవించే వ్యాధులు, అంటువ్యాధులు, పరాన్నజీవి వ్యాధులు, ప్రయోగ పరిశీలన చేసే ఔషధాలు - మొదలైనవి వున్నాయి.

తెనాలిహోటల్ వర్కర్ల సభ

తెనాలి సెప్టెంబరు 28

తెనాలి పట్టణ హోటల్ వర్కర్ల యూనియన్ యామాన్యవ నిన్న రాత్రి రణరంగచౌక్‌లో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ సూర్యదేవర మల్లిఖార్జునరావు (బి ఎ బి యల్) గారు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ వి సుబ్బారావు (కార్యదర్శి, విజయవాడ హోటల్ వర్కర్స్ యూనియన్) శ్రీ పి సుబ్రహ్మణ్యం (కార్యదర్శి గుంటూరు సిటీ హోటల్ వర్కర్స్ యూనియన్) గార్లు హోటల్ వర్కర్ల సమస్యలను గురించి, ఐక్య ఉద్యమ నిర్మాణ ఆవశ్యకతను గురించి మాట్లాడారు.

పంచాయితీ ఎన్నికలు

పాయకరావుపేట, సెప్టెంబరు 27

విశాఖజిల్లా యలమంచిలి తాలూకా పాయకరావుపేట గ్రామ పంచాయితీకి ఏకగ్రీవంగా శ్రీయుతులు దాసరి బుల్లి వెంకట్రావు, (కమ్యూ), గొర్లె సూర్యారావు (కమ్యూ సానుభూతి), జక్కుల నూక రాజు (క), లాలెటి సత్తెయ్య (క), బంగారి అప్పన్న (క సా), వెలిరెడ్డి సత్యనారాయణ (కాం), తేలకాయల సోమయ్య (కాం), దాడి సూర్యనారాయణ (కాం), దాసరి వీర్రాజు గార్లు (కాం) ఎన్నికయినారు.

శ్రీ దాసరి బుల్లి వెంకట్రావు గారిని అధ్యక్షులుగాను, శ్రీ లలిత ఇరుగంటి రామతులశమ్మ గారిని శ్రీ సభ్యురాలుగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మురమండ

రాజమండ్రి తాలూకా మురమండ పంచాయితీకి శ్రీయుతులు బొబ్బ బాపన్న (అధ్యక్షులు), జాస్తి చిన రామచంద్రయ్య, పైడిమళ్ళ గంగులు, కర్రి పూడి సత్తిలింగం, కూనాలారి విస్సయ్య, కూనాలారి భీమన్న, కోటపల్లి సుబ్రహ్మణ్యం, ఈదర కొండలరావు, కట్టిమూటి తిరుపతిరావు గార్లు ఎన్నికయ్యారు.

జనార్ధనపురం

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా జనార్ధనపురం శ్రీయుతులు జంగ పోటిరంగారెడ్డి (అధ్యక్షులు) మలిరెడ్డి రామకృష్ణారెడ్డి, కాండ్రు మాధవదాసు, కొండపల్లి లక్ష్మీ నరసింహారెడ్డి, మలిరెడ్డి రామకుటుంబరెడ్డి, సరికొండ గంగాధరరావు, గూడపాటి ధర్మయ్య, గోట్రు సోమయ్య, శ్రీమతి ఆవుల సుబ్బమ్మ.

కారంచేడు

గుంటూరుజిల్లా కారంచేడు పంచాయితీకి శ్రీయుతులు నాగర్ల మూడిలక్ష్మీనారాయణ (అధ్యక్షుడు) పూటుమూరి పాపారావు, తేళ్ళ యెహోషువ, బనుగు సిద్ధయ్య, పోతిన బుల్లి బాబయ్య, పోతిన నాయుడమ్మ, దగ్గుపాటి రామానారాయణ, యార్లగడ్డ చాదరమ్మ, యార్లగడ్డ తిరుపతిరాయుడు, శ్రీమతి బసుగు సంతోషమ్మ గార్లు ఎన్నికైనారు.

నిడమలూరు

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా నిడమలూరు పంచాయితీలోని అన్ని స్థానాలలోను కమ్యూనిస్టు అభ్యర్థులు గెలుపొందారు. కాంగ్రెస్ వారు అన్ని స్థానాలకు పోటీచేసి ఓడిపోయారు.

ఎన్నికైన కమ్యూనిస్టు అభ్యర్థులు శ్రీయుతులు నూతలపాటి వెంకట సుబ్బయ్య, వక్కలంక వెంకయ్య (మాజీ అధ్యక్షులు), కొమ్మినేని వెంకటస్వామి (మాజీ ఉపాధ్యక్షులు), పిడుగురాళ్ళ కృష్ణయ్య (కసా రి), పేరాబత్తిని కొండయ్య (కసా రి), కాకుమాని బుచ్చయ్య, కాకుమాని రామయ్య, బాలంరెడ్డి రామిరెడ్డి (కసా), బెజవాడ లక్ష్మీనారాయణ, చల్లా చెన్నారెడ్డి గార్లు.

అరిపిరాల

గుడివాడ తాలూకా అరిపిరాల పంచాయితీకి శ్రీయుతులు యలమంచిలి వెంకటేశ్వరరావు (అధ్యక్షుడు) యర్రచెట్టి కృష్ణయ్య, బోడపు లక్ష్మయ్య, గరికపాటి బలరామయ్య, బోగాది సూర్యప్రకాశరావు, నప్పులఇస్మాయిల్, దోమతోటి వీరరాఘవులు గార్లు ఎన్నికైనారు. శ్రీమతి యలమంచిలి రంగనాయకమ్మగారిని శ్రీ సభ్యురాలుగా ఎన్నుకొన్నారు. వీరిలో ముగ్గురు కమ్యూనిస్టులు, ఒకరు స్వతంత్ర పార్టీ బలపరచినవారు.

తిప్పనగుంట

తిప్పనగుంట పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ కొనిపాని సుబ్బారావు గారు ఎన్నికైనారు. శ్రీ సభ్యురాలుగా శ్రీమతి కాకే చంద్రమ్మ, సభ్యులు శ్రీయుతులు నారాయణరావు, ఎం రఘురయ్య, ఎం ఏసురత్నం, కె యంగెసు, డి సుబ్బయ్య, ఎం గోపాలరావు గారలు ఎన్నికైనారు.

దుక్క

శ్రీయుతులు పల్లి సత్య, కటిపూడి సూర్యనారాయణ, శ్రీకాకుళపు సూర్యారావు, దాసం వీర్రాజున్న, తూము సుబ్బారావు, తోట నాగేశ్వరరావు, బళ్ళ చినమల్లిఖార్జునుడు, కాలెపు భీమయ్య, శ్రీమతి బళ్ళ సూర్యకాంతమ్మ గార్లు ఎన్నికైనారు.

అధ్యక్షులుగా శ్రీ కటిపూడి సూర్యనారాయణ గారు ఎన్నుకోబడ్డారు.

కొరగల్లు

గుంటూరు తాలూకా కొరగల్లు పంచాయితీకి శ్రీయుతులు పల్లె కొండయ్య, తోట రామారావు, గోగంటి వెంకటేశ్వర్లు, గల్లపోతు రామచంద్రయ్య, భోగు అంజిరెడ్డి, టైపోగుల వెంకయ్య, టైపోగు రామకోటయ్య, శ్రీమతి గోవిదేని చిన్న సోమమ్మ (శ్రీ సభ్యురాలు) ఎన్నికైనారు.

పంచాయితీ అధ్యక్షుల, శ్రీ సభ్యుల ఎన్నిక

నూజివీడు, సెప్టెంబరు 28

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా ముసునూరు బ్లాక్ ఏరియాలో ఈక్రింది గ్రామాలలో పంచాయితీ అధ్యక్ష ఎన్నికలు జరిగాయి.

ముసునూరు శ్రీ నాగులు వెంకట సుబ్బయ్యగారు [ప్రస్తుత బ్లాక్ ఛైర్మన్]

గోపవరం శ్రీ పాములపాటి గంగయ్య

చల్లాపురం శ్రీ వెలగ నాగేశ్వరరావుగారు

వల్లెలమూడి శ్రీ సభ్యుల కృష్ణారావుగారు

బొమ్మలూరు శ్రీ కంభంపాటి సూర్యనారాయణగారు

సూరేపల్లి శ్రీ బూసి మంగయ్యగారు

ముక్కొల్లుపాడు శ్రీ సుంకర పరంధామయ్యగారు (ఏకగ్రీవం)

రమణక్కపేట

రమణక్కపేట డాక్టర్ శ్రీ పోకల శంకరరావుగారు శ్రీ సభ్యురాలుగా శ్రీమతి అక్కినేని వరలక్ష్మిగారిని ఎన్నుకొన్నారు.

రోలుపడి

రోలుపడి గ్రామపంచాయితీ అధ్యక్షులుగా శ్రీ సుభి నాగభూషణం గారు ఎన్నికైనారు (కమ్యూనిస్టు సానుభూతిపరులు)

వావిలాల

వావిలాల పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ కొమ్మినేని తిరుపతయ్య (కమ్యూనిస్టు) గారు ఎన్నికైనారు.

మునుకుళ్ల

మునుకుళ్ళ పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ పుల్లారెడ్డిగారు ఎన్నుకోబడ్డారు.

వాముకుంట్ల

వాముకుంట్ల పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ చండయ్యగారు ఎన్నికైనారు.

కొండపల్లి

కృష్ణాజిల్లా కొండపల్లి పంచాయితీ ఉపాధ్యక్షులుగా కంచి చంద్రరావు గారు (కమ్యూనిస్టు) ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

లంకలకలవగుంట

లంకలకలవగుంట గ్రామపంచాయితీకి అధ్యక్షులుగా శ్రీ కలవగుంట వెంకట సుబ్బ సుబ్బరాజు(?) గారు ఎన్నికైనారు.

వేమూరు

తెనాలి తాలూకా వేమూరు ... పంచాయితీకి అధ్యక్షులుగా శ్రీ కోగంటి వెంకటేశ్వర రావుగారు (కమ్యూనిస్టు) ఎన్నికైనారు.

యామని

తెనాలి తాలూకా యామర్తి గ్రామ మేజరు పంచాయితీకి అధ్యక్షులుగా శ్రీ పసుపులేటి పిచ్చయ్యగారిని ఎన్నుకున్నారు.

పరుచూరు

గుంటూరుజిల్లా పరుచూరు మేజరు పంచాయితీ అధ్యక్షులుగా పోరంకి వెంకటస్వామి శ్రీ నాయుడుశెట్టి వెంకటస్వామి గారు (బాపట్ల తాలూకా రైతు సంఘ ఉపాధ్యక్షులు) ఎన్నికైనారు. శ్రీ సభ్యురాలుగా శ్రీమతి బంగారు(?) లక్ష్మీదేవమ్మగారు ఎన్నికైనారు.

ఇదుకూరుపేట

నెల్లూరు తాలూకా ఇందుకూరు పేట (బిట్ I) గ్రామ పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ పెముజాల వెంకట సుబ్బయ్య (తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు) గారు శ్రీ సభ్యురాలుగా శ్రీమతి శింగంశెట్టి కృష్ణవేణమ్మగారు ఎన్నికైనారు.

గుడివాకలంక

పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరు తాలూకా గుడివాకలంక పంచాయితీ శ్రీ సభ్యురాలుగా శ్రీమతి సైదు లక్ష్మమ్మగారు ఎన్నికైనారు. పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ ఘంటసాల దుర్గయ్యగారు ఎన్నికైనారు.

కేసముద్రం ఫిర్కా పంచాయితీ అధ్యక్షుల సమావేశం

మానుకోట, సెప్టెంబరు 25

మానుకోట తాలూకా కేసముద్రం ఫిర్కా కమ్యూనిస్టు, మరియు సోషలిస్టు డెమాక్రటిక్ పార్టీకి చెందిన పంచాయితీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, సభ్యుల సమావేశం యిటీవల యిక్కడ జరిగింది.

సమావేశంలో శ్రీ కొండపల్లి గోపాలరావుగారు పంచాయితీ చట్టం, విధులు, బాధ్యతలు గురించి మాట్లాడారు.

తర్వాత ఎన్నికలు ముగిసి మూడు మాసాలైనా డిపాజిట్లు వారికి చేయకుండా నిరసిస్తూ వాటిని వెంటనే వాపసుచేయాలని, తిరుగు పంచాయితీల కిర్వవలసిన వాటాలు, జిల్లా బోర్డునుండి ఒక్కొక్క పంచాయితీకి మంజూరైన రు 100 లు వెంటనే యివ్వాలనీ, బి డెవలప్మెంట్ కార్యక్రమాలు వెంటనే పంచాయితీలకు బదిలీ చేయాలనీ, రికార్డులు, బాధ్యతలను తక్షణం ఎన్నికైన కొత్తబోర్డులకు ఒప్పచెప్పాలని సమావేశంలో తీర్మానించారు.

లేఖలు

గ్రామవైద్యుల రిజిస్ట్రేషన్

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ గ్రామ వైద్యసంఘం ప్రెసిడెంటు గారికి లేఖను విశాలాంధ్రలో చూశాను. అనేక సంవత్సరముల తరువాత ప్రభుత్వం యిప్పటికైనా కదిలి యే కోవయొక రూపములో ఆయుర్వేద వైద్యులను కూడ వైద్యులుగా గుర్తించుటకు సిద్ధపడింది. ఈ పదవ నామశాస్త్రి మెంటు ఉపయోగించుకొని తమవారిని ఎ బి సి డి క్లాసులకోసం ఆందోళనచేస్తే బాగుంటుంది. కాని "ప్రథమ కబళే మక్షికాపాతః" అన్నటు ఆ దోరణ తేలగొట్టి అనేక వేలమంది వైద్యుల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కుంటుపరచవద్దని మనవి

ఆరుండి రఘు,

విద్యావైద్య కిద్యాగ్రేసర గ్రూప్, సాలూరు

ఇ యస్ యల్ సి ఇంగ్లీషు పాఠ్యపుస్తకములు

ఆర్యా,

ఈ సంవత్సరము జూన్ 8 దశ రోజులలో పాఠశాలలు తెరవబడెను. 8 వ తరగతికి గల వచ్చేపు తెలుగు పుస్తకము లేదు. 1960 సంవత్సర పరీక్షకు నిర్ణయింపబడినది కాని ఈ విషయము జూలై ఆఖరువరకు కాని తెలియలేదు. ఈ సంవత్సరము ఇంగ్లీషు పుస్తకములు సెప్టెంబరు నెలాఖరు వరకు గాని మార్కెట్టులకు సప్లయి కాలేదు. ఈలోపల పాఠశాలలు షుమారు 4 మాసములు పని చేసినవి. 9 మాసములకు బదులు 6 మాసములలో పుస్తకములోని పాఠములన్నియు బోధింపబడినయెడల ఉపాధ్యాయులకు, ఎన్ని కష్టాలు వచ్చేనో బాలబాలికలకు కూడా ఇది కష్టసాధ్యము. కావున ప్రభుత్వమువారు కనీసము 4 పాఠములను, 2 పద్యభాగములను 1960 పరీక్షకు తగ్గించవలెనని కోరుచున్నాను.

వి శ్రీనివాసాచార్యులు, ఆత్మకూరు

మునగాల పరగణా ఉపాధ్యాయుల ఆందోళన

ఆర్యా,

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా మునగాల పరగణా ప్రాంతములను పరిపాలనా సౌలభ్యము కొరకు జూలై 1 నుండి నల్గొండజిల్లా, హుజూర్‌నగర్ తాలూకాల్లో చేర్చినారు. పాఠశాలల ఉపాధ్యాయులు మూడు నెలసరి లెక్కలు, జీతపు బిల్లులు ఎక్కడకు పంపాలో కృష్ణాజిల్లా బోర్డు ప్రెసిడెంట్ ఆఫీసు వారు తెలియజేయలేదు.

నల్గొండజిల్లాబోర్డు శ్రద్ధ వహించటం లేదు. ఆడిటు ఆఫీసులో, ప్రకారం జూలై, ఆగస్టు, సెప్టెంబరు జీతపు బిల్లులు పాఠశాలలకు అందలేదు కాని యీ రోజు వరకు జీతము లేకపోవుటతో కష్టాలకు గురి అయినారు.

ఈ ఉపాధ్యాయులు వారి బాధలు చెప్పలేనివి.

పాఠశాలలన్నింటినీ వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, తెలంగాణా ఉపాధ్యాయులు పొందు జీతములు, ఇతర సౌకర్యములు మాకు కలుగజేయవలెనని కోరుచున్నాను.

ఒక ఉపాధ్యాయుడు

షాపు గుమాస్తాల ఇక్కట్లు

ఆర్యా,

తెలంగాణా "షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్" చట్టాన్ని యజమానులు సక్రమంగా అమలు జరపటం లేదు. గుమాస్తాలు అధికంగా బాధపడుతున్నారు. విశ్రాంతి, ఆరోగ్యములను పొందుటకు ఈ చట్టం తేబడింది. ప్రభుత్వం ఎన్ని చట్టములు చేసినను గుమాస్తాలకు మేలు చేకూర్చలేకపోయింది.

గుమాస్తాలు యజమాని కష్టనిష్ఠూరాలను భరించుకొని తిరిగి తిరిగి పనులు చేయుచున్నారు. వ్యాపారములలో లావాదేవీలుండు పోలో పటాంపాటుగా పనులు కొని అమ్మకటలో యజమానికి సహాయపడుతారు.

గుమాస్తాలను మూడు విధములుగా విభజించవచ్చు. ఒకటి మునీములు, రెండు పద్దుల మునీములు, మూడు చిన్న గుమాస్తాలు. యజమాని తరువాత మునీ అను పెద్దవరము. వీరే దుకాణ మునకు పెద్ద గుమాస్తాలు, చిన్న గుమాస్తాలపై పెత్తనములు చెలాయిస్తారు. ఎవ్వరికైనా చిన్న గుమాస్తాలతో వీరికన్నా జరిగే తప్పులు ఒకప్పుడు మునీంగారే కనుకొంటారు.

కానిమునీముకి పనిచేసే భాగస్తులయొక్క లాభాలు, యజమానులకు కోపం వస్తే మాత్రం చిన్న గుమాస్తాలో పెద్ద గుమాస్తాల మునీంలను అదే ఆస్త్రం ప్రయోగిస్తుంది.

పెద్ద గుమాస్తాలు, యజమాని జోహుకులుగా ఉంటారు. ఒకటి రెండు పార్లు యజమానికి సరిపడకుండా తెంపుకున్నంత మాత్రమునకే వారి వేతనములు, పని రూపాయలు ఎక్కువైపోతుంది. కాని చిన్న గుమాస్తాల వేతనము మూడు రూపాయలు పెంచాలంటే యజమానికి పెద్ద చిక్కు.

వీరి ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా ఉంటాయి. కొద్దిపాటి వేతనముల వల్ల విద్య, విజ్ఞానాన్ని సంపాదించుకోలేని, ఆరోగ్యాన్ని కాపాడుకోలేని స్థితిలో ఉంటారు. అట్టివారి కిల్లుకి 10 సంవత్సరములు సాగానే గుమాస్తాలుగా తయారు అవుతారు. వని, పడిపోవు రూపాయల వేతనం సంపాదించి తల్లిదండ్రుల కష్టాలను పంచుకొని కాలాన్ని వెళ్ళబుచ్చుతారు. గుమాస్తాల బాధలను తొలగించాలంటే యజమానుల గుమాస్తాలతో దురహంకారమును ప్రతిఘటించాలి.

ప్రభుత్వం ప్రకటించిన గుమాస్తాల చట్టమును ఖచ్చితంగా అమలు జరపాలి. అట్లు జరిగిన వారి కష్టాలు దూరమౌతాయి. వారికి వేతనములు చట్టప్రకారము నెల మొదటి వారములో ఇవ్వాలి. సెలవు దినములు, అలవెన్సు ఎక్కువ చేయాలి. గుమాస్తా తమ వ్యాపారమునకు పునాదిరాళ్ళు అని గుర్తించాలి.

వాసి వెంకటేశం కార్యదర్శి,
హైదరాబాద్ గుమాస్తాల సంఘం

లేఖాంశం

దర్శి ఎన్నికల్లో దౌర్జన్యాలు

నెల్లూరుజిల్లా దర్శి పంచాయితీ ఎన్నికల్లో తమ అభ్యర్థికి ఓట్లు వేయలేదని కక్షతో ఎనుదు కోటిరెడ్డి, గ ...

ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు

కంభంపాడు, సెప్టెంబరు 28

తిరువూరు తాలూకా కంభంపాడు గ్రామంలో చిటిపోతుల బూడెమ్మకు ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. ఒకే కాన్పులో జన్మించిన ఈ ముగ్గురు పిల్లలూ బతికి వున్నారు. తల్లీ పిల్లలు కులాసాగా వున్నారు.

రెడ్డిగార్ల పాములవారి కుటుంబాలపై దౌర్జన్యాలకు పూనుకుంటున్నారనీ, ఇందులో ఒకరి పంది పొడిచి చంపారనీ, ఆ దుశ్చర్యల పోలీసు అధికారులు వెంటనే రక్షణచర్యలు తీసుకోవాలనీ దర్శి కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి శ్రీ రమణారెడ్డిగారు వ్రాస్తున్నారు.

డాక్టరుగా వుండండి !

ఇంటివద్దనున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి

INDIAN HOMEOPATHIC COLLEGE,
(VAV) JULLUNDUR CITY

చైనాను గురించి తెలుసుకొనేందుకు చదవండి!

పరిశ్రమలూ వ్యవసాయము చైనా ప్రభుత్వ విధానము	చా ఎన్ లై	0—37
చైనా మహత్తర విజయాలు	ఎ బి కె ప్రసాద్	0 62
చైనా విప్లవ చరిత్ర	అబ్బినేని సుధార దత్తు	4—00
నవచైనాలో నా పర్యటనానుభవాలు	నండూరి రాజేంద్రరావు	1—25
నేటి చైనా	వై విజయకుమార్	1—2)
చైనా రాజ్యాంగచట్టం దాని విశిష్టత	లి షావ్ చీ	1—00
నవచైనా వ్యవసాయ సంస్కరణ (చట్టం - వర్గీకరణ)		0—62

(పోస్టేజి అదనం)

ప్రతులకు

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ
పీపుల్సు బుక్ హౌస్ హైదరాబాదు

Important Publications
From CHINA

A Short History of Sino Indian friendship	0 50
An outline History of China	2 80
Simple geography of China	2 80
A Short History of classical Chinese literature — Feng yuan Chun	0 90
The rise of th Chinese People s Communes — Anna Loui e Strong	1 25
Peoples Communes in China	0 45
Concerning the question of Tibet (Documents speeches etc)	2 30
The life of Hsuan Tsang	2 60
Mao Tse Tung Ninteen poems	0 40
China will overtake Britain	0 40
Dr Sun Yet Sen (Commemorative articles and speeches by Mao Tse Tung Soong Ching Ling Chow En Lai and others)	0 80
Hand book of People's China	2 50

Available at (Postage Extra)

Visalaandhra Publishing House Vijayawada 2
People s Book House Nehru Road Hyderabad

విషపు కోతగాయములు ఆమె జామ్-బక్ వాడే వరకూ జీవితము దుఃఖభాజనము చేసినాయి

ఆమె చేతిమీదనున్న దారుణమైన విషపు కోతలు ఈ యువతిని దుఃఖపెట్టినవి. ఏది వాడినా ప్రయోజనం లేకపోయినది

ఒకనాడామెతో ఒక స్నేహితురాలు లోకప్రసిద్ధమైన మూలికా ఆయింట్‌మెంటగు జామ్-బక్‌ను వాడమని చెప్పినది. కొద్దిగా రాత్రిన్నీ పొద్దునా వాటి మీద రాయాలి అన్నదామె

త్వరలో జామ్-బక్‌లోని శ్రేష్ఠమైన ఔషధ పదార్థములు మూరి ... నొప్పిని తగ్గించి క్రిములను చంపినవి. కొద్ది రోజులలో ఆ కోతగాయములు మాయిపోయినవి

అద్భుతమైన జామ్-బక్ ఆయింట్‌మెంటు కోతగాయములు పుళ్లు కాలిన పుండ్లు గాయములు ఎగ్జిమా ... దీని లోనుంచు క్రొవ్వులు లేవు దీని ప్రతి మందుల షాపులలో అమ్ముదురు

సి ఇ ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి

ఏజెంట్లు దాదా & కో 88 నైనియప్పనాయక్ వీధి మద్రాస్ 1

బండారు నాయకే మృతికి ఐరాస సంతాపం

ఐరాస, సెప్టెంబరు 29

సింహళ ప్రధాని బండారునాయకే మృతికి సంతాప [illegible] ఐరాస జనరల్ అసెంబ్లీలో నేడు ఒక నిముషం మౌనం వహించారు

ఘనా ప్రధానిపై హత్యా బెదరింపు

ఆగ్రా, సెప్టెంబరు 29

ఘనా ప్రధాని డాక్టర్ క్వామీ న్క్రుమాను చంపుతానని బెదరించిన సందర్భంగా ఘనా సివిల్ సర్వెంటు సామ్యూల్ కోర్టోను పోలీసులు నిర్బంధంలో వుంచారు

ప్రకటన

1-9-59 నుండి విజయవాడలోనున్న మా కంపెనీకి వెస్టు గోదావరిజిల్లా [illegible] లోనున్న ది న్యూ యిండియా ఆటో అండ్ యింజనీరింగ్ కార్పొరేషన్ వారికి మధ్య ఏ విధమైన వ్యాపార సంబంధాలు లేవని మీకు వెస్టు గోదావరిజిల్లాకు మా తరఫున రష్యన్ ట్రాక్టర్లకు ఏజంట్లు వారని తెలియజేయుచున్నాము

ఇట్లు

సవఖాన్ అగ్రికల్చరల్ అండ్ కమ్మర్షియల్ కార్పొరేషన్

సోల్ ఎస్ డిస్ట్రిబ్యూటర్సు ఫర్ రష్యన్ ట్రాక్టర్సు ఆంధ్రప్రదేశ్

పంపు నమూనాలలో ముందడుగు

జ్యోతి

యూనిటర్



సెంట్రిఫ్యూగల్ పంపులు

[illegible]

విక్రేతలు

[illegible]

మెస్సర్స్ ఆర్. హరిప్రసాదరావు & సన్సు, బందరురోడ్డు విజయవాడ 2

ఆహార ధాన్యాలకు స్వశక్తిపై నిలబడాలి

శ్రీ పాటిల్ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29

ఎవరొకో ఎక్కువ పంటలను పండించడంలో [illegible] దేశాన్ని ఎదుర్కొంటున్న ఆహారసమస్యను పరిష్కరించగలమని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ చెప్పారు. ఆహార ధాన్యాల కోసం విదేశాల మీద ఆధారపడడం కన్నా, స్వశక్తిమీదనే ఆధారపడవలసిన సమయం వచ్చిందన్నారు.

ఢిల్లీ వాణిజ్యమండలి వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ ఈ విషయం తెలియజేశారు.

ఆయన యింకా యిలా అన్నారు: దేశంలో [illegible] కాని ఇందుకు అనుగుణంగా సాగు భూమి పెరగడం లేదు. పైగా తరిగిపోతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వము, ప్రజలూ ఆహారోత్పత్తిని అధికంచేసేందుకు [illegible] ఆహార ధాన్యాల కొరత ఇప్పుడుగాని, ముందు ముందు గాని అంతగా వుండబోదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనడానికి తగ్గ ఉత్పత్తి అవసరం.

'ఏ ధరలమీద కంట్రోల్సు విధించడమంటే నాకిష్టం లేదు. అయినా ధరలు [illegible] ఆహార ధాన్యాల వ్యాపారంలో [illegible] 10 సంవత్సరాలపాటు ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే [illegible] ఆహార ధాన్యాలను ప్రజలకు అందుబాటులో [illegible] ఉత్పత్తి [illegible] ధరలు [illegible]" అని శ్రీ పాటిల్ అన్నారు

రైతులకు వ్యవసాయ పనిముట్లు, పంపు సెట్లు

ఆంధ్ర ప్రభుత్వ పథకం

హైదరాబాద్, సెప్టెంబరు 29

అరువు - [illegible] ప్రాతిపదికపై వ్యవసాయ దార్లకు ఆధునిక వ్యవసాయ పనిముట్లను సప్లయిచేసేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పథకాన్ని ఆమోదించింది. ఇందుకు 1959 - 60 సంవత్సరానికి వ్యవసాయదారులకు [illegible] రూపాయలను మంజూరు చేసింది.

ఆయిల్ యింజన్లు, విద్యుచ్ఛక్తితో నడిచే పంపుసెట్లను కూడా అరువు పద్ధతిపై వ్యవసాయదార్లకు అందివ్వడానికిగాను [illegible] కూడా ప్రభుత్వం ఆమోదించింది.

ఇది రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతానికి వర్తిసుంది. దీని నిమిత్తం రు. 8 లక్షలు కేటాయించబడింది. తెలంగాణా ప్రాంతానికి ఆయిల్ యింజన్లు, పంపుసెట్లు కొనడానికి రు. 5 లక్షలు కేటాయించారు

ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో ప్రమాదం

ముగ్గురి మరణం

ఇద్దరికి గాయాలు

ఉయ్యూరు, సెప్టెంబరు 28

ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదాన్ని గురించి [illegible] ఫ్యాక్టరీ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పి. [illegible] ఈ దిగువ ప్రకటన చేశారు:

"గత 26 వ తేదీ మధ్యాహ్నం 8 కు పంచదార ఫ్యాక్టరీలో [illegible] పనిచేయుచుండగా [illegible] నుండి పడి [illegible] పోయినారు. ఇద్దరు కార్మికులకు [illegible] గాయాలు తగిలాయి [illegible] ఆసుపత్రిలో [illegible]

ఈ ప్రమాదం సందర్భంలో డ్యూటీ [illegible] యూనియన్ [illegible] శ్రీ [illegible] ప్రెసిడెంటు శ్రీ [illegible] వివరణ [illegible] తీవ్రమైన గాయాలు తగిలినవారిని ఉదహరించడం [illegible] ఎక్కువ [illegible] యాజమాన్యం [illegible]

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వ్యవసాయశాఖ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖలో [illegible] ఉద్యోగాలు [illegible] 50 2 [illegible] 85 [illegible] 50 3 92-4 100 [illegible] 1-1-59 నాటికి 6 నెలలకు [illegible] 10 10 59 తేదీలోగా [illegible]

పై ఉద్యోగాలకు కావలసిన అర్హతలు

[illegible] ఆంధ్ర, మద్రాసు, [illegible] ఉస్మానియా విశ్వవిద్యాలయాల [illegible]

[illegible]

1-7 1959 తేదీ నాటికి [illegible] 25 సంవత్సరములకు [illegible] 15 సంవత్సరాలు [illegible]

[illegible]

పై ఉద్యోగాలకు [illegible] ఈ క్రింద [illegible] ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్లు, పరిశోధనశాఖల అధికార్ల [illegible]

ప్రాంతీయ డెప్యూటీ డైరెక్టర్లు

1.	అగ్రికల్చరల్ డెప్యూటీ డైరెక్టరు	విశాఖపట్టణము
2	అగ్రికల్చరల్ డెప్యూటీ డైరెక్టరు	ఏలూరు
3	అగ్రికల్చరల్ డెప్యూటీ డైరెక్టరు	గుంటూరు
4	అగ్రికల్చరల్ డెప్యూటీ డైరెక్టరు	కడప
5	అగ్రికల్చరల్ డెప్యూటీ డైరెక్టరు	హైదరాబాదు
6	అగ్రికల్చరల్ డెప్యూటీ డైరెక్టరు	వరంగల్లు
7	అగ్రికల్చరల్ డెప్యూటీ డైరెక్టరు	నిజామాబాదు

పరిశోధనాశాఖ అధికార్లు

1	అగ్రికల్చరల్ కెమిస్టు	— రాజేంద్రనగరము-హైదరాబాదు
2	గవర్నమెంటు ఎంటమాలజిస్టు	— ,, ,,
3.	ఆయిల్ సీడ్సు స్పెషలిస్టు	— ,, ,,
4	[illegible]	— ,, ,,
5	[illegible]	— హైదరాబాదు - ,,
6	[illegible]	— [illegible] - ,,
7	[illegible]	— అగ్రికల్చరల్ రిసెర్చి స్టేషను - [illegible], కర్నూలుజిల్లా
8	[illegible]	— [illegible], కడపజిల్లా
9	[illegible]	— లాము, గుంటూరుజిల్లా
10	[illegible]	— అనకాపల్లి, విశాఖపట్టణం జిల్లా

(సం) డి విశ్వనాధరెడ్డి,

డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చరల్

పురాతత్వశాస్త్ర విద్యాలయం

వచ్చే అక్టోబరు 15 వ తేదీనుండి ప్రారంభించడానికి కేంద్రం నిర్ణయం

భువనేశ్వర్, సెప్టెంబరు 30

పురాతత్వశాస్త్ర విద్యాలయాన్ని [illegible] వచ్చే అక్టోబరు 15 వ తేదీ నుండి ప్రారంభించనున్నామని కేంద్ర [illegible] శాస్త్ర [illegible] శ్రీ హుమాయూన్ కబీర్ ప్రకటించారు

పురాతత్వశాస్త్రవ్యవహారాలకు సంబంధించిన కేంద్ర [illegible] సమావేశంలో ఆయన నేడిక్కడ ప్రసంగించారు

నాగార్జున కొండ, రూపర్, వైశాలి, [illegible], శ్రీరంగపట్నం, [illegible] ప్రాంతాలలో [illegible] ప్రభుత్వ [illegible] శ్రీ కబీర్ చెప్పారు

మనదేశ ప్రాచీన చరిత్రకు సంబంధించిన [illegible] ప్రభుత్వానికి ప్రజలు కూడా [illegible]

స్థానిక ప్రజలు [illegible] మన ప్రాచీన చరిత్రకు సంబంధించిన స్థలాలను, శిధిలాలను, స్థావరాలను [illegible] సాధ్యం కాదన్నారు

ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లో, మన చరిత్రకు సంబంధించిన శిధిలాలు, ఇతర విగ్రహాలు [illegible] ప్రజల శ్రద్ధవహిస్తే [illegible] సాధ్యం కాదని శ్రీ కబీర్ అన్నారు

సరిహద్దు పటం

భారత ప్రభుత్వ ప్రచురణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29

[illegible] భారత [illegible] ప్రాంతంలోని [illegible] భారత - బర్మా - చైనా సరిహద్దులు [illegible] సుమారు 2,500 మైళ్ళ [illegible] సరిహద్దును చూపే భారత [illegible] ప్రచురించబడింది [illegible] చైనా [illegible] భాగాలను కూడా చూపబడ్డాయి

భారత భూభాగానికి [illegible] ప్రాంతాన్ని చైనా ప్రభుత్వం [illegible] చెబుతున్నదో [illegible] భారతదేశానికి చెందిన 40 వేల చదరపు మైళ్ళ ప్రాంతాన్ని చైనా పటాల్లో చూపెట్టబడుతున్నట్లు భారత [illegible] ప్రతినిధి [illegible] ప్రాంతంగా [illegible] భారతంలో 32 వేల చదరపు మైళ్ళు, లడక్‌లో అయిదువేల చదరపు మైళ్ళు, గిల్గిట్ సమీపంలోని పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులో అయిదారు వేల మైళ్ళు, భూటానలో మూడు వందల మైళ్ళు చైనా పటాల్లో చైనావిగా చూపెట్టబడు తున్నాయని [illegible] తెలిపారు

ఆయనింకా యిలా చెప్పారు

సరిహద్దు అంతా [illegible] అందరికీ తెలిసిన ప్రాంతమే [illegible] రేఖ భూటాను తూర్పు సరిహద్దు నుండి [illegible] పొడవు 750 మైళ్ళు ఈ రేఖ [illegible] మీద హిమాలయాలు, బ్రహ్మపుత్ర నదీ [illegible] అలా లేదు

హిమాచలప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ లకు టిబెట్‌తోగల సరిహద్దు

340 మైళ్ళ పొడవు

340 మైళ్ళ పొడవు వుంటుంది ఇది కూడా [illegible], [illegible] భగీరథీ [illegible] అనుగుణంగా వుంది

పంజాబు - టిబెట్ సరిహద్దులో వాదాపు 30 మైళ్ళ ప్రాంతం [illegible] పటంలో చ[illegible]బడింది

కాశ్మీరు టిబెట్ సరిహద్దు 1100 మైళ్ళ పొడవు వుంది [illegible] అమలు నదున్నది

1958లో జీవిత భీమా వ్యాపారం రు. 344 కోట్లు

బొంబాయి, సెప్టెంబరు 29

1958 సంవత్సరంలో జీవిత భీమా కార్పొరేషన్ 344 కోట్ల రూపాయల [illegible] వ్యాపారం [illegible] జీవిత భీమా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణన్ నేడు తెలియజేశారు

కాశ్మీరు వరదవల్ల నష్టం రు. 68 లక్షలు

శ్రీ బక్షి ప్రకటన

శ్రీనగర్, సెప్టెంబరు 29

కాశ్మీర రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదలవల్ల 162 మంది చనిపోయారని, 20 లక్షల మైళ్ళకు [illegible] భూమి [illegible] కాశ్మీర ప్రధాని శ్రీ బక్షి [illegible] రు. 68 లక్షలకు పైగా [illegible]

టిబెట్ సమస్య ఐరాసలో చర్చించాలని ఐర్లాండు, మలయాల కోర్కె

ఐరాస, సెప్టెంబరు 29

టిబెట్ సమస్యను ఐరాస చర్చించవలసిందిగా ఐర్లాండు, మలయా ప్రతినిధులు నేడు లాంఛనంగా ఐరాస కార్యదర్శి [illegible] కోరారు. ఐరాస [illegible] ఒకటి రెండురోజుల్లో [illegible] పరిశీలిస్తుందని తెలుస్తోంది

చౌక ధరలకు చిన్న కార్లు

మద్రాసు, సెప్టెంబరు 28

కేంద్ర ప్రభుత్వం [illegible] చిన్న కార్లు [illegible] తయారు చేయడానికి నిశ్చయించుకున్నారు. ఇటువంటి కారు [illegible] చూపించారు

ఈ కారును స్థానిక [illegible] ఫ్యాక్టరీలో తయారుచేశారు. దీనికి రెండు [illegible] టాయి అయిదుగురు [illegible] గాలన్ పెట్రోల్ 45 మైళ్ళు వస్తుంది

జంటనగరాలలో హిందీ వారోత్సవ కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 28

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర, హైదరాబాదు, సికిందరాబాదు హిందీ ప్రేమీ మండలుల ఆధ్వర్యాన [illegible] అక్టోబరు 1 నుండి 7 వ తేదీవరకు హిందీ వారోత్సవములు ప్రారంభమవుతున్నాయి

ఈ సందర్భంలో గాంధీ జయంతి దినోత్సవం, జాతీయభాషా దినోత్సవం, వివిధ భాషలలో [illegible], సత్యాగ్రహ దినోత్సవం, విద్యార్థి దినోత్సవం, మహిళా దినోత్సవం, సాంస్కృతిక దినోత్సవం జరుగుతాయి

[illegible]

కాసి [illegible], సెప్టెంబరు 29

[illegible] దేశాలకు సహాయం చేసేందుకుగాను అంతర్జాతీయ అభివృద్ధి సంఘాన్ని ఏర్పరచడానికి [illegible] ప్రాయమైన అంగీకారం [illegible]

మునిసిపల్ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

గుడివాడ

నిన్న గుడివాడ మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. [illegible] ఓట్లులెక్కించి ఫలితాలు ప్రకటించారు. గెలిచిన వారిలో [illegible] అభ్యర్థులు [illegible]

గెలిచిన అభ్యర్థుల పేర్లు — (1) [illegible], (2) [illegible] రామబ్రహ్మం, (3) [illegible], (4) [illegible] రామయ్య, (5) [illegible], (6) [illegible] సీతాచలం, (7) [illegible] శెట్టి వీరభద్రరావు, (8) [illegible] రావు, (9) [illegible] అంజనేయశాస్త్రి, (10) [illegible] సుబ్రహ్మణేశ్వర రావు, (11) [illegible] (జనరల్), [illegible] పోటీలేకుండా ఎన్నికైనారు, (12) [illegible] (కమ్యూనిస్టు పోటీలేదు), (13) [illegible] (కమ్యూనిస్టు), (14) [illegible] (15) [illegible] ప్రసాదరావు, (పోటీలేదు), (16) [illegible] రామచంద్రరావు, (జనరల్) శ్రీమతి [illegible] (రిజర్వు), (17) [illegible] రావు, (18) [illegible] సత్యనారాయణ (జనరల్ - కమ్యూనిస్టు), [illegible] (కమ్యూనిస్టు), (19) [illegible] (జనరల్), [illegible] (రిజర్వు) (20) [illegible] (పోటీలేదు)

ఈ ఎన్నికల్లో [illegible] కమ్యూనిస్టుపార్టీవారు [illegible] పోటీచేశారు. ఇక మొత్తం 24 సీట్లలో 15 సీట్లు వచ్చాయి

భీమవరం

భీమవరం, సెప్టెంబరు 29

నిన్న భీమవరం మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. 19 వార్డుల్లో 24 [illegible] ఓట్ల లెక్కింపు పూర్తయి, ఫలితాలు ప్రకటించబడ్డాయి. ఇందులో మూగ్గురు కమ్యూనిస్టులు.

వార్డులు:— (1) [illegible] (జ) [illegible] (స్త్రీ-రిజ), (2) [illegible] (పోటీలేదు) (3) [illegible], (4) [illegible] (పోటీలేదు), [illegible] (5) పోటీలేదు (5) [illegible] సూర్యనారాయణ, (6) [illegible] రావు, (7) [illegible] (పోటీలేదు), (8) [illegible] శ్రీరామమూర్తి (పోటీలేదు), (9) [illegible] గోవిందరావు, (10) [illegible], (11) [illegible] (జ), [illegible] (5), (12) [illegible] సత్యనారాయణరాజు, (18)

సికింద్రాబాద్‌లో గాంధీ జయంతి

హైదరాబాద్, సెప్టెంబరు 30

మహాత్మాగాంధీ జయంత్యుత్సవ సందర్భంగా రెండవతేదీన సికింద్రాబాద్ [illegible] లో గాంధీజీ జీవితం - కార్యక్రమాలనుగురించి జరిగే గోష్ఠిలో శ్రీ [illegible], శ్రీమతి [illegible], స్వామి రామానంద తీర్థ ప్రసంగిస్తారు

మహాత్మా మహబూబ్ అలి (14) [illegible] (పోటీలేదు), (15) [illegible] (స), [illegible] (స్త్రీ) (16) [illegible] (పోటీలేదు) (17) [illegible] (స), [illegible] (8), (18) [illegible] అప్పారావు (19) [illegible] అప్పారావు (పోటీలేదు)

కంచికచర్ల

విజయవాడ, సెప్టెంబరు 29

కృష్ణాజిల్లా కంచికచర్ల పంచాయితీ బోర్డుకు శ్రీ [illegible] శ్రీమతి [illegible] అధ్యక్షులుగా శ్రీ [illegible] నరసింహారావు గార్లు ఎన్నికైనారు

మదనపల్లెలో ప్రజల అవస్థలు

సరుకుల కొరత

హెచ్చు ధరలవల్ల

మదనపల్లె, సెప్టెంబరు 29

చిత్తూరుజిల్లా మదనపల్లెలో బియ్యం, పప్పు ధరలు బాగా పెరిగిపోయాయి. ఇదివరకు సేరుకు బియ్యం ధర 10-1 వుండగా, ప్రస్తుతం, 1 1 0 [illegible] బియ్యం [illegible] 1 1-0 వుండగా [illegible] 1 2 0, [illegible] 2 8 0 అయింది [illegible]

సాధారణ, మధ్యతరగతుల ప్రజలు [illegible] ఎక్కువ [illegible] చిన్న చిన్న [illegible]

ఇంత ధరలు పెరిగి పోవడానికి [illegible] ప్రభుత్వం అందరూ [illegible]



సంపాదకవర్గం: [illegible] (అధ్యక్షులు, [illegible] విశాలాంధ్ర [illegible] విజయవాడ.